

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 213, పేజీలు : 12 వెల : 6.50



హైకోర్టు సిజెతో సిఎం జగన్ భేటీ 2లో

శరణార్థుల శిబిరంలో అగ్ని ప్రమాదం, 73 మంది మృతి 9లో


## రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

### నేరుగా గ్రామాలకు రిజిస్ట్రేషన్ సదుపాయాలు

### భూహక్కు, భూరక్ష పథకంపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,ఆగస్టు31, ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ వ్యవస్థలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. భూసంస్కరణల వల్ల ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్షపై తాడేపల్లి లోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసంస్కరణలు వల్ల ప్రజలకు పరిపూర్ణ ప్రయోజనం కలుగుతుందన్నారు. సమగ్ర భూసర్వే వలన ప్రజలకు జరుగుతున్న ఉపయోగాలు గురించి ప్రజలకు లోతుగా విషయ అవగాహన కలిగించాలన్నారు. రెవెన్యూ విభాగంలో విప్లవాత్మక నిర్ణయాలు, సమగ్రభూసర్వే ప్రక్షాళన, భూముల రిజిస్ట్రేషన్ విషయంలో తీసుకున్న నిర్ణయాలు వాటి కారణంగా ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలపై సమాచారాన్ని ప్రజల్లోకి పంపాలన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న నిర్ణయాలపై వారికి అవగా ≫2



## టిటిడిలో అన్యమతస్తుల నియామకంపై న్యాయ పోరాటం

### రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి వంటి హిందు బోర్డులో అన్యమతస్తులను నియమించారని బిజేపి రాష్ట్ర అధ్యక్షురాల దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. హిందువుల మనోభావాలు దెబ్బతిన్నా పట్టించుకోలేదన్నారు.ఈ అంశంపై తమ పార్టీ ద్వారా న్యాయపోరాటం చేస్తామన్నారు.విజయవాడలో బిజెపి ఆధ్వర్యంలో శంఖానాదం కార్యక్రమంలో భాగంగా బిజెపి సామాజిక మాధ్యమం, ఐటిప్రతినిధులకు వర్కు ≫2



## లోక్‌సభకు 'ముందస్తు'!

### అనూహ్యంగా 18 నుంచి 5 రోజులు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు

### వన్‌నేషన్ - వన్ఎలక్షన్ ప్రధాన అజెండా!

### జనవరిలో అయోధ్య ఆలయం ప్రారంభానికి సన్నాహాలు

### దూకుడు పెంచిన 'ఇండియా' కూటమి

**న్యూఢిల్లీ:** ముందస్తు ఎన్నికలు వచ్చేస్తున్నాయ్. కేడర్ మొత్తం రంగంలోకి దిగాలి. ప్రజలకు చేరువకావాలి. క్షేత్రస్థాయికి కేడర్ వెళ్లిపోవాలంటూ నేతలు జారీచేస్తున్న ఆదేశాలు ఓపక్క మరోపక్క విపక్షాలు మొత్తంగా ఐక్యకూటమి శరవేగంగా మూడోసారి భేటీకావడం, భవిష్యత్తు కార్యాచరణకు రావడం వంటి అంశాలు ఇపుడు దేశంలో లోక్‌సభ ఎన్నికలు అనుకున్న తేదీకి ముందుగానే జరుగుతాయన్న అంచనాలు పెరిగిపోయాయి. లోక్‌సభకు ముందస్తు తప్పదన్న అంచనాలు రాజకీయ వర్గాల్లోకూడా వూహాగానాలు వెల్లువలా వస్తున్నాయి.. దీనికి అనుగుణంగానే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీచేసింది. వచ్చేనెల 18వ తేదీనుంచి 22వ తేదీవరకూ ఐదురోజులపాటు ఈ సమావేశాలు జరుగతాయని చెప్పింది. ప్రత్యేకమైన అజెండా ఏమీ లేకపోయినా వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నందున కీలక బిల్లులను ఆమోదింపచేసుకునేందుకే ఈ సమావేశాలు అని ఒకవైపు మరోవైపు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ నినాదంతో వస్తున్న బిల్లును ఆమోదింపచేసుకోవడంకోసం అని మరోవైపు వాదనలు వినపడుతున్నాయి.

ఏది ఏమైనా ప్రస్తుతదేశ పరిస్థితులు, రాజకీయ పరిస్థితులను బేరీజు వేసుకుంటే లోక్‌సభకు ముందస్తు తప్పదన్న ప్రచారం జోరందుకుంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా చొరబాట్లు, సొరంగాల నిర్మాణం, పైగా చైనా భౌగోళిక చిత్రపటంలో అరుణాచల్‌ప్రదేశ్ తమ దక్షిణచైనాలో అంతర్భాగమనిప్రకటించుకోవడం వంటి పరిణామాలుచూస్తుంటే ఈశాన్యంలో ఉద్రిక్తతలు మరింతపెరిగే సూచనలు మెండుగా కనిపిస్తున్నాయి. అయితే ముందస్తుకు వెళితే ఎన్డీయే కూటమికే ఎక్కువ ప్రయోజనాలుంటాయనిచెపుతున్నారు. జనవరిలో అయోధ్య రామమందిరం ప్రారంభం కూడా ఇందుకు కీలకంగా కనిపిస్తోంది. అయోధ్యలోని కూల్చివేసిన బాబ్రీ మసీదు క్షేత్రంలో రామమందిర నిర్మాణాన్ని బిజెపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. ≫2

## సినిమా టీజర్‌పై హైకోర్టు అభ్యంతరం

### - చిత్ర నిర్మాతకు నోటీసులు

**విజయవాడ,ఆగస్టు31, ప్రభాతవార్తప్రతినిధి:** టైగర్ నాగేశ్వరరావు సినిమా టీజర్‌లో వాడిన పద ప్రయోగం ఓ సామాజిక వర్గాన్ని సువర్ణపురం ప్రాంత వాసులను అవమానించేదిగా ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. సెంట్రల్ బోర్డు ఫిల్మ్ సర్టిఫికెట్ లేకుండా టీజరు ఎలా విడుదల చేస్తారని హైకోర్టు తీవ్రఅభ్యంతరం వ్యక్తంచేసింది. సమాజం పట్ల బాధ్యతగా ఉండొద్దా?అని ఆ చలన చిత్ర నిర్మాణసంస్థను ఉద్దేశించి ఘాటుగా ≫2

## 'దసరా'కి సమగ్ర మేనిఫెస్టో



### 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' పై చంద్రబాబు బహిరంగ లేఖ

**అమరావతి, ఆగస్టు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి తొలినుంచి బలమైన సంక్షేమ పునాదులపై ప్రగతి రథాలను నడిపించిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ చిహ్నమైన సైకిల్ రెండుచక్రాల్లో ఒకటి సంక్షేమానికి, మరొకటి అభివృద్ధికి ప్రతీకగా నిలిచాయన్నారు. 2014-19 మధ్య రెండంకెల వృద్ధితో ప్రతిరంగంలో దేశంలో అగ్రగామిగా ఉన్న నవ్యాంధ్రను నేటి పాలకులు నాలుగున్నరేళ్లలో సర్వనాశనం చేశారన్నారు. ఈమేరకు చంద్రబాబు బహిరంగ లేఖను విడుదల చేశారు.. నాడు అద్భుతంగా పురోగమించిన రాష్ట్రం నేడు అధ:పాతాళానికి పడిపోయిందన్నారు. భస్మాసుర పాలనలో అన్నివర్గాల ప్రజలు అల్లాడిపోతు న్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, మహిళా సాధికారత, భద్రత అటకెక్కిందన్నారు. పెట్టు బడుల మాటేలేదన్నారు. నిరుద్యోగం పెరిగిపో యిందన్నారు.

## సిఎం విదేశయాత్రకు అనుమతి

**విజయవాడ,ఆగస్టు31, ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాలకు వెళ్లేందుకు సిఎం జగన్ సిబిఐ హైదారాబాద్ కోర్టు అనుమతిచ్చింది. ఆయనతో పాటు ఎంపీ విజయసాయిరెడ్డికి అనుమతి లభించింది. యూకే వెళ్లేందుకు అనుమతిని కోరుతూ సిబిఐ కోర్టులో జగన్ ఇటీవల పిటిషన్ దాఖలు చేసారు. సిఎం జగన్ సెప్టెంబరు2న లండన్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతిని ఇవ్వాలని కోరారు.సిబిఐ కేసుల దృష్ట్యా దేశం విడిచి వెళ్లరాదన్న నిబంధనలను ఉన్నందున ఆ బెయిల్ షరతులు సడలించాలని విజ్ఞప్తి చేసారు.ఈ పిటిషన్లపై వాదనలు ముగించిన న్యాయస్థానం సిఎం జగన్‌కు విదేశీ పర్యటనకు అనుమతినిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది.ఇదే సందర్భంలో యూకె, యూఎస్, జర్మనీ, దుబాయ్, సింగపూర్ వెళ్లేందుకు అను మతిని ఇవ్వాలని కోరుతూ సిబిఐ కోర్టులో వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి కుడా పిటిషన్ దాఖలు చేసారు.వాదనల అనంతరం ఆయనకు విదేశాలకు వెళ్లేందుకు సిబిఐ కోర్టు అను మతించింది. సిఎం జగన్ సెప్టెంబర్ 2న ఇడుపుల పాయలో తనతండ్రి వర్దంతి కార్యక్రమాల్లో పాల్గొం టారు.అక్కడ నుంచి నేరుగా విదేశాలకు బయలు దేరతారని అందు బాటులో ఉన్న సమాచారం!





E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.



సిఎం జగన్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీ సిస్టర్స్

# సిఎం జగన్ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**విజయవాడ,ఆగస్టు31, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం రక్షాబంధన్ (రాఖీపౌర్ణమి) వేడుకలు ఘనంగా జరిగాయి. నేడు సిఎం కార్యాలయానికి బ్రహ్మకు మారిస్ స్పిరిచ్యువల్ ఆర్గనైజేషన్‌కు చెందిన బ్రహ్మకుమారిస్ సోదరీమణులు జయ, పద్మజ రాధలు ముఖ్యమంత్రికి రాఖీలు కట్టారు. సెప్టెంబరులో మౌంట్ అబూలోని బ్రహ్మకుమారిస్ ప్రధాన కార్యాలయంలో జరుగబోయే గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ముఖ్యమంత్రిని బ్రహ్మ కుమారిస్ ప్రతినిధులు ఆహ్వానించారు.వారితో సిఎం జగన్ మాట్లాడుతూ తన పట్ల బ్రహ్మకు మారిస్ సిస్టర్స్ చూపిస్తున్న అభిమానం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. వారు ఆధ్యాత్మిక, సామాజికరంగాల్లో చూపిస్తున్న ఆసక్తి,సేవధర్మాలకు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. సిఎం జగన్‌కు బ్రహ్మకుమారిస్ సిస్టర్ శుభాకీస్సులు అందించారు. ఆయన చేపట్టిన మహిళా సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు.ఆయన పరిపాల నలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సీఎం జగన్ ఆఫీస్ హౌస్ కీపింగ్ మహిళలు ఆయనకు రాఖీలు కట్టారు,వారందరిని సీఎం జగన్ ఆప్యాయంగా పలకరించారు.వారికి కానుకలను అందించారు. తన పట్ల వారు చూపిస్తున్న అభి మానం మరువలేనన్నారు.తనను ఒక సోదరునిగా భావించి,తన పట్ల చూపిస్తున్న అభిమానం అపార మన్నారు.సిఎం జగన్‌నురాఖీపున్నమి సందర్భంగా పలువురు మహిళలు రక్షాబంధన్ కట్టారు.

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను సీఎం వైఎస్ జగన్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్, ఆయన భార్య భారతిలు సీజే ధీరజ్ ఠాకూర్‌ను ఆయన నివాస గృహంలో కలుసుకున్నారు. వారిని ధీరజ్ ఠాకూర్ దంపతులు పుష్ప గుచ్చాలతో సాదరంగా ఆహ్వానించారు.అనంతరం జస్టిస్ దీరజ్‌కుమార్ ఠాకూర్‌కు సీఎం జగన్ పుష్పగుచ్చం ఇచ్చి, సత్కరించారు.ఇటీవల జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్య తలు స్వీకరించారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్,ఆయన సతీమణి భారతీ జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్‌లను లాంఛన ప్రాయంగా కలుసుకున్నారు. జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్ పదవి స్వీకారణ కార్యక్రమం లోను, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నిర్వహించిన ఎట్‌ది హోమ్ కార్యక్రమంలో సీఎం జగన్ జస్టిస్ దీరజ్ సింగ్‌ను కలుసుకున్నారు. అనంతరం ఆయనను సతీసమేతంగా కలవడం ఇదే ప్రధమం.సిఎం జగన్‌నుంచి జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్ పలు అంశాలను గురించి వివరాలను తెలుసుకు న్నారని సమాచారం. ఇరువురి మధ్య రాజకీయేతర సంభాషణ మాత్రమే జరిగినట్లు సమాచారం.కొద్ది సేపు జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్ ఇంట్లో గడిపిన తరువాత సీఎం జగన్ దంపతులు తిరిగి తాడేపల్లి లోని తమ కార్యాలయానికి చేరుకున్నారు.

# లోక్‌సభకు 'ముందస్తు'!

ఈ ఆలయం నిర్మాణంకూడా శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే రామమందిర నిర్మాణట్రస్ట్ జనవరి ఫిబ్రవరిలో ఉంటుంటుందని ప్రకటించింది. జనవరిలో ప్రారంభోత్సవం జరిగితే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి భారీ ప్రయోజనం కలుగుతుందని రాజకీయ పెద్దలు చెబుతున్నారు. మరోపక్క విపక్షాల పరంగా కూడా 28 రాజకీయ పార్టీలు మహాకూటమిగా ఏర్పడ్డాయి. తొలిభేటీ పాట్నాలో జరిగింది. బిజెపిని కట్టడిచేసేందుకు ఈ 28 పార్టీలు 'ఇండియా' పేరిట కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. ముచ్చటగా మూడోసారి ముంబయిలో భేటీ అవుతున్న ఈ ఇండియా కూటమి జెండా, అజెండాను కూడా నిర్ణయించుకుంటున్నాయి. కన్వీనర్, కోకన్వీనర్ను నియ్రపకటించుకోవడంద్వారా కూటమిని మరింత శక్తివంతంగా ముందుకు నడిపించుకునే వ్యూహంతో వెళుతున్నాయి. ఇక కూటమిగా ఏర్పడిన విపక్షాల తర్వమని విపక్షనేత జెడియు అధినేత నితీష్‌కుమార్ ఇప్పటికేప్రకటించారు. అలాగే మరో సీనియర్ నాయకుడు కేంద్రమాజీమంత్రి బీహార్‌మాజీ సిఎం లాలూప్రసాద్‌యాదవ్‌సైతం ముందస్తు ఎన్నికలకు సిద్ధం కావాలంటూ పిలుపును కూడా ఇచ్చారు. ఇక తెలుగురాష్ట్రాల్లో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు కూడా దేశంలోలోక్‌సభకు ముందస్తు ఎన్నికలు వచ్చేస్తున్నాయని పార్టీకేడర్‌కు సంకేతాలు పంపిస్తున్నారు. రాజకీయంగా విపక్ష పార్టీలు శక్తివంతం అయ్యేలోపుగానే ముందస్తు ఎన్నికలకు వెళితే విపక్ష ఎత్తుగడలకు చెక్‌పెట్టినట్లవుతుందని కూడా ఎన్డీయే మిత్రపక్షాలు పేర్కొంటున్నాయి. వీటన్నింటికితోడు ఇప్పుడు 370వ అధికరణం రద్దు విచారణ ప్రత్యేక చర్చకు దారితీస్తోంది. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను రద్దుచేసి శాసనసభతో కూడిన కేంద్రపాలితప్రాంతంగా జమ్ముకాశ్మీర్, అసెంబ్లీలేని కేంద్రపాలితప్రాంతంగా లడక్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. పుంఖానుపుంఖాలుగా ఈ రద్దును సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్‌నేతృత్వంలోని ధర్మాసనం విచారణచేస్తోంది. అంతేకాకుండా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికిప్పుడు నిర్వహించేందుకు సిద్ధమేనని కేంద్రం తాజాగా గురువారం సుప్రీంకోర్టుకు స్పష్టంచేయడంకూడా ఇందుకు బలం చేకూర్చింది. రాష్ట్రహోదాపై స్పష్టత ఇవ్వకపోయినా అసెంబ్లీ ఎన్నికలు మాత్రం నిర్వహిస్తామని చెప్పడాన్ని చూస్తే పరిస్థితులు మరింత కల్లోలితం కాకముందే ఎన్నికలు నిర్వహిస్తే ముచ్చటగా మూడోసారి ఎన్డీయే మిత్రపక్షాల ప్రభుత్వం ఏర్పాటుచేయవచ్చని అంచనాకొచ్చి ఈ ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు కూడా జరుగుతున్నట్లు రాజకీయ సీనియర్లు పేర్కొంటున్నారు. జమ్ముకాశ్మీర్ పరిస్థితులు, అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా చొరబాట్లు పైగా ఈశాన్యప్రాంతంలోనెలకొన్న ఉద్రిక్తతలు మరింతపెరిగే ప్రమాదం ఉంది. ఉద్రిక్తతల నడుమ ఎన్నికలకు వెళ్లడం కంటే ముందస్తు ఎన్నికలకువెళితే మంచిదన్న భావనతో బిజెపి ఉంది. అందుకు తగ్గట్టుగానే వచ్చేనెల 17వ తేదీ ప్రధానిమోదీ పుట్టినరోజును పురస్కరించుకుని పక్షంరోజులపాటు ప్రత్యేక సేవాకార్యక్రమాలపేరిట రాజకీయ ప్రచారానికి బిజెపి తెరలేపింది.

# నియామకంపై న్యాయ పోరాటం

సాపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పురందేశ్వరి మాట్లాడుతూ పేదల కోసం గ్యాస్‌పై రూ.200తగ్గిస్తే,దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు.ఎన్టీఆర్ నాణెం ఆవిష్కరణలో తమ నందమూరి కుటుంబం అంతా పాల్గొందన్నారు.మా తరువాత వారసులకుడా తాతపై ప్రేమతో పాల్గొన్నారన్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. రాష్ట్రపతి పాల్గొన్న కార్యక్రమాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. సజ్జల, విజయ సాయిరెడ్డిల వ్యాఖ్యలపై తానుస్పందించనన్నారు.ఈ విషయంలో వారి సంస్కారానికే వదిలేస్తున్నారు. వ్యక్తిగత అంశాలపై వారు వ్యాఖ్యానించడం అంతమంచిది కాదన్న విషయం వారే తెలుసుకోవాలన్నారు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీల నిధులు మళ్లింపుపై పోరాటం చేస్తామన్నారు.భారతీయ జనతా పార్టీ మిత్రపక్షమైన జనసేనతో కలిసి ఆందోళనలు నిర్వహించామన్నారు.అన్ని అంశాలను గవర్నర్‌కు, కేంద్రంలో పెద్దలకు ఫిర్యాదుచేసామన్నారు."నా భూమి, నా దేశం" కార్యక్రమం భారతీయ జనతాపార్టీ చేపట్టిందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు అన్ని గ్రామాల్లోని మట్టిని సేకరిస్తామన్నారు.పట్టణాలు,నగరాల్లో బియ్యం సేకరిస్తామన్నారు.ఆ మట్టిని ఢిల్లీ తీసుకువెళ్లి అక్కడ అన్ని రాష్ట్రాల మట్టి అమృతవనం ఏర్పాటు చేస్తామని పురందేశ్వరి స్పష్టం చేసారు.కేంద్రం ఎపికి చేసిన సాయం, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను తమ ప్రతినిధులు వివరిస్తారని పురందేశ్వరి అన్నారు. ఎన్నికల సమయానికి అందరు సన్నద్ధం కావాలని పిలుపును ఇచ్చారు. సామాజిక మధ్యమం ఎంతో కీలకంగా పనిచేస్తోందన్నారు.సమాజంలో సోషల్ మీడియా అంశాలపైనే చర్చ సాగుతోందన్నారు. సోషల్ మీడియాలో ఎలా పనిచేయాలో శిక్షణ ఇస్తామన్నారు. ఎన్నికల సమరశంఖం పూరించేలా,శంఖానాదం అని పేరు పెట్టామన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రధాని మోడీ అనేక కార్యక్రమాలు చేపట్టారని,రాఖీ పండుగ సందర్భంగా గ్యాస్‌సిలిండర్ ధర తగ్గించారన్నారు.



గురువారం 'వృక్ష సురక్షా దివస్' సందర్భంగా పాట్నాలో చెట్టుకు రాఖీ కడుతున్న బీహార్ సిఎం నితీశ్ కుమార్

# విప్లవాత్మక మార్పులు

హన అవసరమన్నారు.ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూయినం ప్రజలకు మేలు చేస్తున్న నిర్ణయాలపై కొందరు వ్యతిరేక పక్షాలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మంచిని మంచిగా చూపించడం ఇష్టంలేక వాస్తవాలను వక్రీకరించేందుకు నానా పాట్లు పడుతున్నార న్నారు. భూసర్వే,.సంస్కరణలపై వస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలే బలీయంగా తిప్పి కొట్టే విధంగా వారికి విజయపరిజ్ఞానం కలిగించాల న్నారు. చాలా రాష్ట్రాల్లో మండలాలు,తాలుకాల్లో ఒకరిద్దరు సర్వేయర్లు మాత్రమే ఉంటే మన రాష్ట్రంలో ప్రతి గ్రామ సచివాలయంలో కుడా సర్వేయరు ఉన్నారన్నారు. భూ యాజమానుల హక్కుల పరిరక్షణ, రికార్డుల్లో స్వచ్ఛత. కచ్చితత్వానికి ఈ వ్యవస్థ చాలా ఉపయోగపడుతుందన్నారు. రిజిస్ట్రేషన్ వ్యవస్థను నేరుగా గ్రామ సచివాలయాలకు తీసుకుని వస్తున్నామన్నారు.

ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ఇంటిలో నుంచే రిజిస్ట్రేషన్ చేయించుకునేలా సాంకేతికతను తీసుకుని వస్తున్నా మన్నారు. ఇన్ని సౌలభ్యాలు ప్రజలకు అందు బాటులో తీసుకుని వస్తుంటే దానిపై తప్పుడు కథ నాలు, వక్రీకరణలు చేస్తున్నారన్నారు. భూవివాదా లను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి మండలాల స్థాయిలో మెబైల్ కోర్టులు కుడా నడిచేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్షణ పథకంసమగ్ర సర్వేలో ప్రగతిని గమనించినప్పుడు 13,460 గ్రామాలకు గాను, 12,836 గ్రామాల్లో డ్రోన్ల ఫ్లైయింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ పని అక్టోబరు 15నాటికి పూర్తి చేస్తామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. ఫేజ్-2లో భాగంగా అక్టోబరు15 నాటికి సర్వే పూర్తయిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్ సేవలు పూర్తి స్థాయిలో జరగాలన్నారు. 91.93శాతం ఆస్తుల వేరిఫికేషన్ మున్సిపాలిటీల స్థాయిలో పూర్తయిందని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. 66 మున్సిపాలిటీల్లో ఇప్పటికే ఒఆర్ఐ ప్రక్రియ ముగిసిందని అధికారులు తెలిపారు.ప్రత్యేక బృందాలు ద్వారా సర్వే ప్రక్రియను ముమ్మరం చేయాలన్నారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయడు,ముఖ్యమంత్రి ముఖ్యసలహాదారులు అజేయ్ కల్లం,ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ జి.సాయి ప్రసాద్, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, గనుగు, భూగర్భశాఖ ప్రధాన ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్స్ రికార్డులు కమీషనర్ సిద్దార్ధ జైన్ ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైకోర్టు అభ్యంతరం

వ్యాఖ్యానించింది.ఇటువంటి టీజర్ ద్వారా సమాజానికి ఏమి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించింది.చిత్ర నిర్మాత అభిషేక్ అగర్వాల్‌కు నోటీసులు జారీ చేసింది. మరో వైపు ముంబయి లోని సెంట్రల్ బోర్డుఫిల్మ్ సర్టిఫికేషన్ చైర్‌పర్సన్‌ను వ్యాజ్యంలో ప్రతివాదిగాచేర్చాలని పిటిషనర్ సూచించింది.అభ్యంతరాలపై చైర్‌పర్సన్ ఫిర్యాదు చేసుకునేందుకు పిటిషనర్ వెసులుబాటు ఇచ్చింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,జస్టిస్ ఏవీశేషసాయితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.టైగర్ నాగేశ్వర రావు సినిమా ఎరుకల సామాజివర్గ మనోభావాలను కించపరిచేది ఉందన్నారు. స్టువర్టుపురం గ్రామ ప్రజల ప్రతిష్టక భంగం కలిగించేలా ఉందంటూ చుక్కా పాల్‌రాజ్ హైకోర్టులో ఫిల్ చేసారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:31/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 477805
2nd Prize Rs.7000/- 14457
3rd Prize Rs.3500/-
08181 08421 18500 30222 32316
41357 71582 80965 91568 98418
4th Prize Rs.200/-
2714 5295 5787 5845 8017 8275 8284
8359 9307 9409
5th Prize Rs.100/-
0702 1739 3127 3369 3374 3824 5121
6960 9747 9882
6th Prize Rs.50/-
0500 2158 2959 4929 6542 7786 9083
0636 2207 3010 5176 6905 7791 9093
0880 2210 3113 5224 6924 7802 9105
0942 2217 3146 5261 6950 7811 9173
1057 2231 3215 5288 7002 7821 9522
1376 2356 3275 5345 7005 7857 9540
1569 2379 3354 5748 7045 8491 9571
1584 2410 3528 5753 7129 8519 9669
1734 2518 3629 5790 7338 8651 9914
1769 2534 3677 5802 7359 8664 9932
1803 2581 3853 6015 7399 8677
1912 2667 4252 6057 7435 8713
1961 2678 4399 6161 7465 8770
2001 2680 4701 6254 7534 8894
2023 2711 4828 6534 7620 8898

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 358501
2nd Prize Rs.7000/- 75107
3rd Prize Rs.3500/-
05269 19620 20657 26979 37250
37699 40691 72657 75496 99937
4th Prize Rs.200/-
0648 1687 1893 3058 3247 3388 6080
7974 8233 9225
5th Prize Rs.100/-
0719 2222 2674 2688 3937 4713 4866
6861 8320 9501
6th Prize Rs.50/-
0023 1269 2546 3776 5851 7393 9030
0112 1367 2593 3817 5948 7494 9181
0221 1368 2615 3957 5959 7601 9239
0358 1369 2694 4036 6052 7844 9339
0466 1510 2746 4286 6158 7901 9477
0486 1783 2804 4334 6211 8007 9667
0492 1815 2870 4450 6469 8170 9840
0589 2052 2878 4768 6669 8187 9842
0611 2114 3009 4922 6673 8223 9906
0638 2143 3143 5074 6678 8324 9952
0751 2207 3161 5207 6949 8368
0778 2271 3212 5244 6959 8521
0962 2395 3237 5600 7091 8623
1035 2457 3434 5675 7317 8819
1237 2544 3614 5679 7390 8903

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:31/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 763669
2nd Prize Rs.7000/- 69473
3rd Prize Rs.3500/-
00985 03231 07136 26864 32018
36203 37988 45146 69916 73247
4th Prize Rs.200/-
0245 0781 1621 2449 4350 5319 6076
6699 8668 8939
5th Prize Rs.100/-
0062 0706 2534 3095 3935 4452 5162
6543 6646 9648
6th Prize Rs.50/-
0108 1473 3049 4087 5509 6620 8376
0409 1496 3057 4118 5705 6684 8557
0412 1635 3101 4191 5791 6915 8694
0546 1874 3253 4230 6141 6937 8695
0584 1918 3394 4252 6331 6968 8801
0589 2026 3435 4338 6357 7177 8906
0896 2301 3594 4391 6458 7279 9013
0948 2355 3600 4587 6463 7591 9340
1002 2477 3723 4721 6464 7681 9492
1110 2532 3744 4750 6465 7768 9534
1155 2557 3904 4995 6516 7783
1254 2771 3909 5186 6534 7804
1286 2884 3923 5192 6569 7923
1308 2921 4015 5329 6582 7925
1376 2924 4080 5369 6591 8091

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 184412
2nd Prize Rs.7000/- 63361
3rd Prize Rs.3500/-
07212 15276 21533 21574 21585
36307 43907 46431 47362 68535
4th Prize Rs.200/-
0000 0481 3831 4654 5573 5913 6312
6887 8091 8619
5th Prize Rs.100/-
0319 1511 2343 4657 4754 5313 5833
5888 6747 8349
6th Prize Rs.50/-
0078 1224 2540 4345 5959 7918 9253
0119 1338 2791 4470 6062 8146 9437
0305 1354 3050 4741 6155 8149 9519
0341 1543 3155 4885 6336 8176 9615
0441 1616 3250 4915 6870 8191 9698
0549 1665 3259 4968 7015 8257 9811
0563 1719 3358 4989 7074 8368 9917
0625 1723 3544 5007 7392 8393 9936
0685 1760 3706 5053 7396 8445 9962
0787 1766 3744 5109 7401 8596 9998
0865 1876 3861 5124 7436 8737
0913 1878 3889 5213 7578 8766
1065 1907 3932 5237 7612 8929
1097 1914 3973 5251 7657 8973
1188 2415 4046 5733 7896 9031

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:31/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 993100
2nd Prize Rs.7000/- 61739
3rd Prize Rs.3500/-
03399 27159 35899 44167 86609
91330 91514 97575 97936 99518
4th Prize Rs.200/-
1710 1922 3312 4283 6658 6734 7520
7754 8524 9270
5th Prize Rs.100/-
0237 1486 2932 3395 4112 6909 7630
7828 9167 9561
6th Prize Rs.50/-
0128 2033 3438 4355 5884 7234 9139
0156 2058 3474 4520 5907 7251 9141
0220 2105 3483 4551 6191 7485 9251
0279 2140 3651 4621 6397 7502 9317
0402 2196 3699 4649 6406 7639 9379
0459 2620 3825 4750 6519 7686 9431
0521 2717 3927 4753 6665 7713 9654
0620 2829 3974 5068 6697 8084 9674
0947 2849 4050 5132 6704 8133 9838
1575 3023 4072 5236 6733 8351 9986
1654 3274 4080 5275 6754 8379
1698 3305 4185 5323 6796 8448
1767 3376 4193 5336 7096 8706
1968 3392 4284 5766 7181 8788
1977 3428 4320 5879 7185 8856

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 831497
2nd Prize Rs.7000/- 89395
3rd Prize Rs.3500/-
08942 19211 21578 34748 51775
53370 69251 77236 78833 91971
4th Prize Rs.200/-
0033 2456 3354 4714 4763 7123 7147
7418 8516 9877
5th Prize Rs.100/-
3586 3605 5215 6425 7043 7659 8393
8632 9399 9666
6th Prize Rs.50/-
0127 1779 3692 5093 6837 7887 9129
0361 1783 3794 5212 6853 7938 9256
0517 1958 3826 5270 6973 8016 9293
0576 2098 3979 5453 6989 8053 9385
0617 2214 4022 5474 7152 8241 9506
0633 2244 4209 5770 7202 8341 9575
0638 2511 4272 5810 7301 8530 9658
0799 2802 4310 5925 7325 8663 9747
1051 2825 4348 6129 7349 8749 9751
1058 2908 4403 6234 7381 8887 9952
1108 3113 4449 6235 7489 8914
1289 3407 4617 6395 7638 8928
1293 3412 4744 6606 7672 8993
1359 3471 4969 6803 7735 8996
1669 3518 5038 6832 7844 9017

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:31/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 381502
2nd Prize Rs.7000/- 88194
3rd Prize Rs.3500/-
12506 20166 31865 38743 42738
49684 51040 74878 83891 97603
4th Prize Rs.200/-
0050 0417 0892 1216 2114 2760 5863
7068 7457 7518
5th Prize Rs.100/-
1145 1327 1573 2546 3461 3532 4997
6210 6227 9081
6th Prize Rs.50/-
0028 1249 2616 4011 5868 7272 8966
0053 1387 2651 4020 5977 7470 9018
0195 1426 2954 4105 5984 7525 9146
0296 1495 3026 4137 6067 7550 9150
0437 1517 3082 4154 6070 7775 9209
0439 1617 3157 4297 6174 7941 9356
0464 1718 3211 4308 6268 7955 9362
0619 1893 3225 4789 6414 7993 9386
0667 2168 3239 4859 6475 8053 9437
0751 2279 3304 5131 6580 8062 9935
0787 2354 3390 5185 6587 8322
0883 2416 3519 5262 6681 8378
0989 2470 3617 5385 6694 8635
1038 2534 3911 5608 6773 8756
1048 2560 3933 5830 7209 8836

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 929301
2nd Prize Rs.7000/- 72844
3rd Prize Rs.3500/-
05011 06831 23129 58749 67218
81546 91846 97223 97729 99426
4th Prize Rs.200/-
1735 1783 2133 2704 3556 4308 5098
5430 5496 9027
5th Prize Rs.100/-
0440 1288 2993 3826 4122 6094 6521
7078 7692 9120
6th Prize Rs.50/-
0257 1381 3659 4643 5923 7358 9175
0347 1688 3671 4681 5967 7469 9300
0423 1820 3678 4719 6190 7500 9375
0453 1825 3768 4770 6250 7636 9441
0895 2084 3897 4785 6273 7710 9467
0908 2449 3961 4826 6417 7713 9582
0937 2703 3991 5168 6453 7719 9627
0959 2884 4121 5303 6496 7820 9773
0980 3050 4158 5398 6644 8138 9857
0991 3136 4524 5518 6724 8219 9905
1022 3318 4572 5718 6815 8300
1040 3424 4580 5720 6819 8420
1259 3453 4589 5751 6860 8421
1287 3512 4615 5760 6932 8924
1361 3632 4621 5763 7210 9041

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:31/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 129716
2nd Prize Rs.7000/- 47240
3rd Prize Rs.3500/-
03545 06664 22352 31150 45007
61489 67294 69231 93359 93429
4th Prize Rs.200/-
0478 0564 1147 1678 2378 3211 5714
7091 8870 9483
5th Prize Rs.100/-
0148 0445 1203 1543 1864 2502 3532
5276 5573 9079
6th Prize Rs.50/-
0007 1223 2993 4471 6322 8194 9282
0071 1398 3038 4553 6384 8227 9415
0085 1496 3062 4569 6465 8236 9502
0193 1517 3282 4784 6592 8265 9550
0209 1537 3299 4786 6619 8283 9608
0288 1590 3501 5361 6646 8381 9639
0326 1639 3596 5480 6705 8400 9700
0347 1795 3665 5516 6744 8535 9722
0354 2334 3749 5556 6849 8645 9768
0381 2338 3811 5622 7190 8828 9867
0428 2545 3864 5682 7255 8864
0596 2563 3942 5703 7525 8939
0602 2714 4112 5936 7590 8968
0799 2829 4144 5999 7879 9163
0969 2949 4147 6232 7912 9227

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 938104
2nd Prize Rs.7000/- 57909
3rd Prize Rs.3500/-
27959 30010 34521 47470 64879
69767 70456 71989 84081 99689
4th Prize Rs.200/-
0813 1618 2491 2778 3183 3494 6082
6365 6671 8198
5th Prize Rs.100/-
2246 2297 3442 3758 5533 5755 6336
7518 8121 8643
6th Prize Rs.50/-
0193 1877 3246 4206 6320 7478 9098
0396 2121 3266 4364 6344 7482 9258
0403 2140 3374 4403 6500 7717 9383
0409 2145 3384 4744 6628 7860 9643
0847 2271 3554 4957 6768 8123 9649
0849 2371 3686 4986 6867 8173 9705
0974 2573 3817 5010 6974 8257 9728
1136 2594 3848 5263 7071 8510 9766
1322 2677 3924 5413 7170 8514 9775
1329 2752 3943 5544 7185 8578 9960
1343 2795 3965 5651 7287 8828
1576 2875 3977 5653 7327 8850
1641 2905 4136 6019 7425 8867
1748 2979 4162 6199 7439 8966
1869 3031 4196 6203 7443 8995


SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:31/08/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 843718
2nd Prize Rs.7000/- 98436
3rd Prize Rs.3500/-
19345 21125 21800 32914 43117
54723 65331 65835 76204 87619
4th Prize Rs.200/-
0287 0408 1118 2457 2858 4872 7293
7443 9271 9599
5th Prize Rs.100/-
0253 2396 2423 4714 5073 5476 6221
6781 8337 9106
6th Prize Rs.50/-
0015 2244 4093 5125 6637 7962 9268
0092 2427 4193 5277 6649 7966 9365
0359 2487 4321 5413 6716 8169 9392
0534 2615 4461 5642 6791 8191 9396
0537 2640 4525 5756 6968 8212 9450
0596 2722 4529 5762 7072 8235 9490
0733 2847 4639 5789 7155 8304 9555
0882 2887 4742 5876 7208 8615 9596
1004 3090 4849 5909 7209 8686 9602
1538 3212 4863 6062 7333 8735 9783
1552 3482 4926 6073 7494 8765
1892 3512 4946 6146 7497 8926
1976 3637 5048 6161 7684 9001
2117 4051 5087 6170 7700 9084
2239 4052 5102 6250 7903 9092

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 831554
2nd Prize Rs.7000/- 42748
3rd Prize Rs.3500/-
18209 29564 31112 31935 53691
64134 64628 64921 97131 97226
4th Prize Rs.200/-
0180 0277 0898 1719 2211 5708 5977
7723 9776 9904
5th Prize Rs.100/-
0704 1028 2725 4715 5525 5982 6174
7900 8270 9513
6th Prize Rs.50/-
0116 1345 2660 4322 6299 8208 9402
0310 1429 2885 4505 6400 8287 9514
0846 1639 3070 4618 6714 8389 9669
0849 1696 3167 4626 6924 8562 9717
0850 1703 3266 4701 6960 8710 9744
0926 1720 3289 4737 7105 8754 9765
0956 1984 3299 4812 7223 8772 9768
0972 1985 3331 5013 7255 8814 9790
0985 2037 3438 5230 7491 8826 9955
1018 2080 3724 5241 7759 8907 9967
1030 2100 3732 5407 7787 9036
1087 2293 4070 5542 7816 9073
1125 2386 4212 5737 7824 9125
1214 2425 4255 5894 8080 9212
1225 2455 4315 6196 8198 9244

# విక్రమ్ ల్యాండర్ తీసిన రోవర్ వీడియో

## మహారాజ దర్పంగా మన ప్రజ్ఞాన్



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 31 ప్రభాతవార్త:** చంద్రుని దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు తమ పరిశోధనలు కొనసాగిస్తున్నాయి. నిన్న రోవర్..ల్యాండర్ ఫొటోలు తీసి పంపితే, నేడు ల్యాండర్, రోవర్ వీడియోను తీసి పంపించింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రునిపై కీలక సమాచారాన్ని ట్విట్టర్ ఎక్స్ వేదికగా ఎప్పటి కప్పుడు పంచుకుంటోంది. తాజా పరిణామంలో విక్రమ్ ల్యాండర్ తన సమీపంలో తిరుగుతున్న ప్రజ్ఞాన్ రోవర్ వీడియోను పంపించింది. ఈ వీడియోలో రోవర్ చుట్టూ తానే చక్కర్లు కొడుతూ సరదాగా ఆడుకుంటున్నట్లు చూడవచ్చు. చందమామ పెరట్లో చిన్న పిల్లాడు రోవర్ ఉల్లాసంగా ఆడుకుంటుంటే, తల్లిలాంటి ల్యాండర్ ఆప్యాయంగా చూస్తున్నట్లు ఉంది కదూ.. అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. అయితే మన ప్రజ్ఞాన్‌రోవర్ పసిబాలుడిగా కాకుండా మహారాజ దర్పంతో తిరుగుతూ సరికొత్త పరిశోధనలకు వెళుతున్నట్లు అనిపిస్తోంది. ఇదిలావుంటే జాబిల్లిపై కాలు మోపినప్పటి నుంచి తన పరిశోధనలు మొదలుపెట్టిన చంద్రయాన్-3 ఇప్పటివరకు ఎంతో కీలక సమాచారాన్ని భూమికి అందజేసింది. మొదటగా అక్కడి ఉష్ణోగ్రతల వివరాలను పంపించింది. అనంతరం రోవర్‌కు ఉన్న లిబ్స్ పరికరం ఆ ప్రాంతంలో సల్ఫర్ ఉన్నట్లు కనుగొంది. మరిన్ని రసాయనాల ఉనికి కూడా అన్వేషించింది. చంద్రుడిపై బండరాళ్లు, గోతులున్న ప్రదేశంలో రోవర్ సురక్షిత మార్గాన్ని ఎంచు కొని పయనిస్తోంది. దిశమార్చుకోవడంలోనూ అది ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శిస్తోంది. ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లుకలిసి కీలకసమాచారాలను ఇస్రోశాస్త్రవేత్తలకు అందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# 'యువగళం'కు రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావ యాత్రలు

## డప్పువాయిద్యాలు, తీన్మార్ దరువుల హోరు

**అమరావతి, ఆగస్టు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చరిత్రలో యువహోరుగా నిలిచిపోతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. యువగళం పాదయాత్రం 200 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావ యాత్రలు చేపట్టారు.. డప్పువాయిద్యాలు, తీన్మార్ దరువుల మధ్య పాదయాత్రలు హోరెత్తాయి. ఈ యాత్రకు ఎన్ని అడ్డంకాలు సృష్టించినా చివరకు వాటిని అధిగమిస్తూ నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర చారిత్రాత్మకం అని నేతలు అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజా నీరాజనాలతో సాగుతున్న యువగళం పాదయాత్ర వైఎస్సార్సీ ప్రభుత్వానికి చరమగీతం పాడబోతోందని అన్నారు. జగన్‌రెడ్డి అమలుకాని హామీలు, అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని టిడిపి శ్రేణులు దుయ్యబట్టాయి. అభివృద్ధి లేని రాష్ట్రంగా ప్రపంచం ముందు ఎపి ప్రతిష్టను మసకబార్చారన్నారు. ఇసుక, మద్యం, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, మైనింగ్‌తో రాష్ట్రాని లూఠీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలకు చెందాల్సిన సంపదను తాడేపల్లి ప్యాలెస్‌లో గుట్టలుగా పేర్చుకున్నారని టిడిపి నేతలు విమర్శించారు మద్యంలో సుమారు 50 వేల కోట్లు, ఇసుకలోనూ రూ.40వేల కోట్లు సహా మొత్తంగా నాలుగేళ్లలో సుమారు రూ.3లక్షల కోట్లు దోచుకున్న దోపిడీదారుడు జగన్‌రెడ్డి అని దుయ్యట్టారు. సంక్షేమాన్ని బూచిగా చూపిస్తూ, పేదలను దగాచేస్తున్నారని అన్నారు. నాలుగేళ్లలో జగన్‌రడ్డి ప్రజలకు చేసిన మోసం, దగాను ప్రజలు గుర్తించారని అన్నారు.

మళ్లీ అధికారం ప్రశ్నార్థకమని తెలిసి, దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నేతలు గుమ్మడి సంధ్యారాణి, కూన రవికుమార్, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, నూకసాని బాలాజీ, జి.నరసింహయాదవ్, జీవీ ఆంజనేయులు, పులివర్తినాని, మాజీ మంత్రులు ప్రత్తిపాటి, దేవినేని, నక్కా ఆనంద్‌బాబు, సోమిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పరిటా సునీత, కొండ్రు మురళీ,బండారు సత్యనారాయణమూర్తి, గొల్లపల్లి సూర్యారావు, కిడారి శ్రావణ్, పల్లె రఘునాధరెడ్డి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గద్దె రామ్మోహన్, వేగుళ్ల జోగేశ్వరరావు, డోలా బలా వీరాంజనేయ స్వామి, నిమ్మల రామానాయుడు, వేలూరి సాంబ శివరావు, అనగాని సత్యప్రసాద్, నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జిలు, మండల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, నాయకులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

1-9-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ

విదియ రా.12-53; పూర్వాభాద్ర సా.06-23

వర్జ్యం తె.03-24 ల 04-54

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**వృషభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వృథా సంచారం చేస్తారు.

**కన్య:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభం. సమస్యలు పరిష్కారం.

**తుల:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ఉద్యోగావకాశాలు సంతృప్తినిస్తుంది.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**ధనుస్సు:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**మకరం:** విద్యార్థులకు శుభ యోగం. సామాన్య ధన లాభం పొందుతారు.

**కుంభం:** విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. రుణాలు తీరుస్తారు.

**మీనం:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## జనగళమే 'యువగళం'గా..

# 200వ రోజుకు చేరిన పాదయాత్ర


యువగళం పాదయాత్రలో లోకేష్ అభివాదం

### 77 నియోజకవర్గాలు-2,719 కి.మీ

## నారా లోకేష్‌కు అడుగడుగున జననీరాజనం

**అమరావతి, ఆగస్టు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర నేటితో 200 రోజులకు చేరుకుంది..ఈఏడాది జనవరి 27న కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత ప్రారంభమైన యువగళం..నేటికి 200 రోజులు పూర్తిచేసుకుంది. 400 రోజుల్లో 4 వేల కిలోమీటర్లు చేరుకోవాలని తొలుత నిర్ణయించగా, నిర్దేశిత లక్ష్యానికంటే ముందుగానే రోజుకు 13.5 కి.మీ. పాదయాత్ర చేసుకుంటూ వెళ్తున్నారాయన. 200 రోజులుగా సాగుతున్న యువగళం పాదయాత్ర, ఇప్పటి వరకు 77 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,710 కి.మీ. పూర్తిచేసుకుంది. ఎండా, వానాలను లెక్కచేయక సాగుతున్న లోకేష్‌కు ప్రాంతాలతో సంబంధంలేకుండా ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. కాగా నిత్యం ప్రజలతో మమేకం అవుతూ, తనను కలిసే వివిధ వర్గాల ప్రజలు చెప్పే సమస్యలను ఓపిగ్గావింటూ తానున్నానంటూ భరోసా ఇస్తున్నారు. 200 రోజుల పాదయాత్రలో ఆయనకు 3,813 వినతులు ప్రజల నుంచి అందాయి. అంతేకాదు ఈ యాత్రలో ఆయన దాదాపు కోటిమంది ప్రజానీకానికి కనెక్ట్ అయ్యారుకూడా. 77 అసెంబ్లీ నియోజకవర్గాలు, 185 మండలాలు, మునిసిపాలిటీలు, 1675 గ్రామాల్లో ఈ జైత్రయాత్ర సాగుతూ వస్తోంది.. 64 బహిరంగ సభల్లో లోకేష్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అంతేకాకుండా 132 ముఖాముఖి సమావేశాలు, 8 రచ్చబండ సమావేశాలు, 10 ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని వివిధ వర్గాల సమస్యలను తెలుసుకున్నారు.

కాగా పాదయాత్ర ఆరంభమైన చిత్తూరు జిల్లా నుంచి దారిపొడవునా ప్రజలకు లోకేష్‌కు నీరాజనాలు పలుకుతున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏకరవుపెట్టారు. అంతేకాకుండా విజయవాడ నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి తెల్లవారుజామున 3.30 వరకు యువనేత కోసం రోడ్లపై ఎదురుచూడటం విశేషం..ప్రత్యేకించి యువత, మహిళల్లో ఆయన ఎంతోఇమేజ్ సాధించినట్టైంది. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయదుందుభి మోగించింది.. లోకేష్ పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణంగా విజయం సాధించి ఒకింత చరిత్ర సృష్టించింది.

**పదునైన ప్రసంగాలు:**

లోకేష్ తన పాదయాత్ర నిర్వహించిన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక చోట బహిరంగ సభ నిర్వహిస్తూ మాటల తూటాలతో పదునైన ప్రసంగాలు చేశారు. ఇప్పటి వరకు ఆయన 64 చోట్ల బహిరంగ సభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. నియోజకవర్గాల్లో జరిగిన అవినీతి ఆధారాలతో సహా ప్రజలకు విన్పించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏంచేస్తామనే విషయంపై స్పష్టత నిచ్చారు.

గన్నవరం, నూజివీడు నియోజకవర్గాల్లో జరిగిన సంఘటనల్లో కార్యకర్తలపై కేసుల బనాయింపు కూడ జరిగింది. గన్నవరం నియోజకవర్గంలో విదేశాల్లో ఉన్నవారితో సహా 46 మంది కీలకనేతలపై తప్పుడు కేసులు బనాయింపు కూడ జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో లోకేష్ ప్రచార రథం మొదలు నిలబడే స్టూలును కూడ లాగేసి ఆటంకం కలిగించే యత్నాలు జరిగాయి.. అయితే ఏమాత్రం వెన్నుచూపకుండా ప్రజల గొంతుకనే తనగళంగా విన్పిస్తూ రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగారాయన.

అంతేకాదు కుప్పంలో యాత్ర ప్రారంభం మొదలు తంబళ్ల నియోజకవర్గం వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి 20 కి.మీ ఒకటి చొప్పున మొత్తం 25 కేసులు నమోద య్యాయి. లోకేష్‌పై 3 కేసులు నమోదు చేయటం జరిగింది. ఒకదశలో ప్రచార రథ, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్ సహా అన్నింటినీ పోలీసులు సీజ్ చేశారు.

ప్రతి జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలకు అనూహ్య స్పందన లభిస్తోంది. ఇప్పటి వరకు మరే ఇతర జిల్లాల్లో లేనివిధంగా గుంటూరు జిల్లాలో 3చోట్ల జరిగిన కార్యక్రమాల్లో లోకేష్ పాల్గొన్నారు. 10 ప్రత్యేక కార్యక్రమాలకు ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన వచ్చిది.

'అమరావతి ఆవేదన' పేరుతో ఆగస్టు 13న తాడికొండ నియోజకవర్గం రావెలలో నిర్వహించిన కార్యక్రమానికి రాజధాని ప్రజలు, రైతులు పెద్దఎత్తున తరలివచ్చారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతి నిర్మాణం చేపడతామని, రైతులకు చెల్లించాల్సిన కౌలు బకాయిలన్నీ చెల్లిస్తా మని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదమని, అది చేసి చూపిస్తామని తెలిపారు.

**'యువగళం'లో వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలు:**

**యువతకు:** కెరీర్ కౌన్సిలింగ్ వ్యవస్థ ఏర్పాటు, ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్, ఏటా డిఎస్సీ నోటిఫికేషన్, జాబ్‌మేళాలు నిర్వహించిన ప్రైవేటు ఉద్యోగాలు, యువతకు ప్రత్యేక మ్యానిఫెస్టో, జిఎంవెం 77 రద్దు, పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం, ఓటిఎస్ ద్వారా విద్యార్థులు సర్టిఫికెట్ల అందజేత, ఏటీ డిఎస్సీ నిర్వహరణ, నేరుగా కాలేజీ యాజమాన్యానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఫీజుల చెల్లింపు, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రాష్ట్రానికి పెద్ద ప్రైవేట్ కంపెనీలు తీసుకొస్తాం, స్వయం ఉపాధికోసం నియోజకవర్గ స్థాయిలో ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు. సబ్సిడీ రుణాల అందజేత, కేజీ నుంచి పీజీ వరకుఉచిత బస్‌పాస్ సౌకర్యం వంటి హామీలిచ్చారు.

**మహిళలకు:** 'మహాశక్తి' పథకం అమలు, ఆడబిడ్డ నిధికింద నెలకు రూ.1500, ఏడాదిలో ప్రతి ఇంటికి ఉచితంగా 3 వంటగ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 'తల్లికి వందనం'లో చదువుకునే పిల్లలందరికీ రూ.15వేలు, మహిళలను గౌరవించేలా ప్రత్యేక పాఠ్యాంశాలు, మహిళల రక్షణక ఈశాన్య రాష్ట్రాల తరహాలో ప్రత్యేక విధానాలు, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రోత్సాహకాలు, 'అభయహస్త' పథకం పునరుద్ధరణ వంటివి ఉన్నాయి.

**రైతులకు ఇచ్చిన హామీలు:**

నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, రాయలసీమ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, పంటలకు గిట్టుబాటుధర, భూ యజమానులకు ఇబ్బంది లేకుండా కౌలు రైతుల కోసం ప్రత్యేక చట్టంతో సాయం, టమోటా రైతులక గిట్టుబాటుధర, ఉద్యాన రైతులకు ప్రోత్సాహకాలు, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి, చిన్న,సన్నకారు రైతులకు సబ్సిడీ రుణాలు, సాగును నరేగాకు అనుబంధం, అన్ని పంటలకు స్థానికంగా మార్కెటింగ్ సదుపాయం, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో టమోటా రైతులకు జాక్‌పాట్ విధానం రద్దు, మదనపల్లిలో కచప్‌ఫ్యాక్టరీ, మదనపల్లిలో టామోటా రైతుల కోల్డ్‌స్టోరేజీలు ఏర్పాటు,ఆదోనిలో మిర్చికి కోల్డ్‌స్టోరేజ్, వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు, నకిలీ విత్తనాలసరఫరాపై కఠిన చర్యలు, పట్టు రైతులకు బకాయిల చెల్లింపు వంటి హామీలిచ్చారు.

**దళితులకు ఇచ్చిన హామీలు:**

ఎస్సీ,ఎస్టీలకు గత ప్రభుత్వంలో అమలుచేసిన 27 సంక్షేమ పథకాల పునరుద్ధరణ, ఎస్సీలపై పెట్టిన అక్రమకేసుల మాఫీ, కార్పొరేషన్ ద్వారా గతంలో అమలైన పథకాలు పునరుద్ధరణ, నియోజకవర్గ కేంద్రాల్లో కమ్యూనిటీ హాళ్లు, అంబేద్కర్ విదేశీ విద్య, స్టడీసర్కిళ్ల పునరుద్ధరణ, 'వర్గీకరణ' విషయంలో మాదిగలకు సామాజిక న్యాయం, అమరావతిలో బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహం, విజ్ఞాన కేంద్రం వంటి అంశాలున్నాయి.

**ఇతర వర్గాలకు :**

చేనేతలకు మగ్గం ఉన్న చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నాయి. మరమగ్గా లున్న వారికి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీనిచ్చారు. గౌడలకు మద్యం షాపుల్లో20శాతం రిజర్వేషన్, ఉపాధి హామీ అనుసంధానంతో కల్లుచెట్ల పెంపకానికి ప్రోత్సాహం, నీరా కేఫ్ ఏర్పాటు, ఆదరణ ద్వారా పనిముట్లు, ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.10లక్షల భీమా వంటి అంశాలున్నాయి. రజకులకు దోబీ ఘాట్లకు ఉచిత విద్యుత్, ఆదరణ ద్వారా ఇచ్చిన వాషింగ్ మెషీన్లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్, తిరుపతిలో రజకభవన్ ఏర్పాటుకు కృషి, దేవుని వస్త్రాలు ఉతికేందుకు రజకులకే కేటాయించేలా చర్యలు, కాగా వడ్డెరలకు స్వాధీనం చేసుకున్న క్వారీలను తిరిగి వడ్డెర్లకు అప్పగింత, ప్రమాదల్లో మరణించిన వడ్డెర్ల కుటుబాలకు చంద్రన్న బీమా, యాదవులకు యాదవ కార్పొరేషన్ నిధులు కేటాయింపు వంటివి ఉన్నాయి.


శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన మంత్రి గోపాలకృష్ణను స్వాగతిస్తున్న చైర్మెన్ శ్రీనివాసులు

## శ్రీకాళహస్తీశ్వరాలయంపై త్వరలో డాక్యుమెంటరీ

### మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో ఒకటైన శ్రీకాళహస్తీశ్వరాలయం కీర్తి ప్రతిష్టలు,ప్రాధాన్యతను దేశ నలుమూలల్లో విస్తరింపజేయుటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సమాచార, బిసి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. గురువారం ఆయన సతీమణితో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్శనానికి వచ్చారు.ఈ సందర్బంగా ఆయనకు ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం ఏర్పాటు చేసారు.

**శ్రీకాళహస్తీశ్వరాలయం బాగా అభివృద్ధి చెందింది:**

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ తాను గతంలో నాలుగైదు సార్లు పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చానని కానీ నాటికి నేటికి ఎంతోతేడా ఉందన్నారు. ఈ సందర్బంగా చైర్మెన్అంజూరు తారక శ్రీనివాసులు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో చేపట్టిన అభివృద్ధిని మంత్రికి వివరించగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో ఆలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. ధార్మిక భావాలు కల్గిన వారికి దేవస్థానం పాలకమండళ్ల పగ్గాలను అందించారని మంత్రి గోపాలకృష్ణ అబిప్రాయపడ్డారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా పరిపాలన సాగుతుందని అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు.నేడు శ్రీకాళహస్తీశ్వరాలయానికి చూస్తుంటే ఎటు చూసినా విభూదీశునిసన్నిధి పసిడి కాంతులతో కళకళ లాడుతుందని వివరించారు.ఇక రాహుకేతుదోష నివారణ పూజలతో శ్రీకాళహస్తీశ్వరాలయానికి మహర్దశ వచ్చిందన్నారు.

**డాక్యుమెంటరీ రూపొందిస్తాం:**

శ్రీకాళహస్తీశ్వరాలయాభివృద్ధికి దేశ వ్యాప్తంగా ప్రాశస్త్యంనుతెలియజేయటానికి ప్రభుత్వం నుంచి చేపట్టాల్సిన కార్యక్రమాలను చేపడతామని మంత్రి వివరించారు.ఈ నేపధ్యంలో గతంలో తాను అంతర్వేదిపై షార్టుఫిలిం రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా ప్రచారంనిర్వహించామన్నారు. ప్రస్తుతం చైర్మెన్ శ్రీనివాసుల కోరిక మేరకు 'శ్రీకాళహస్తీశ్వ రాలయంపై' డాక్యుమెంటరీ రూపొందిస్తామన్నారు. ఇక్కడకు వచ్చే వారం డాక్యుమెంటరీ రూపకల్పన చేసే సాంకేతిక పరిజ్ఞానం కల్గిన వారిని పంపుతామని వారికి బస సదుపాయం కల్పించాలని మంత్రి గోపాలకృష్ణ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులకు సూచించారు.

మంత్రికి స్వాగతం పలికిన వారిలో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యుడు బుల్లెట్ శ్యాం తదితరులున్నారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద మంత్రికి వేదపండితులు ఆశీర్వదించి చైర్మెన్ స్వామి అమ్మవార్ల శేషవస్త్రాలను అందించారు.

## ఎట్టకేలకు ఏనుగును బంధించిన అటవీ అధికారులు

**చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడిపాల మండల పరిసర ప్రాంతాల ప్రజలకు రెండు రోజులుగా కంటికి కునుకు లేకుండా చేస్తున్న ఒంటరి ఏనుగును ఎట్టకేలకు అటవీశాఖ అధికారులు ఆపరేషన్ 'గజ' చేపట్టి గురువారం బంధించారు. అటవీ, రెవెన్యూ, పోలీసులు అధికారుల శ్రమించి ఒంటరి ఏనుగును అదుపులోకి తీసుకొన్నారు. తమిళనాడు అటవీ ప్రాంతం నుండి బుధవారం తెల్లవారుజాము గుడిపాల మండలం 190 రామాపురం గ్రామంలోకి వచ్చిన ఒంటరి ఏనుగు అక్కడే పొలాల్లో పని చేసుకొంటున్న భార్యభర్తలు సెల్వి, వెంకటేష్‌లపై దాడి చేసి హతమార్చింది. అలాగే బసవపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కార్తీక్‌పై ఒంటరి ఏనుగు దాడి చేయడంతో అతను తీవ్ర గాయాలు పాలై వేలూరు సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఒంటరి ఏనుగు మళ్లీ గురువారం తెల్లవారుజాము 190 రామాపురం నుండి తమిళనాడు సరిహద్దు గ్రామం బోడినత్తం వెళ్లి ఆ గ్రామంకు చెందిన వసంత (55)పై దాడి చేసి హతమార్చింది. అలాగే ఈ ఒంటరి ఏనుగు గుడిపాల మండల పరిధిలో నాలుగు పశువులు, మూడు కుక్కలను హతమార్చగా, గురువారం తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో మరో రెండు పశువులను హతమార్చింది. అటవీ ప్రాంతంనుండి నివాసర ప్రాంతంలోకి వచ్చిన ఒంటరి ఏనుగును బంధించడం అంత సులభం కాదని భావించిన అటవీశాఖ అధికారులు ప్రారంభంలో ఈ ఏనుగును మళ్లీ అడవిలోకి పంపడానికి ప్రయత్నించారు. అయితే గ్రామాలకు సమీపంలో దట్టమైన అడవి లేకపోవడంతో ఏనుగు అటవీ ప్రాంతంలోకి వెళ్ళకుండా గ్రామాల్లోనే తిరుగులాడే పరిస్థితి ఏర్పడింది. దీంతో అటవీశాఖ అధికారులు తమ వద్ద శిక్షణ పొంది రామకుప్పం అటవీ ప్రాంతంలో వున్న శిక్షణ ఏనుగులు వినాయక, జయంత్‌లను రప్పించి

**మరో మహిళను చంపిన ఏనుగు**

ఆపరేషన్ 'గజ'ను చేపట్టి ఒంటరి ఏనుగును బంధించాలని నిర్ణయించారు. రామకుప్పం నుండి బుధవారం రాత్రి గుడిపాల మండలం 190 రామాపురం చేరుకొన్న శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు వినాయక, జయంత్‌లను తిష్ట వేసిన ఒంటరి ఏనుగు వున్న ప్రాంతంలోకి తీసుకెళ్లి ఆ ఒంటరి ఏనుగును బంధించడానికి చేసిన ప్రయత్నాలు ఫలితాలు ఇవ్వలేదు. 190 రామాపురం గ్రామ పరిసరాల్లో అప్పటి వరకు వున్న ఒంటరి ఏనుగు అక్కడి నుండి కదిలి చీలాపల్లి మీదుగా తాళంబేడు చేరుకొంది. అక్కడి నుండి మళ్ళీ ఆ ఒంటరి ఏనుగు తమిళనాడు సరిహద్దులో వున్న బోడినత్తం గ్రామం చేరుకొని అక్కడ వసంత అనే మహిళపై దాడి చేసి చంపివేసింది. మళ్ళీ ఒంటరి ఏనుగు అక్కడి నుండి 190 రామాపురం చేరుకొని చెరకు తోటల్లో తిష్ట వేసింది. అప్పటికే ఆపరేషన్ 'గజ' నిర్వహించడానికి సిద్ధమైన అటవీశాఖ అధికారులు శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు వినాయక, జయంత్‌లతో రంగంలోకి దిగారు. ఏనుగులు మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడం సహజం కావడంతో ఒంటరి ఏనుగు ఎక్కడ తిష్ట వేసిందనే విషయంపై అధికారులకు సమాచారం లేకపోయింది. చివరికి సాయత్రం 4.30 గంటల సమయంలో ఒంటరి ఏనుగు కన్పించడంతో శిక్షణ ఏనుగులు వినాయక, జయంత్ సహాయంతో అటవీ శాఖ క్యూరేటర్ ఒంటరి ఏనుగుపై తుపాకీ పేల్చి ఒంటరి ఏనుగుకు మత్తు ఇంజెన్షన్ ప్రయోగించారు. ఇంజెక్షన్ ప్రభావంతో ఒంటరి ఏనుగు మెల్లిగా మత్తులోకి జారుకోవడంతోశిక్షణ పొందిన ఏనుగుతో మత్తులోకి వెళ్ళిన ఏనుగును బంధించారు. బంధించిన ఒంటరి ఏనుగును తిరుపతి జూ పార్కుకు తరలించడానికి చర్యలు చేపట్టారు.

## దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు, అలంకారాలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు.పట్టణంలోని కర్నాల వీధిలోని షిరిడి సాయిబాబా,పొలిమేరల్లోని బాబా సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలు భక్తి భావంతో కిటకిట లాడాయి. బాబా విగ్రహానికి అభిషేకాలతో పాటు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆధ్యాత్మిక చింతనతో ఆలయాలు కళ కళ లాడాయి.

**దక్షిణామూర్తికి అభిషేకాలు**

ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అబి . షేకాలకు అలరారుతున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**విశేషాలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణా మూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణా మూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి,నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.: 41/2023-24/SE(W-II)/EE-IV/DB/ Dt: 30.08.2023
Number of works : 2, Value of works : Rs. 189.32 Lakhs
Tender Opening Dt : 31.08.2023, Closing Date : 07.09.2023
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-IV Cell No.: 8187897572. For Commissioner



## ఆగస్టులోనూ తగ్గని హుండీ ఆదాయం

### రూ.127 కోట్లు పైగానే రాబడి

**తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి హుండీ ఆదాయం గణనీయంగా పెరిగింది. దేవదేవుని దర్శనానికి విచ్చేస్తున్న భక్తుల సంఖ్యతోబాటు కానుకలు రాబడి కూడా అమాంతంగా రెట్టింపవుతోంది. తాజాగా ఆగస్టు నెలకు సంబంధించి హుండీ ఆదాయం 127కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ఆగస్టులో 14వతేదీ 5.67కోట్లు హుండీ కానుకల ఆదాయం లభించింది. 19వతేదీ 4.76కోట్లు రూపాయలు, 22న 4.44కోట్లు, 1వతేదీ, వతేదీ 4.24కోట్లు, 4.44కోట్లు, 17న 4.60కోట్లురూపాయలు ఇలా వరుసగా ఆదాయం గణనీయంగా వచ్చింది. ప్రతి రోజూ సరాసరి 4కోట్లు రూపాయలు వరకు ఆదాయం లభించింది. ఈ కానుకల లెక్కింపులతో 127కోట్లు రూపాయల వరకు ఆదాయం లభించింది. ఒక రోజువారీగా 70వేలమంది భక్తులకు దర్శనంకల్పించారు. సరాసరి 23లక్షలమంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకున్నారు. మరోరెండు వారాల్లో మొదలుకానున్న వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల రోజుల్లోనూ హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉండవచ్చునేది టిటిడి వర్గాల అభిప్రాయం.

## ఎఓపై అవినీతి ఆరోపణలు: ఎసిబి విచారణకు డిజిపి ఆదేశం

**విజయవాడ, ఆగస్టు31, ప్రభాతవార్త ప్రతినిధి:** డిజిపి కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో ఎఓగా పనిచేస్తున్న ముపిరాల బాల సుబ్రహ్మణ్యంపై పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.పోలీసు ఉద్యోగులతో సహా పలువురు ఆయనపై నేరుగా డిజిపికి ఫిర్యాదు చేసారు.దాంతో స్పందించిన డిజిపి కె.రాజేంద్రనాద్‌రెడ్డి సుబ్రహ్మణ్యంపై వచ్చిన ఆరోపణల విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీనిచ్చారు.ఈ నేపథ్యంలో గురువారం డిజిపి కె.రాజేంద్రనాథ్‌రెడ్డి ముపిరాల బాల సుబ్రహ్మణ్యంపై పలు అవినీతి ఆరోపణలు పరిశీలించారు. వాటిని సీరియస్‌గా తీసుకున్న డిజిపి తక్షణం విచారణ జరపాలని అవినీతి నిరోధక శాఖ(ఎసిబి)కి ఆదేశించారు.

## ఆ తొమ్మిదిరోజులు సిఫార్సులేఖలు తీసుకోం!



### ప్రివిలేజ్ దర్శనాలు రద్దు,సామాన్యభక్తులకు పెద్దపీట

### బ్రహ్మోత్సవాల్లో నడకమార్గాల్లో నిబంధనలు కొనసాగుతాయి

### జిల్లా అధికారుల సమావేశంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి:** అధికమాసం రావడంతో ఈ ఏడాది కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్, అక్టోబర్‌నెలల్లో రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, ఆ తొమ్మిదిరోజులు విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించబడవని,ప్రివిలేజ్‌దర్శనాలు రద్దుచేశామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులను మాత్రమే అనుమతినిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు పెద్ద పీటవేస్తామని, వారికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనంతోబాటు మూలమూర్తి దర్శనం కల్పిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 18వతేదీ సాయంత్రం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకువస్తారన్నారు. శ్రీవాణిట్రస్ట్ నిధులతో ఆలయాలునిర్మించిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మత్స్యకార ప్రాంతాల్లోని భక్తులకు రోజుకు వెయ్యిమందికి బ్రహ్మోత్సవ దర్శనం చేయిస్తామని తెలిపారు. వీరికి ఉచితంగా రవాణా, భోజనం, బస కల్పిస్తామని వెల్లడించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 18నుంచి 27వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15నుండి 23వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నందున,భక్తులకు కల్పించే ఏర్పాట్లు, సదుపాయాలుపై తిరుపతి జిల్లా యంత్రాంగం జిల్లాకలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక కమిషనర్ డి.హరిత, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులుతో కలసి సమీక్ష నిర్వహిం చారు. దాదాపు మూడుగంటలపాటు జరిగిన ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మధ్యాహ్నం అన్నమయ్యభవనంలో మీడియాప్రతినిధులకు ఇఒ ధర్మారెడ్డి వివరించారు. సెప్టెంబర్ 18వతేదీ తిరుమలకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్ తిరుపతిలో శ్రీనివాససేతు, ఎస్వీఆర్ట్సు కళాశాల హాస్టల్ భవనం, తిరుమలలో విశ్రాంతి గృహాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు, రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు వాహనసేవలు జరుగుతాయన్నారు. గరుడసేవను రాత్రి 7గంటలకు ప్రారంభించి భక్తులందరికీ దర్శనం కల్పిస్తూ నిదానంతో స్వామివారి వాహనాన్ని ముందుకు తీసుకెళతామన్నారు.

**గరుడసేవకు ఘాట్‌లో ద్విచక్రవాహనాలు రద్దు:**

సెప్టెంబర్‌లో జరిగే సాలకట్లబ్రహ్మోత్సవాల్లో, అక్టోబర్‌లో నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవరోజు తిరుమల ఘాట్‌లో పూర్తిగా ద్విచక్రవాహనాల రాకపోకలు నిషేధిస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల కోసం పలుప్రాంతాల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటుచేస్తామన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలకు తొమ్మిదిరాష్ట్రాల నుండి కళాకారులను ఆహ్వానించి వాహనసేవల ఎదుట కళాప్రదర్శనలు ఏర్పాటుచేస్తామని వివరించారు. నడక మార్గాల్లో ఇప్పుడు అమలవుతున్న నిబంధనలు కొనసాగుతాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, నగరపాలక కమిషనర్ హరిత తమతమ శాఖల నుంచి అధికారులు, సిబ్బంది సేవలను వివరించారు. తిరుపతి నగరం శివార్లలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తామన్నారు. ఈమీడియా సమావేశంలో టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, న్యాయాధికారి జస్టిస్ వీర్రాజు, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, టిటిడి డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాథ్,లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, ఆర్టీసి ఇన్‌ఛార్జి ఆర్ఎం జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీశైలం వ్యాపార దుకాణాల్లో భారీ అగ్నిప్రమాదం



### 12 దుకాణాలు దగ్ధం,2 దుకాణాలు పాక్షికం

### అధికారులను అప్రమత్తం చేసిన ఇఒ లవన్న

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శిల్పా

### అగ్నిప్రమాదానికి గల కారణలపై కమిటి ఆరా

**శ్రీశైలంప్రాజేక్టు,ఆగస్టు31,ప్రభాతవార్త:** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో బుధవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఆకస్మత్తుగా శ్రీశైలందేవస్థానంకు చెందిన లలితాంబిక వాణిజ్య సముదాయం ఎల్ బ్లాక్‌లోని వ్యాపార దుఖాణాల్లో మంటలు చెలరేగి సుమారు 12 దుఖాణాలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోయాయి.మరో 2 దుఖాణాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.దుఖాణాల్లో మంటలు చెలరెగుతున్నాయని సమాచారం తెలుసుకున్న శ్రీశైలందేవస్థానం ఇఒ ఎస్.లవన్న వెంటనే దేవస్థానం అదికారులను,అగ్నిమాపకశాఖ అధికారులను అప్రమత్తం చేసి సంఘటన స్థలికి చేరుకోని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేసి ఘటనకు గల కారణాలను అడిగితెలుసుకున్నారు.వ్యాపార దుఖాణాదారుల వివరాల మేరకు కరెంటు ష్యార్ట్‌సర్క్యూట్ కావడంతో దుకాణాలకు నిప్పంటుకున్నట్లు బాధితులు తెలుపుతున్నారు.ఈక్రమంలోనే దుకాణాల్లో ప్రమాద విషయం తెలుసుకున్న శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి హుటాహుటినా శ్రీశైలంకు చేరుకోని ట్రస్ట్‌బోర్డు సభ్యులతో కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.తదుపరి 14 దుకాణాల బాధితులతో ఏమ్మెల్య్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.కాగా భాదితులకు ఓక్కోక్కరికి తాను వ్యక్తిగతంగా రూ.20 వేల రూపాయల ఆర్ధిక సహాయం చేయడం జరుగుతుందని ప్రకటించారు.జరిగిన సంఘటనపై పూర్తి నివేదికను ప్రభుత్వంకు అందజేసి సహాయం అందేలా చేయడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా శ్రీశైలందేవస్థానం ఇఒ ఎస్.లవన్న సంఘటనకు గల కారణాలపై 5 మంది బృందంతో కూడిన స్థానిక దేవస్థానం అదికారులను కమీటిగా నియమించి వివరాలను ఆరా తీయమని అదేశించారు. ఈక్రమంలోనే కమిటి బాదితులతో వారికి జరిగిన నష్టంపై వివరాలను సేకరించడం జరిగింది.కమిటి నివేదిక ఇఒ లవన్నకు అందించిన తదుపరి ఈ విషయంపై దేవదాయశాఖ కమీషనర్‌కు సంఘటనకు గల వివారాలను,నష్టంపై నివేదిక అందించడం జరుగుతుంది.

వార్త

మంచి అంశాలు సంక్షిప్తంగా ఉంటే వాటి ప్రయోజనం రెట్టింపు అవుతుంది.

-గ్రేషియన్

# ప్రమాదపు అంచున ప్రజారోగ్యం


జనారోగ్యమే జాతిమహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటుకేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర రాష్ట్రపాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగుతూనేఉంది. కొన్ని వ్యాధులు కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరి కొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. ఇవన్నీ ప్రజారోగ్యంపై దాడులపరంపర సాగిస్తూనే ఉన్నాయి. అందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాల్సిన వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్త కొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. వేలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. ఒక్కొక్క వ్యాధికి ఒక్కొక్క చరిత్ర ఉంది. మొన్నటి వరకు మొత్తం ప్రపంచాన్నే గడగడలాడించిన కరోనా ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఆ రక్కసి ఎంతమందిని బలితీసుకున్నదో అంచనాలకే అందదు. అగ్రరాజ్యమని విర్రవీగే అమెరికా లాంటి దేశం కూడా కరోనా తాకిడికి చిగురుటాకులా వణికిపోయింది. ఆవ్యాధి తగ్గినా సీజనల్‌గా వచ్చే వ్యాధులతో లక్షలాది మంది ఆస్పత్రిపాలవుతున్నారు. సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల ప్రబలే రోగాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. విషజ్వరాల బారిన పడి బీదాబిక్కి, ధనిక అని తేడాలేకుండా అల్లాడిపోతున్నారు. ప్రభుత్వ దవాఖానాలన్నీ కిటకిటలాడిపోతున్నాయి. మరొకపక్క గుండెజబ్బులు వయసుతో నిమిత్తం లేకుండా ప్రాణాలు తీస్తున్నాయి. అన్నింటికంటే మించి కేన్సర్ వ్యాధి విస్తరణ ఆందోళన కలిగిస్తున్నది. కేన్సర్ బాధితులు, మృతుల సంఖ్య పెరిగిపోతున్నది. భారత్‌లో 2020లో దేశవ్యాప్తంగా పదమూడులక్షల తొంభైరెండువేల కేన్సర్ కేసులు నమోదైతే 2021లో ఆ సంఖ్య పధ్నాలుగు లక్షల ఇరవైఆరు వేలకు చేరింది. గత యేడాది అది పధ్నాలుగు లక్షల అరవైఒక్కవేలకు పెరిగింది. ఇక దేశవ్యాప్తంగా 2018లో ఏడులక్షల ముప్పై మూడువేల మంది ప్రాణాలను కేన్సర్ బలితీసుకుంటే గత యేడాది చివరి నాటికి ఎనిమిది లక్షల ఎనిమిదివేల మంది ప్రాణాలు తీసింది. భవిష్యత్తులో ఈ మహమ్మారి మరింత ఉధృతంగా విస్తరించే అవకాశం ఉందని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) హెచ్చరించింది. పెద్దపేగు, కాలేయం, అన్నవాహిక, నోరు, పెదవుల తదితర అవయవాలకు కేన్సర్ సోకడానికి మద్యపానం కారణమవుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ధూమపానం వంటివి తోడైతే ప్రమాద తీవ్రత ఇంకా పెరుగుతుందని వెల్లడిస్తున్నారు. పొగాకు వాడకాలు అత్యంత ప్రమాదకరంగా తయారవుతున్నాయి. ఇక దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగంలోని వైద్యసంస్థల పనితీరు అంతకంతకు దిగజారిపోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో వైద్యరంగంపై ప్రత్యేక దృష్టిపెట్టి కొన్నిచర్యలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో కొందరుసిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వ వైద్యరంగాన్ని ప్రజలకు దూరం చేస్తున్నదేమోననిపిస్తున్నది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని ఒకపక్క పాలక పెద్దలు పదేపదే ప్రకటిస్తుంటే మరొకపక్క క్షేత్రస్థాయిలో జరుగుతున్న సంఘటనలు ఆవేదన కలిగిస్తున్నాయి. శస్త్ర చికిత్స అనంతరం ఒక మహిళ కడుపులో దూదిని మరిచిన కొందరు వైద్యుల నిర్లక్ష్యానికి ఒక నిండుప్రాణం బలైంది. అలాగే మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో అదే తప్పో, పొరపాటో జరిగింది. బాధిత మహిళకు ప్రసవం చేసే సమయంలో వాడిన కాటన్ ప్యాడ్స్‌ను తొలగించకుండానే డిశ్చార్జ్ చేశారు. దీంతో భరించలేని కడుపు నొప్పితో ఆస్పత్రిపాలైన ఆ బాలింతను హుటాహుటిన ఆస్పత్రికి తరలించి కడుపునొప్పికి మూలమైన కాటన్ ప్యాడ్స్‌ను తొలగించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రభుత్వ వైద్యశాలల పట్ల నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తాయి. ఇక ప్రైవేట్ వైద్యరంగం ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. కార్పొరేట్ రంగం ప్రవేశించినప్పటినుంచి వైద్యం అనేది బీదాబిక్కి బడుగు వర్గాలకే కాదు మధ్యతరగతి వారికి కూడా అందని పండుగా తయారైంది. రోగిని, రోగాన్ని పరీక్షించి వైద్యం అందించేరోజులుపోయి రోగి జేబును చూసి వైద్యం అందించే దురదృష్టపు రోజులు దాపురించాయి. సొంత డబ్బులో లేక బ్యాంకుల నుంచి అప్పోసొప్పో చేసి నక్షత్రపు హోటళ్లస్థాయికి మించిన ఆస్పత్రిని నిర్మించడం ఆ తర్వాత ఆ పెట్టుబడిని వడ్డీతోసహా రాబట్టడం కోసం చేయరాని, చేయకూడని పనులు కూడా చేయడానికి కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు వెనుకాడడం లేదు. అందరూ అలానే వ్యవహరిస్తున్నారని చెప్పలేం కానీ అధికశాతం ఆ మార్గంలోనే పయనిస్తున్నారు. ఇది రోజురోజుకు పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహిస్తున్నది. ఇప్పటికైనా పాలకులు ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవసరమైన చర్యలు చేపట్టాలి.

జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుణ్ణి పొందినప్పుడు కలుగుతుంది.



ఎస్.రాధాకృష్ణన్

స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### రైతుకు దళారీ పోటు

రైతు పొలంలో విత్తు వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఆరుగాలం కష్టపడి తీరా పంట చేతికి వచ్చే సరికి దళారుల బెడద ఎక్కువ అవుతోంది. రైతు పంటను అమ్మడానికి వెళ్తే దళారులు అంతా కుమ్మక్కై పంటకు ధర లేకుండా చేస్తున్నారు. దీనితో రైతులుతీవ్రంగా నష్టపోతున్నారు. రైతు కుటుంబంలో ఉన్న అందరూ పంటమీద ఆధారపడి కష్టపడి పనిచేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధికలాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనేదళారీ వ్యవస్థను రద్దుచేసి రైతులు పండించిన పంటకు ప్రభుత్వమే మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలి.

-జాకీర్ మురవని, కర్నూల్

### సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. అదే 2003డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండు సంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్ కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈమధ్య రాజకీయ కారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైనవారికి పాతపెన్షన్ వర్తింప చేయాలని చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది సుప్రీంకోర్టు ఈ విషయంతెలిపినా తెలియనట్టు ప్రభుత్వం ఉంది. సంఘాలెన్నున్నా ఏదో తూతూ మంత్రంగా ఓ లేఖరాసి చేతులు దులుపుకుంటున్నారు. ఇది న్యాయపరమైన అంశం. ఇట్టి విషయాన్ని ఎవరికి చెప్పాలో తెలిసినా చేతకానితనం వెంటాడుతుంది. ఈ సమస్యకు పరిష్కారమెప్పుడు.

-సి.శేఖర్, పాలమూరు

### తప్పుతున్న అంచనాలు

ప్రపంచంలో ఏ దేశానికి లేని విధంగా మన దక్షిణాది రాష్ట్రాలకు ప్రకృతి ప్రసాదించిన పెద్దవరం రుతుపవనాలు. కానీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా వర్షం పడడంపై పూర్తిస్థాయి అంచనాలు వెలువరించడంలో మన శాస్త్రజ్ఞులు విఫలమవుతున్నారు. మనదేశంలో దశాబ్దకాలం క్రితం ఏర్పాటైన ప్రత్యేక మాన్సూన్ మిషన్ ప్రగతి అంతంత మాత్రంగా ఉంది. ఈ మిషన్ ద్వారా పరిశోధనలు మరింత వేగంగా విస్తృతం కావడానికి అవసరమైన నిధులు, విధులతో కూడిన కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### అభివృద్ధి అంటే ధరలు పెంచడమేనా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకు వచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తితగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి. అటువంటి సమయంలో అవసరమైననిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. పాలకులకు ఆర్థికశాస్త్రం తెలియదా! అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు. ప్రజలు పన్నులు కడుతున్నప్పుడు అడిగే హక్కు ఉంటుంది. కావున ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి అని సామాన్య మానవుడు కోరుకుంటున్నాడు. ఈసమస్యను తీర్చే బాధ్యత ప్రభుత్వానిదే.

-పి. సత్యనారాయణ, హైదరాబాద్

### దేశానికి సేవ చేయాలి

ఇటీవల కాలంలో మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తూ అక్కడే ఉంటున్నారు. మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్ర్య పోరాటయోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి దేశం కోసం తన ధన, మానప్రాణాలు పోగొట్టుకున్నారు. మరి నేడు విదేశాలకు వెళ్లి తెల్లదొరలకు సలామ్ చేస్తూ వారికి సేవ చేయడం మంచిదేనా? దేశ పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు చేయడం ఆపివేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### దీనావస్థలో యూనివర్సిటీలు

ఒకప్పుడు యూనివర్సిటీలు విద్యార్థులు, ప్రొఫెసర్స్‌లతో నిండిపోయి కళకళ లాడుతుండేవి. పరిశోధనలు చేసి గొప్ప గొప్ప మేధావులు పుట్టుకొచ్చేవారు. యూనివర్సిటీలు విద్యాబండాగారాలుగా వెలసిల్లేవి. పరిశీలనాత్మకమైన లోతైన పరిశోధనలు జరిగేవి. ఒకప్పుడు యూనివర్సిటీల్లో సీటు రావడమే గొప్ప అదృష్టంగా భావించేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి కనపడడం లేదు. విద్యార్థులు లేక యూనివర్సిటీలు వెలవెలబోతున్నాయి. ప్రొఫెసర్స్ లేక చాలా డిపార్ట్‌మెంట్స్ మూతపడబడి పరిశోధనలు కుంటుపడుతున్నాయి. ప్రభుత్వం మాత్రం యూనివర్సిటీలకు ఖాళీ అయిన వీసి, రెక్టార్‌పోస్టులను భర్తీ చేస్తోంది తప్ప ఖాళీ అయిన ప్రొఫెసర్స్ పోస్టులను భర్తీ చేయడం లేదు.

-దస్తగిరి, సోగనూర్, కర్నూల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అటవీ చట్టసవరణతో ఆదివాసీల కష్టాలు తీరేనా?

**చట్టసవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అటవీ, అటవీ భూములపై విస్తృత అధికారాలు లభించాయి. బిల్లులోని సెక్షన్ 3సి రాష్ట్రప్రభుత్వ, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఏ ప్రభుత్వ యంత్రాంగానికైనా సంస్థకైనా కేంద్ర ప్రభుత్వమే ఆదేశాలు ఇచ్చే విధంగా చట్టసవరణ బిల్లు కేంద్రానికి కట్టబెట్టింది. అటవీ చట్టం అమలులో మినహాయింపుల విధివిధానాలు రూపొందించడం, వాణిజ్య వనాల చెట్లపెంపకం, ప్రాజెక్టుల వల్ల నష్టపోయిన అడవులకు బదులు పరిహార అడవుల పెంపకం, అటవీ ఉత్పత్తుల వినియోగం, తదితర సంబంధించిన విధి విధానాల నిర్ణయాధికారాన్ని కేంద్ర ప్రభుత్వం వద్ద చట్టసవరణ కేంద్రీకృతం చేసింది. రాజ్యాంగంలోని 42వ సవరణను అనుసరించి ఏడవ నిబంధన కింద అడవులను ఉమ్మడి జాబితాలో చేర్చారు. వలస పాలన విధాన దృక్పథానికి భిన్నంగా ప్రజాస్వామీకరణ చెందిన అటవీ పాలనా విధానం దేశానికి కావాలి.**

బొల్లిముంత సాంబశివరావు

అటవీ (సంరక్షణ) చట్టం 1980కి చేసిన సవరణలను ఎటువంటి చర్చ లేకుండానే 20 నిమిషాల్లో పార్లమెంటు ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించడం చూస్తే, మోడీ ప్రభుత్వం చర్చకు ఎంతగా భయపడిందో అర్థమవుతుంది. అసలు సవరణలు ఎందుకు చేయాల్సివచ్చింది. సవరించిన చట్టం వలన ఎవరికి ప్రయోజనం కలుగుతుంది. అటవీ భూములను పరిరక్షించడానికి లేక అన్యాక్రాంతం చేయడానికా అన్న అంశాలను పరిశీలిస్తే చట్ట సవరణల ఉద్దేశం వెల్లడవుతుంది. దేశ మూలవాసులైన గిరిజనులు అటవీ, అటవీసంపదల మీద పూర్తి హక్కుల స్వతంత్ర జీవనం సాగించారు. ఎవరి అధికారాన్ని ఆమోదించలేదు. బ్రిటిష్ వలస పాలనలో కూడా చాలా కాలం ఆ హక్కును నిలబెట్టుకునే పోరాటాలు చేశారు. ఆదివాసీ ప్రజలను లొంగతీసుకునేందుకు వలస పాలకులు అనేక ప్రయత్నాలు చేశారు. దేశంలోని సంపదలతోపాటు అటవీ సంపదలను కొల్లగొట్టేందుకు ఆదివాసీ ప్రజలపై అణచివేత సాగించి, అడవులపై నియంత్రణ సాగించారు. 1805 నుంచి వారి దేశ అవసరాలకు పెద్దఎత్తున అటవీ కలపను తరలించుకుపోవటమే కాకుండా భారతదేశంలో నిర్మించే రైల్వేలైన్లకు కూడా విచ్చలవిడిగా అటవీ కలపను ఉపయోగించారు. అనేక నిరంకుశ చట్టాలు చేశారు. 1855లో భారత గవర్నర్‌గా ఉన్న డల్‌హౌసీ మొదటిసారిగా అటవీ విధానాన్ని ప్రకటించి, అటవీ సంపదలన్నీ ప్రభుత్వ ఆస్తిగా పేర్కొన్నాడు. 1864లో అటవీ ఇన్‌స్పెక్టర్ జనరల్ నియామకంతో ఆదివాసీలపైన బ్రిటిష్ ప్రభుత్వ పెత్తనం ప్రారంభమైంది. 1865 మొట్టమొదటి అటవీ చట్టం చేయడం ద్వారా అడవులను పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకునే అవకాశం వలస పాలకులకు ఏర్పడింది. 1878 అడవులపై గిరిజన గ్రామాలకు గల హక్కులపై ఆంక్షలు విధిస్తూ చట్టంలో మార్పులు చేయడం ద్వారా బ్రిటిష్ పాలకులు అధికారాన్ని విస్తృతపరుచుకున్నారు. 1994లో చేసిన అటవీ విధాన ప్రకటన బ్రిటిష్ ప్రభుత్వ పట్టును మరింత పెంచింది. ఈ అటవీ విధాన ప్రకటనలో అటవీ ప్రాంతాన్ని సామాజిక, ప్రైవేట్ అడవులతో సహాబలవంతంగా స్వాధీనం చేసుకునే అధికారం పొందింది. 1952, 1980లలో ప్రకటించిన అటవీ విధానాలు అడవుల వర్గీకరణతోపాటు గిరిజనులను అడవుల నుండి ఖాళీ చేయించేందుకు పూనుకున్నాయి. 2014లో ఎన్డీయే నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వం గత పాలకుల కన్నా దూకుడుగా పెట్టుబడిదారీ విధానాలు అమలు జరుపుతూ ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మటే కాకుండా అటవీ భూములను, సంపదలను దేశ, విదేశీ, కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలు అమలు జరుపుతూ అందుకు అనుగుణంగా అటవీ చట్టాలను సవరిస్తున్నది. అందులో భాగమే 1980 అటవీ చట్టసవరణ. అడవి అనే దానికి సరైన నిర్వచనం ఏ అటవీ చట్టంలోనూ పాలకులు పేర్కొనలేదు. 1996 నాటి గోదావర్మన్ తిరుమల్ పాడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు తీర్పులో సుప్రీంకోర్టు అడవిఅంటే ఏమిటనేది స్పష్టపరచటమే కాకుండా కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టపరిధిలో లేని అడవులను, అడవిగా గుర్తించాలని, అడవిగా కన్పిస్తే అది అడవి కాబట్టి దాన్ని రక్షణ పరిధిలోకి తీసుకోవాలని పేర్కొంది. 2021 అక్టోబరు రెండు పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ 1980 అటవీ సంరక్షణ చట్టంలో మార్పులు చేస్తూ ఒక ముసాయిదాను విడుదల చేసింది. దీనిపై 15రోజుల్లో అభిప్రాయాలను, వ్యాఖ్యలను పంపాలని కోరింది. దేశవ్యాప్తంగా దీనిపై చర్చించడానికి విధించిన కాలపరిధి చాలా తక్కువ. అయినా అనేక మంది బాధ్యతగల వ్యక్తులు, ప్రజాసంఘాలు తమ వ్యతిరేకతను విమర్శలను పంపటం జరిగింది. అభిప్రాయాలను అమలు పరిగణనలోకి తీసుకోకుండా మొదటి ముసాయిదాన్నే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఏదైనా ఒక బిల్లును పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ముందుగా పరిశీలిస్తుంది. కేంద్ర ప్రభుత్వం బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపకుండా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపింది.



ఈ కమిటీలో ప్రతిపక్ష సభ్యులు కొద్ది మందే ఉండటం వలన మెజారిటీ అభిప్రాయం బిల్లుకు అనుకూలంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ ఈ చర్య స్టాండింగ్ కమిటీని ఉద్దేశపూర్వకంగా విస్మరించడమే. భారతీయ అటవీ చట్టం 1927 కలప, ఇతర వనరులను నిర్వహించే లక్ష్యంతో రూపొందించబడింది. రాష్ట్ర ప్రభుత్వాలుతమ వద్ద ఉన్న ఏదైనా అటవీ భూమిని రిజర్వు చేయబడిన లేదా రక్షిత అడవులుగా తెలియచేయడానికి ఇది వర్తిస్తుంది. అటువంటి భూమి హక్కులు చట్టం నిబంధనలకు లోబడి ఉంటాయి. అటవీ సంరక్షణ చట్టం 1980 అటవీ నిర్మూలనను నిషేధించడానికి రూపొందించబడింది. ఈ రెండు చట్టాలు గిరిజనులను నియంత్రించే విధంగా ఉన్నా అడవి రక్షణ గురించి పేర్కొన్నాయి. కేంద్ర ప్రభుత్వ చట్టసవరణలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. 1980 అటవీ సంరక్షణ చట్టం సుప్రీంకోర్టు తీర్పుననుసరించి అడవులను వాటి యాజమాన్య వర్గీకరణతో సంబంధం లేకుండా అడవులుగా గుర్తించాలని చెప్పింది. అలా అడవిగా గుర్తించబడిన ఏ ప్రాంతమైనా రక్షణ నిబంధనలు వర్తిస్తాయి. కాని చట్టసవరణ బిల్లు క్లాజ్‌లో 1ఎ(1) ప్రకారం 1980 అక్టోబర్‌కు ముందు అడవి అని రికార్డు అయినప్పటికీ 1927 భారత అటవీ చట్టనిబంధనల ప్రకారం నోటిఫై కాని, ప్రకటించని అటవీ భూములను అదే విధంగా డిసెంబరు 1996నాటికి అటవీయేతర భూములుగా గుర్తించబడని అటవీ భూములను ఇక నుండి అటవీ భూములుగా గుర్తింపు ఉండదు. పై రెండు రకాల అటవీ భూములను అటవీ పరిరక్షణ చట్టం నిర్వచనం నుంచి తొలగించబడతాయి. ఇక ఆ ప్రాంతాలు అడవికాదుగనక అటవీ హక్కుల చట్టం వర్తించదు. ఇది సుప్రీంకోర్టు అడవి నిర్వచనాన్ని కుదించడమే. ఈ సవరణ వలన విస్తృత అటవీ ప్రాంతం అన్యాక్రాంతమవుతుంది. 1927 భారత అటవీ చట్టంలో జమీందారీ, ఎస్టేట్ ప్రాంతంలోని అడవులను నోటిఫై చేయలేదు. ఇవన్నీ ఎక్కువ భాగం పర్యావరణానికి పేరు పొందిన ఆరావళి పర్వతాలు. 2021 నాటి ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పరిశీలిస్తే భారతదేశం మొత్తం మీద 7,13,789 చదరపు కిలో మీటర్ల అటవీ భూమి విస్తీర్ణత నమోదు చేయబడగా అందులో లక్షా 79వేల కిలోమీటర్ల భూమి అటవీ ప్రాంతం వెలుపల ఉంది. దాని ఫలితంగా అడవులలో నివసించే ఆదివాసి, ఆదివాసియేతర ప్రజలు అటవీ భూములపై హక్కులను, జీవనోపాధిని కోల్పోతారు. సవరించిన చట్టం ద్వారా కొన్నిరకాల అటవీ భూములను చట్టం ద్వారా కల్పించబడిన రక్షణ నుండి మినహాయిస్తుంది. చట్టం కింద ఇప్పటివరకు రక్షించబడుతున్న భూములను వాణిజ్య దోపిడీకి ద్వారాలు తెరుస్తుంది. దేశంలో సగం అటవీ భూములు రక్షణ లేని పరిస్థితుల్లో ఉన్నాయి. చట్టంలోని నిబంధన పరిధిలోకి రాని అటవీభూమి, సవరణ తర్వాత చట్టం నుంచి తొలగిస్తుంది. రైలు ట్రాక్ లేదా పబ్లిక్ రోడ్డు 0.10హెక్టార్ల వరకు అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి 100 కిలోమీటర్ల పొడవున అటవీ భూమి కలిగి ఉంటాయి. భద్రతకు సంబంధించిన మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం 10 హెక్టార్ల అటవీ భూమి కేటాయించవచ్చు. సరిహద్దు ప్రాంతాల్లో వ్యూహాత్మక ప్రయోజనాల కోసం 100 కిలోమీటర్ల అటవీ భూమి వినియోగించడం అంటే భారతదేశంలోని మొత్తం ఈశాన్య ప్రాంతం, హిమాలయ ప్రాంతంలోని మెజారిటీ భూమికి సమానం. ఈ భూములన్నీ ఆచరణలో ప్రైవేట్ సంస్థ పరమవుతాయి. దీనివల్ల ఆ ప్రాంతాల్లోని గిరిజన ప్రజలు భూములు కోల్పోయి జీవనం చిన్నాభిన్నమవుతుంది. అటవీ చట్టాల అనుమతి నుండి సవరణలో మినహాయింపులు ఇవ్వడం వలన అటవీ భూమి అధిక భాగం అన్యాక్రాంతమవుతుంది. 1980 అటవీ సంరక్షణ చట్టానికి ముందే 40లక్షల 30వేల హెక్టార్లఅటవీ భూమి అన్యాక్రాంతమైతే చట్ట సవరణ మూలంగా ఏవిధంగాఅటవీ భూమి అన్యాక్రాంతమయ్యేది ఊహించగలం. చట్టసవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అటవీ, అటవీ భూములపై విస్తృత అధికారాలు లభించాయి. బిల్లులోని సెక్షన్ 3సి రాష్ట్రప్రభుత్వ, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఏ ప్రభుత్వ యంత్రాంగానికైనా సంస్థకైనా కేంద్ర ప్రభుత్వమే ఆదేశాలు ఇచ్చే విధంగా చట్టసవరణ బిల్లు కేంద్రానికి కట్టబెట్టింది. అటవీ చట్టం అమలులో మినహాయింపుల విధివిధానాలు రూపొందించడం, వాణిజ్య వనాల చెట్లపెంపకం, ప్రాజెక్టుల వల్ల నష్టపోయిన అడవులకు బదులు పరిహార అడవుల పెంపకం, అటవీ ఉత్పత్తుల వినియోగం, తదితర సంబంధించిన విధి విధానాల నిర్ణయాధికారాన్ని కేంద్ర ప్రభుత్వం వద్ద చట్టసవరణ కేంద్రీకృతం చేసింది. రాజ్యాంగంలోని 42వ సవరణను అనుసరించి ఏడవ నిబంధన కింద అడవులను ఉమ్మడి జాబితాలో చేర్చారు. వలస పాలన విధాన దృక్పథానికి భిన్నంగా ప్రజాస్వామీకరణ చెందిన అటవీ పాలనా విధానం దేశానికి కావాలి. ●

# లేఆఫ్‌లతో లైఫ్‌లో గందరగోళం

రావుశ్రీ

రెండువేల ఎనిమిది సంవత్సరంలో సంభవించిన ఆర్థిక మాంద్యం అనంతరం తిరిగి ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం గత మూడు సంవత్సరాల నుండి ప్రపంచ దేశాలను వెంటాడుతున్నది. 2019లో ప్రపంచ దేశాలను వణికించిన కరోనా వైరస్ దాడికి దాదాపు అన్ని దేశాలు ఆర్థికంగా చితికిపోయి, చిగురుటాకులా వణికిపోయాయి. అంతేకాకుండా భారీ ఎత్తున ప్రాణనష్టం కలిగింది. పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయి బతుకులు ఛిద్రం అయ్యాయి. వివిధ దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తీసుకున్న పలు నిర్ణయాలతో కుదుటపడుతున్న ప్రజల బతుకులు, వివిధ ఆర్థిక వ్యవస్థలు 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైన రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో తిరిగి ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఉగ్రరూపం సంతరించుకుంది. దీంతో ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక రంగాన్ని శాసిస్తున్న 'సేవారంగం సాఫ్ట్‌వేర్ రంగం'లో తీవ్ర ఒడిదుడుకుల్ని చవిచూస్తుంది. ముఖ్యంగా ప్రముఖ టెక్ కంపెనీలు ఇటీవల కాలంలో లే ఆఫ్‌లు ప్రకటిస్తూ లక్షల సంఖ్యలో ఉద్యోగాలు ఊడబెరుకుతున్నాయి. కేవలం గత మే నెలలో ఒక అమెరికాలోనే 80వేల ఉద్యోగాలు గాలిలో దీపం అయ్యాయి. ఈ 2023 సంవత్సరం ప్రారంభం నుంచి నేటి వరకూ సుమారు రెండు లక్షల ఉద్యోగాలు టెర్మినేట్ చేశారు. 2023 డిసెంబరు ముగింపు నాటికి మరో ఐదు లక్షల ఉద్యోగాలు హుష్‌కాకి కాబోతున్నట్లు ప్రపంచ ఆర్థిక సంస్థల నివేదికలు



చెబుతున్నాయి. కొవిడ్, రష్యా, ఉక్రెయిన్ కారణాలతో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సాఫ్ట్‌వేర్ రంగంలో లే ఆఫ్‌లకు మరొక ప్రధాన కారణం 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'(ఏ.ఐ) అని పులువురు నిపుణులు తెలియచేస్తున్నారు. రోబోట్స్, ఛాట్ జిపిటి, ఎ.ఐ వంటి వివిధ విప్లవాత్మక ఆవిష్కరణలతో పనుల్లో వేగవంతం, కచ్చితత్వం పెరిగి మనిషి ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతూ, బతుకులు భారంగా మారుతున్నాయి. ఇటువంటి సమయంలో సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వాలు నూతన కెరీర్ అవకాశాలపై దృష్టి పెట్టాలి. నూతన విద్యా విధానాలు ప్రవేశపెట్టాలి. మారు తున్న కాలానికి అనుగుణంగా కెరీర్ గైడెన్స్ అందిపుచ్చుకుని భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి. ముఖ్యంగా ప్రపంచ దేశాల మధ్య శాంతి, సహకారం అవసరం. అంతర్జాతీయంగా ఉన్న ఉగ్రవాదం, వివక్షతలు వంటి సమస్యలపై అన్ని దేశాలు సమిష్టిగా పోరాటం చేయాలి. శాంతి స్థాపనకు కృషి చేయాలి. శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని భవిష్యత్తు తీర్చిదిద్దుకోవడం ద్వారానే నిరుద్యోగం, ఆర్థికమాంద్యం, అధిక ధరలను, ద్రవ్యో ల్బణం వంటి దుష్పరిణామాల నుంచి బయట పడగలం. అంత ర్జాతీయ సంస్థలు నిష్పాక్షికంగా వాటి ఆశయాల సాధనకు పనిచేయాలి. అన్ని దేశాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి. అందరి అభివృద్ధితోనే మన అభివృద్ధి ముడిపడి ఉంది అని అందరూ గ్రహించాలి. ●

# రైతు సంక్షేమమే ప్రభుత్వ విధి!

మోటె చిరంజీవి

రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు సంక్షేమానికి పెద్ద పీట వేయాలన్నటువంటి సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సిఎం కెసిఆర్ రైతు బిడ్డగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చాడు. అందులో ప్రధానమైనవి రైతుబంధు, రైతుబీమా, పంటకు ముందు రైతుకు ఆసరా కల్పించే దిశగా ఇచ్చేదే రైతుబంధు. ప్రమాదవశాత్తు రైతు చనిపోతే కుటుం బం ఆగం కాకుండా ఉండడానికి ఇచ్చేదే రైతు బీమా. అయితే రైతుల కళ్లల్లో మరో ఆనందం కోసం రైతు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని అమలు చేస్తుంది. కేంద్రంతన సహాయసహకారాలు నిరాకరించినప్పటికీ రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. రూ.36వేల లోపు రుణాలలో ఇదివరకే మాఫీచేసి రూ.17వేల కోట్ల భారాన్ని ఎత్తు కున్నటువంటి ప్రభుత్వం ఇప్పుడు 29.61 లక్షల రైతుల కుటుం బాలకు లబ్ధి కలిగేలా లక్ష రూపాయల రుణాలను రద్దు చేయాలని నిర్ణయం తీసుకుని ఆ దిశగా మాఫీ చేస్తుంది. మరికొద్ది రోజుల్లో అది కూడా ముగుస్తుంది. ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలో బీడు వాడిన భూములు, సాగు చేయబడని భూములు ఉండేవి. నీళ్లు లేక, విద్యుత్ లేక పంటలు పండక రైతులు అరిగోశపడేటోళ్లు. స్వరాష్ట్రం సాధించుకున్నాక తెలంగాణ రాష్ట్రంలో రైతుల రూపు రేఖలు మారిపోయాయి. సాగు విస్తీర్ణం పెరిగింది. భూగర్భజలాల కోసం, వాటి పెరుగుదల కోసం అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది. చెరువులను మరమ్మత్తు చేసి, పూడికలు తీసి, నీటి నిల్వను పెంచడం జరిగింది. బీడుపడ్డ భూములన్నీ సస్యశ్యామల మయ్యాయి. పచ్చటి తివాచీ పరిచినట్టుగా యేడాదికి రెండు, మూడు పంటలు పండిస్తున్నారు. రైతులు వ్యవసాయం చేసే వాళ్లకు సహాయం చేయడం కోసం సాగు విస్తీర్ణం పెరగడానికి రాష్ట్రం ప్రభుత్వం చర్యలు, ప్రణాళికతోపాటు ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయాలు రైతును రాజు చేశాయి. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. గడచిన ఏడేళ్లలో ఏకంగా 117శాతం సాగు వృద్ధి జరిగింది. తెలంగాణలో 2014-15 సంవత్సరంలో 62.48 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కాగా 2020-21 ఆది 1.35 కోట్ల ఎకరాలకు పెరిగింది. అంటే గడిచిన ఏడేళ్లలో 72.52 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరగడం విశేషం. ప్రభుత్వం చేపట్టిన సాగు ప్రాజెక్టులు, చెరవులు పూడికకు మిషన్ కాకతీయ, నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి చెక్ డ్యాంల నిర్మాణం వంటి కార్యక్రమాలు పంటల సాగు విస్తీర్ణం పెరుగుదలకు దోహదం చేశాయి. సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఏకంగా రూ.1.61 లక్షల కోట్లు వెచ్చించింది. కాళేశ్వరం



ప్రాజెక్టు ద్వారా 18.25 లక్షల ఎకరాలు, సీతారామ ప్రాజెక్టు ద్వారా 3.87 లక్షల ఎకరాలు, దేవాదుల ప్రాజెక్టు ద్వారా 5.58 లక్షల ఎకరాలు, బీమాలిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2.03లక్షల ఎకరాలు, కల్వకుర్తి ప్రాజెక్టు ద్వారా 4.24 లక్షల ఎకరాలు, జవహర్ నెట్టెంపాడు ద్వారా రెండు లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయి. ఇవే కాకుండా పాలమూరు రంగారెడ్డి దేవాదుల ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇవి కూడా పూర్తయితే మరో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ. 5,349 కోట్లతో రాష్ట్రంలోని అనేక చెరవులను, కుంటలను ప్రభుత్వం బాగు చేసింది. ఫలితంగా గడిచిన కాలంలో 8.93 టిఎంసి నీటిని నిల్వ చేసి 15.05 లక్షల ఆయకట్టుకు నిరందించింది. రూ.3,850 కోట్లతో 1,200 చెక్ డ్యాం నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వం ఆలోచించింది. ఇందులో ఇప్పటికే 638 చెక్ డ్యామ్‌లో నిర్మాణం పూర్తయింది. 562 పనులు చివరి దశలో ఉన్నాయి. మైక్రో ఇరిగేషన్ కింద 120.35 లక్షల ఎకరాలు సాగు అవుతుంది. నీటి నిల్వలు పెంచి కాకతీయ పథ కంతో చెరువులను నింపి, అధిక నీటి నిల్వలకు వీలు కల్పించారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో మూలమూలకు నీటిని పారించారు. 24 గంటల ఉచిత కరెంటుతో రైతుల కష్టాలు తీర్చారు. రాత్రి పూట కరెంటు ఇచ్చి రైతుల ఆత్మహత్యలకు కారణమైన గత ప్రభుత్వాలకు గట్టి సమాధానమిచ్చారు సిఎం కెసిఆర్. రైతుబంధుతో సాగు పెట్టుబడికి సహాయం చేసి రైతుబీమాతో కుటుంబాలకు దీమా ఏర్పరిచారు. మేలైన విత్తనాలు అందించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఎరువులు సకాలంలో దండిగా సరఫరా అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేసినటువంటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం. రుణమాఫీ కోసం కేంద్రం అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన 45 రోజుల గడువులో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. కరెంటు కోతలు పెట్టి రైతన్నకు కంటిమీద కునుకు లేకుండా చేయాలని, సాగును కార్పొరేట్ పరం చేయాలని చూస్తున్నటువంటి పార్టీలు ఇప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు విశ్లేషకులు. ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రాజెక్టులు విస్తారమైన వర్షాలతోపాటు హరితహారం వంటి బృహత్తర కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం హరితవనంగా మారింది. తద్వారా తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమై భూగర్భ జలమట్టం 4.14 మీటర్లు పైకి పెరిగింది. రైతును రాజు చేయాలనే సంకల్పంతో ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి, దేశంలోనే రైతుల కష్టాలను తీర్చడానికి అనేక ప్రణాళికతో ముందుకు సాగుతుంది తెలంగాణ రాష్ట్రం. రైతులకు ఒక ఎకరానికి ఐదువేల చొప్పున వానాకాలం, ఎండాకాలం కలిపి రూ.పదివేలు రైతుబంధు, రైతులు అనివార్య కారణాల వల్ల చనిపోతే రూ.ఐదు లక్షలతో రైతుబీమా ఇస్తుంది. ఇదే కాకుండా 24 గంటల కరెంటు ఇస్తూ రైతు కష్టాలను తీర్చుతుంది. రైతులకు కావలసిన పనిముట్లు, పరికరాలు, ఎరువులను, విత్తనాలను, పామాయిల్ వంటి పలు రకాల మొక్కలను సబ్సిడీలో రాయితీలు కల్పిస్తూ రైతుకు అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తుంది. అందుకే దేశానికి రోల్‌మోడల్ తెలంగాణ రాష్ట్రం. ●

# విజయవాడ వార్త

## వలంటీర్ల ఎంపిక ఇంటర్వ్యూలు: వీఎంసి కమిషనర్

విజయవాడ కార్పొరేషన్, ఆగస్టు 31, ప్రభాతవార్త: విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 20వ దశ 136వ వార్డ్ వాలెంటీర్ల అభ్యర్థుల ఎంపికకై నేటి ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జోనల్ కమీషనర్ కార్యాలయం, సర్కిల్-1, ఒన్‌టౌన్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఆయా వార్డులకు సంబంధించిన అభ్యర్థులు తమకు కేటాయించిన కేంద్రంలో మైఖిక పరీక్షకు అన్ని సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన తెలిపారు. ఇతర వివరాల కోసం స్పెషల్ ఆఫీసర్ లేదా వార్డు సెక్రటేరియట్ స్పెషల్ సెల్, విజయవాడ నగరపాలక సంస్థ ఫోన్ నెం.8185933187ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## 'యువగళం'కు సంఘీభావంగా పాదయాత్ర

ఎ కొండూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 200 రోజులు దిగ్విజయం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మహాశక్తి మహిళలు, కార్యకర్తలు, మహాశక్తి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కంభంపాడు నుండి గొల్లమందల రోడ్డుపై గురువారం సాయంత్రం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవదత్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారాణి, మాజీ ఎంపిపిలు వాసం మునియ్య, చెరువు రాజేశ్వరరావు పార్టీ ప్రధాన



కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ వనపర్ల డేవిడ్‌రాజు, తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, సర్పంచ్‌లు చిట్టిబాబు, దాడి రామారావు పార్టీ శ్రేణులు బెజవాడ శంకర్, ఆదిశేషు, షేక్ కరీముల్లా, తిరువూరు నియోజకవర్గ టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ, రమేష్ దొరగారు, ఎం ఉషారాణి, పార్టీ నాయకుల కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు జాతీయ రహదారి-30పై కంభంపాడు నుండి మండల కేంద్రమైన ఎ కొండూరుకు హైవేపై పాదయాత్రకు అనుమతి లేదని నిలువరించడంతో వీరు కంభంపాడు నుండి గొల్లమందల రహదారి వైపు సంఘీభావ పాదయాత్ర నిర్వహించి, లోకేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## 'పర్యావరణానికి అనుకూలం'

విజయవాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త: పారదర్శకతను ప్రోత్సహించడం ద్వారా లక్ష్యంగా పర్యావరణ అనుకూల జెస్‌డబ్ల్యు పెయింట్స్ కంపెనీ భారతీయ వినియోగదారులకు పెయింట్స్ ఎంపిక చేసుకోవడంలో సరైన సమాచారంతో పాటు సాధికారత కల్పించాలనే నిబద్ధతతో ఆలియభట్ దిగ్గజ పాత్ర 'సవారియా' తిరిగి రావడానికి సాక్ష్యంగా నిలిచి, పిక్సా ఉత్పత్తి యొక్క ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తుందని అన్నారు.

## ముత్యాలమ్మకు బోనాలు

వీరులపాడు, ఆగస్టు 31, ప్రభాతవార్త: ఎన్నడూ లేని విధంగా ఆగష్టు నెల సైతం వర్షాలు లేకపోవడంతో మండలంలో కరువు ఛాయలు తొలగాలని మండల కేంద్రమైన జుజ్జూరు గ్రామంలో గురువారం ముత్యాలమ్మ తల్లికి ఊరంతా కలిసి బోనాలను మేళతాళాలు తప్పెట్లతో ఊరేగించి,



పార్టీలకు కులమతాలకు అతీతంగా గ్రామస్తులంతా కలిసి దేవి దేవతా విగ్రహాలకు నీరువారపోయడం చేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పాలు పొంగళ్లతో నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ కోటి, సొసైటీ అధ్యక్షులు పూల రాంబాబు, మాదల కోటయ్య పాల్గొన్నారు.

## బ్యాంకులో నగదు మాయం! అప్రైజర్ చేతివాటం!?

### విధులకు హాజరు కాకపోవటంతో పరిశీలనలో వెల్లడవుతున్న నిజాలు
### పోలీసులను అశ్రయించిన బ్యాంకు మేనేజరు

యద్లపాడు, అగస్టు 31, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా బ్యాంకులకు వచ్చేది రైతులు, సామన్య ప్రజలు అధికంగా ఉంటారు. పొలం పనులు ప్రారంభం అయ్యాయంటే త్వరితగతిన డబ్బులు సమకూర్చుకొని పంటల సాగుకు సమాయత్తం అవుతుంటారు. అయితే మండల కేం ద్రం యద్లపాడు గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంకులో కొంతమంది సామాన్య ఖాతాదారుల బంగారం తస్కరించిన వైనం వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే యూనియన్ బ్యాంకులో గత రెండు రోజుల నుండి బ్యాంకు రికార్డుల పరిశీలన జరుగుతుంది. అయితే పరిశీలనకు విచ్చేసిన అధికారులు బ్యాంకు మేనేజర్‌ను సంబంధిత బ్యాంకు అప్రైజర్‌ను పిలవల్సిందిగా కోరటమైందన్నారు. వెంటనే బ్యాంకు మేనేజర్ అప్రైజర్ కోసం ఫోన్ చేయటం జరిగిందని, అతని ఫోన్ స్విచ్ అఫ్ అవ్వటంతో బుధవారం మధ్యాహ్నం నుండి విధులకు హాజరు కాలేదన్న విషయం గుర్తించిన సంబంధిత బ్యాంకు మేనేజర్ వేంటనే బ్యాంకులో ఉన్న సీసీ పుటేజ్‌ను పరిశీలించిగా మధ్యాహ్నం భోజనానికి వెళ్లే ముందు అప్రైజర్ తన డస్కు వద్ద అరోజు ఉదయం వచ్చిన బంగారాన్ని జేబులో వేసుకొని వెళ్లిపోవటం జరిగిన విషయాన్ని గుర్తించి వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందివ్వగా వారు వెంటనే అడిట్ నిర్వహించుతున్న బృందాన్ని పూర్తిస్థాయిలో బంగారంకు సంబంధించిన వివరాలు పరిశీలించాలని అదేశించిన పిదప వారు పరిశీలన ప్రారంభించారన్నారు. అయితే బ్యాంకులో అప్రైజర్ విధులు నిర్వహించుతున్న వ్యక్తి నిడమానూరు హరీష్ తండ్రి నిడమానూరు వెంకటరంగం(తండ్రి స్టేట్ బా ్యంకులో అప్రైజర్‌గా ఉన్నారు) ఇతను గత 9సంవత్సరాల నుండి బ్యాంకులో అప్రైజర్‌గా విధులు నిర్వహించుతున్నాడని బ్యాంకు మేనేజర్ తెలిపారు. అయితే బుధవారం నుండి అతను కనిపించటం లేదని తెలిపారు. బుదవారం బ్యాంకు కు ఖాతాదారులు మధ్య ఉండి ఖాతాదారులు తీసుకువచ్చిన బంగారం నాణ్యత పరిశీలించే అప్రైజర్ ఖాతాదారులు తెచ్చిన బంగారం ఎంచక్కా జేబులో పెట్టుకుని పుడాయించాడు. 7గురు ఖాతాదారులకు సంబంధించి 304గ్రాముల బంగారం బ్యాంకులో జమచేయవలసి ఉండగా అది జమకాలేదు. బ్యాంకులో 1886మంది బంగారం ఖాతాదారులు ఉన్నారని వారి సంబంధించిన బంగారాన్ని ఖాతాలవారీగా అడిట్ బృందం పరిశీలన ప్రారంభించింది. ఇందులో ఇప్పటి వరకు 500ల ఖాతాలను పరిశీలించగా అందులో 35ఖాతాలకు సంబంధించిన బంగారం నకిలీ బంగారంగా గుర్తించారు. దాని విలువ సుమారు 40లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అప్రైజర్ సంబందిత బార్య ఖాతాద్వారా నకిలీ బంగారం పెట్టినట్లు ప్రధమంగా గుర్తించారు. ఇంకా మిగిలిన ఖాతాల వివరాలను పరిశీలిస్తున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో అడిట్ నిర్వహించి ఏమేరకు బ్యాంకును మోసగించారో తెలుసుకుని పోలీసులకు పూర్తి సమాచారం అందజేస్తామని తెలుపుతున్నారు. ఐతే బా ్యంకులో కుదవ పెట్టిన ఖాతాదారులు తమ బంగారం ఉందాలేదా అన్న సందేహంతో బా ్యంకుకు క్యూ కడుతున్నారు. ఇప్పటి వరకు జరిగిన పరిశీలనలో మాత్రం ఖాతాదారులు కొంతమందికి మాత్రమే అన్యాయం జరిగినట్లు తెలుస్తుంది. మిగిలినది పరిశీలనలో మాత్రం వెలుగు చూడవల్సి ఉంది. ఖాతాదారులు అందోళన చెందవల్సిన అవసరం లేదని నిర్వాహకులు తెలుపుతున్నారు.



గురువారం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో 'ఆంధ్రప్రదేశ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్'కు జ్యోతివెలిగించి ప్రారంభించిన ఏపి ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి (మంగళగిరి-ప్రభాతవార్త)

## విజయవాడ బస్టాండ్‌లో డ్రగ్స్ స్వాధీనం

### -బెజవాడకు సంబంధం లేదన్న పోలీసు అధికారులు!

విజయవాడ క్రైం, ఆగస్టు 31, ప్రభాతవార్త: సాధారణ తనిఖీల్లో భాగంగా కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి లోని పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో తూర్పుగోదావరి జిల్లా, రాజవోలు, అభ్యుదయ కాలనీకి చెందిన నడింపల్లి అభిషేక్ వర్మ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించి అతని వద్ద నుండి 3.42 గ్రాముల కవర్‌లో ఉన్నఎండిఎంఎ డ్రగ్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అభిషేక్ వర్మ 2020లో బిటెక్ వరకు చదువుకొన్నాడు. చదువుకొనే సమయంలో గంజాయి తాగే అలవాటు అయ్యింది. గత ఆరు నెలలుగా అతను తన స్నేహితులతో కలిసి గంజాయి, ఎండిఎంఎ డ్రగ్‌ను త్రాగుతున్నాడు. సదరు గంజాయిని రాజమండ్రి చుట్టు పక్కల ప్రాంతాల్లో గంజాయి అమ్మే వ్యక్తుల వద్ద నుండి కొనుగోలు చేసి తాగేవాడు. గత కొంతకాలంగా తన చిన్న నాటి మిత్రుడు ఎండిఎంఎ డ్రగ్‌ను విక్రయిస్తున్నట్లు తెలుసుకొని, అతని వద్ద కొనుగోలు చేసేవాడు. ఆ డ్రగ్‌ను అతను బెంగుళూర్‌లో అతనికి తెలిసిన వ్యక్తి నుండి కొనుగోలు చేసి రాజమండ్రిలో వీళ్ళకు ఇచ్చేవాడు. అతను కూడ రాజమండ్రిలో నివసించేవాడు. అతను ఎండిఎంఎ డ్రగ్ తీసుకురాడానికి బెంగుళూరు వెళ్ళి వస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో సదరు అభిషేక్ వర్మ తనకి తన స్నేహితులు త్రాగడినికి ఎండిఎంఎ డ్రగ్ లేకపోవడంతో దానిని కొనుగోలు చేయాలని ఈ నెల 27న తన చిన్ననాటి స్నేహితుడుకి ఫోన్ చేసి ఎండిఎంఎ డ్రగ్ కావాలని అడిగ్గా, అతను బెంగుళూరులో ఉన్నానని, బెంగుళూరు వస్తే ఇస్తానని చెప్పాడు. అదే రోజు రాజమండ్రి నుండి బస్సులో బయలుదేరి బెంగుళూరు చేరుకొని అక్కడ తన చిన్ననాడి స్నేహితునికి రూ.10వేలు ఇచ్చి సుమారు 3.42 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్‌ను కొనుగోలు చేసి తిరిగి రాజమండ్రికి తీసుకెళ్ళే క్రమంలో విజయవాడ బస్టాండ్‌లో పోలీసు వారిని చూసి పారిపోతుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. ఈ డ్రగ్స్‌కు విజయవాడకు ఏ విధమైన సంబంధం లేదని, ఇది కేవలం రాజమండ్రికి చెందిన వ్యక్తి డ్రగ్స్ కోసం బెంగుళూరు వెళ్ళి అక్కడ కొనుగోలు చేసి తిరిగి విజయవాడ మీదుగా రాజమండ్రి వెళ్ళుతున్న సమయంలో విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చినది పూర్తి అవాస్తమని ఈ కేసులో అదుపులోకి తీసుకున్న నిందితుడు గాని, అతను కొన్న ప్రదేశం కాని, తీసుకువెళ్తున్న ప్రదేశం గాని విజయవాడకు ఎటువంటి సంబంధం లేదని, ఈ డ్రగ్ కేసులో నగరానికి ఎటువంటి సంబంధం లేదని విజయవాడ పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

## 'వర్షాభావ పంటలను కాపాడుకోండి'

వీరులపాడు, ఆగస్టు 31, ప్రభాతవార్త: సరైన సస్యరక్షణతో వర్షాభావ పంటలను కాపాడుకోవచ్చని.. ఎన్‌టిఆర్ జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ నాగమణిమ్మ అన్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతమైన నందిగామ నియోజకవర్గంలోని వీరులపాడు మండలంలో వ్యవసాయ అధికారులతో కలసి పర్యటించారు. ఆ క్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రత్తి మొక్కజొన్న పంటల సాగు అధికంగా ఉందని వర్షాలు లేక నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు మేర పంటలను రక్షించుకోవచ్చని ఆమె అన్నారు. మండలంలోని బోడవాడ, తాటిగుమ్మి, జుజ్జూరు, చెన్నారావుపాలెం గ్రామాల్లో పర్యటించి ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదవ్వడంతో ప్రతి మొక్కజొన్న పంటల్లో పెరుగుదల తగ్గి పైరు ఎండిపోవడం జరిగినదన్నారు.



ప్రతి పంటలలో ముఖ్యంగా తామర పురుగు, నల్లి పురుగు, తెల్లదోమ, పచ్చ దోమ ఉధృతి ఎక్కువగా ఉండడంతో మొక్కలు పెలుసుగా మారడం జరుగుతుందని రైతులకు తెలిపారు. ఎక్కడైతే నల్ల రేగడి భూముల్లో మొక్కజొన్న పంటకు 13.0-45 ఒక శాతం వారం రోజుల వ్యవధిలో సుమారు మూడు నుంచి నాలుగుసార్లు పిచికారి చేసుకోవడం వల్ల పైరును కాపాడడం జరుగుతుంది. అలాగే ప్రతిపంటలో రసం పీల్చు పురుగుల నుండి పంటను వేప సంబంధిత ఉత్పత్తులను ఉపయోగించి కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు. ప్రత్తి పంటలో గులాబి రంగు పురుగును గుర్తించి, నివారణకు 0.2శాతం ప్రోఫినోపాస్ లేదా క్లోరిపైరిపాస్ 0.25శాతం మరియు ఇమిడ 0.2 శాతం పిచికారి చేసుకోవాల్సినదిగా సిఫార్సు చేశారు. అలాగే పత్తిపంటలో లింగాకర్షణ బుట్టలు ఎకరాకు నాలుగు నుండి ఆరు పెట్టి పురుగుల ఉధృతి తెలుసుకొని పై మందులను మార్చి మార్చి పిచికారి చేయాల్సినదిగా సిఫార్సు చేశారు. తేలికపాటి నేలలో నీటి నిల్వతో పంట అవశేషాలను నేలలో కుళ్ళించి వాటినే ఎరువులుగా ఉపయోగించడం వల్ల మంచి ఫలితాలు సాదించవచ్చన్నారు. కార్యక్రమంలో పరిశోధనా స్థానం మరియు కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు ప్రధాన శాస్త్రవేత్తలైన పి.మధువాణి, ఎస్.కృష్ణంరాజు, నందిగామ ఎడిఎఐకె శ్రీనివాసరావు, వీరులపాడు ఏవో బి.జోగేంద్రప్రసాద్ మరియు విఎఎల్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'రక్షాబంధన్' వేడుక

ఎ కొండూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త: ఎ కొండూరు మండలం రాఖీ పండుగ (రక్షాబంధన్)ను గురువారం ఆనందోత్సాహాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అనేక గ్రామాల్లో అన్నా తమ్ముడు, అక్కా చెల్లెళ్లకు చేతులకు రాఖీలు కట్టి తమ అనుబంధాలను అనురాగాలను చాటుకున్నారు. ఈ ఏడాది రాఖీలకు అంతగా డిమాండ్ కనిపించలేదు. వ్యాపారులు మాత్రం టెంట్లు వేసి రాఖీల విక్రయాలను కొనసాగించారు.

## తండా గ్రామాల్లో దోమల నివారణ చర్యలు

ఎ కొండూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త: ఎ కొండూరు మండలం కేశాతండా గ్రామ ఎస్టీ పంచాయతీ సర్పంచ్ జరబల జమలమ్మ, పెద్దబాబు కేశా, గ్యామా తండా గ్రామాల్లో దోమల నివారణకు మలాథిన్



మందును ఫాగింగ్ (పొగయంత్రం ద్వారా) జరిపారు. దోమలు ఎక్కువ కావడంతో ఈ దోమల వల్ల టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు, అంటువ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది సలహా మేరకు దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ జమలమ్మ, పెద్దబాబు తెలిపారు. ఎఎన్ఎం ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## 'ఇసుజు సరికొత్త ఆవిష్కరణ'

విజయవాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త: సరికొత్త డి మాక్స్ ఎస్ క్యాబ్ జెడ్ వేరియంట్‌ను ఇసుజు మోటార్స్ ఇండియా విడుదల చేసింది. వాణిజ్య విభాగంలో స్మార్టెస్ట్‌గా కనిపించే క్రూ-క్యాబ్ పికప్‌తో సాధారణతకు మించి భద్రత, ప్రయాణీకుల వాహన సౌకర్యాల కలయికతో స్మార్ట్ లుక్స్‌తో ప్రత్యేకంగా తీర్చిదిద్దినట్లు తెలిపింది. టాప్ ఎండ్ వేరియంట్ జోడింపుతో బాటు, అన్ని వ్యాపారపరమైన, వృత్తిపరమైన అవసరాల కోసం ఇసుజు ఇండియా మరింత సమగ్రమైన వైవిధ్యమైన శ్రేణిని అందిస్తోందని తెలిపారు.

## గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో ఐసియు యూనిట్

గుంటూరు క్రైమ్, ఆగస్టు 31, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.40లక్షలతో అధునాతనమైన వెంటిలేటర్ ఐసియును అభివృద్ధి చేస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఆస్పత్రిలోని స్టెప్ డౌన్ ఐసియు ను రూ.40లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ్మహనరెడ్డి పేద రోగుల ప్రాణాలను కాపాడేందుకు వెంటిలేటర్ ఐసియు ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో పనులు చేపట్టామని అన్నారు. అత్యవసర విభాగానికి అనుబంధంగా ఈ ఐసియును నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు. వెంటిలేటర్ పై ఉన్న రోగులకు ప్రైవేట్ ఆస్పత్రిలో రూ.50వేల నుంచి రూ.1లక్ష వరకు ఖర్చవుతుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ప్రోత్సాహంతో పేద రోగుల కోసం ఐసియును ఏర్పాటుచేస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆస్పత్రిలో కనీస



సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన అన్నారు. వెంటిలేటర్ కోసం రోగుల సహాయకులు పరుగులు పెట్టే పరిస్థితి ఇక నుంచి కనిపించదని ఆయన అన్నారు. కొత్తగా నిర్మిస్తున్న ఐసియు లో ప్రతి బెడ్‌కు వెంటిలేటర్ ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ఈ ఆస ్పత్రి అభివృద్ధి కోసం రూ.5కోట్లు కేటాయించారని అందులో రూ.40లక్షలు ఐసియు కోసం ఖరు ్చ పెడుతున్నామని ఆయన తెలిపారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి సెప్టెంబర్ మాసానికి అందుబాటులో ఉంచుతామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డక్టార్ సతీష్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డి.ఎస్.ఎస్.శ్రీనివాసప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, సమీనా బేగం పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలు అవసరం

### -ఏపి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి

మంగళగిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌కు నూతన ఆవిష్కరణలు ఎంతగానో అవసరమని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార ్య హేమచంద్రారెడ్డి అన్నారు. నూతన ఆవిష్కరణలు యువత చేపడితే నిధులు త్వరగా సమకూరుతాయన్నారు. నేటి విద్యార్థులు చదువుకొని ఉద్యోగాల్లో చేరడమే కాకుండా పరిశ్రమలను స్థాపించి పలువురికి ఉద్యోగాలను కల్పించాలని సూచించారు. ఆగస్టు 31 నూతన ఆవిష్కరణల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్ కు ముఖ్యఅతిధిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు అన్ని యూనివర్సిటీలకు నూతన ఆవిష్కరణల వారోత్సవాలు చేయాలని ఆదేశాలను పంపినట్లు తెలిపారు. కెఎల్‌యు లో ఉన్న ఏసిఐసి, కెఎల్ టిప్ ఫౌండేషన్లు నూతన ఆవిష్కర్తలను బాగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు నూతన ఆవిష్కరణల పట్ల అవగాహన కల్పించడం కోసం ఆవిష్కరణ నిపుణులను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. యువత నూతన ఆవిష్కరణలు చేపట్టడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుందన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 18విశ్వవిద్యాలయాల్లో బోధనా పద్ధతులను సమూలంగా మార్పులు తీసుకురావడం ద్వారా నూతన విద్యావిధానానికి స్వాగతం పలకడంతో పాటు విద్యార్థులకు తరగతి గదుల్లో చదువుతోపాటు సమాజంలో అనుభవం ద్వారా నేర్చుకునే విద్యా విధానాన్ని తెస్తామన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఏపిని దేశంలోనే అత్యుత్తమ స్థానంలో నిలబెడతామని ధీమా వ్యక్తంచేశారు. గతంలో 6నెలలు ఇంటెన్షిప్ ను వర్చువల్ ఇంటెన్షిప్‌గా మార్పులు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు తరగతి గది బయట అనేక విషయాలను నేర్పడానికి గాను జిల్లా ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషిచేస్తున్నామన్నారు. నైతిక విలువలను కూడా విద్యలో ఒక భాగంగా చేరు ్చతామని అన్నారు. కెఎల్ వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ మాట్లాడుతూ విద్యార్థులు తొలుత చిన్న తరహా పరిశ్రమల పైన అవగాహన పెంచుకోవాలన్నారు. వర్సిటీ వైస్ చాన ్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కే.సుబ్బారావు, ఎంహెచ్ ఎస్‌డీన్ డాక్టర్ ఎం కిషోర్‌బాబు, ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.శరత్, ఏసిఐసి సిఈఓ వి.రమణ్‌కాంత్, కెఎల్ టీప్ సిఈఓ అలోక్ గోవిల్, మేనేజర్లు బాబు హరికృష్ణ, టి.మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలి

**రేపల్లె, ఆగస్టు 31, ప్రభాతవార్త :**
స్థానిక పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసేందుకు గురువారం బాపట్ల ఎస్పీ వకూల్‌జిందాలు రేపల్లెకు వచ్చారు. ఈ సందర భంగా రేపల్లె డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి ఉచిత కార్పొరేట్ వైద్యం అందించారు. ఈ సదర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లోవున్న కేసులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి, రౌడి షీటర్లు, సస్పెక్టులు, పాత నేరస్తులు ఏవరు ఉన్నారని ఆరా తీశారు. వారి కదలికలపై నిఘా ఉంచాలని తెలియచేశారు. గ్రామ సచివాలయ మహిళా పోలీసులు అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. వార్డు పరిధిలోని సమాచారం ఎప్పటికప్పుడు పోలీస్‌స్టేషన్ యస్‌హెచ్‌ఒకు అందించాలన్నారు. విలేకర్లు పట్టణంలో సిసి కెమెరాలు పనిచేయటం లేదని అడుగగా స్పందించిన ఎస్పీ సిసి కెమెరాలు అంత ప్రాముఖ్యత కాదన్నారు. ఆ మాటతో విలేకర్లు, పోలీసులు ఆశ్చర్యపోయారు. డిఎస్పీ మురళీకృష్ణ పట్టణంలో 44 సిసి కెమెరాలు ఉన్నాయని వాటిని రిపేరు చేయిస్తున్నామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ విచారణ దశలో ఉన్న కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వృత్తినైపుణ్యాన్ని జోడించి వేగవంతంగా దర్యాప్తు చేయాలన్నారు. నేరాలను కట్టడి చేయటంలో సిసి కెమెరాల పాత్ర కీలకమని ఆయన తెలపారు. పట్టణంలో ఎక్కువ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని వాటిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఇటీవల రేపల్లె రేల్వే స్టేషన్‌లో జరిగిన హత్యాచార కేసును వేగవంతంగా దర్యాప్తు చేయించి నేరస్తులకు సంవత్సర కాలంలోనే 20 సంవత స్రాలు జైలుశిక్ష పడేలా చర్యలు తీసుకున్న ఎస్పీని స్థానిక మహిళా సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ యం.నజీర్‌బేగ్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ వసంతవీరరాఘయ్య, సిసి హరికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటిరి గెలవలేక పొత్తులకోసం వెంపర్లాడుతున్న చంద్రబాబు

**రేపల్లె, ఆగస్టు 31, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వాన్ని, పార్టీని ఎదుర్కొనలేక తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇతర పార్టీల పొత్తుకోసం వెంపర్లాడుతున్నారని రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం నియోజక వర్గంలోని పెనుమట్ల పూడిలో గడప



గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు చిత్తూరుజిల్లా కుప్పంలో 40వేల దొంగ ఓట్లు చేర్చుకొని ఇప్పటివరకు గెలుపొందారని వైసిపి నాయకులు, ప్రభుత్వాధికారులు దొంగ ఓట్లు తొలగించటంతో దొంగే దొంగ అన్నట్లుగా రాదాంతం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి బంగపాటు తప్పదన్నారు. ఓ ప్రక్క చంద్రబాబునాయుడు, మరో ప్రక్క తనయుడు నారా లోకేష్, మరో ప్రక్క వారి దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌లు ప్రజలకు ఎన్ని మాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వారిచెప్పే మాటలు అబద్దాలని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నగరం ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య, నిజాపట్నం జెడ్పిటిసి నర్రా సుబ్బయ్య, నాయకులుపెద్దపల్లి జాన్‌హోను, షేక్.సుభాని, ఆదిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎజెండాలోని అంశాలు ఏకగ్రీవం

**రేపల్లె, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులను వాటి ఖర్చుల విషయమై మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిందని మున్సిపల్ వైస్‌చైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎజెండాలో 38 అంశాలు పొందుపరచగా వాటిని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం మొదట విడత టైడ్ మరియు అన్‌టైడ్ గ్రాంట్ నిధుల క్రింద పురపాలక సంఘంకు 1కోటి 51లక్ష 69వేల 553లు విడుదల చేశారన్నారు. వీటిలో టైడ్ గ్రాంట్ క్రింద 91,1730లు, అన్‌టైడ్ గ్రాంట్ క్రింద రూ.60,67,823లు విడుదల చేయటం జరిగిందన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆదేశాలతో సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు



రూ.44,59,848లు ఆ మొత్తం నుండి రూ.33,56,834లు యస్‌బియంకు, పురపాలక సంఘం వాటా క్రింద జమ చేయటం జరుగుతుందన తెలియచేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లందరూ ఎజెండాను రికార్డు చేయవల్సిందిగా చైర్‌పర్సన్ కట్టామంగాకు సూచించారు. తొలుత వైస్‌చైర్మన్ టికెవి గుప్తా మాట్లాడుతూ ఇటీవల విప్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలో చంద్రయాన్3ని చంద్రమండలంలో ప్రవేశపెట్టినందుకు శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# అక్రమ ఇసుక దందాను ఆపివేయాలి

**రేపల్లె, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



మండలంలోని పెనుమూడిలో అక్రమ ఇసుక మైనింగ్ జేపి గ్రూప్‌సంస్థ ప్రతినిధులు సుప్రీంకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా పెనుమూడి కృష్ణానదిలో అక్రమమైన ఇసుక దందాకు పాల్పడుతూ బోట్లు ద్వారా కార్మికులు ఇసుక తోడుకొని వస్తే ట్రాక్టర్‌లో లోడు చేసుకొని వెళ్తున్నారని నదిలోకి వెళ్లి ఇసుక తీసుకొచ్చి లోడుచేసిన కార్మికులకు రూ.800లు ఇచ్చి ఒడ్డుపై కూర్చొన్న జేపి ప్రతినిధులు ట్రాక్టర్ ఇసుకకు రూ.2200లు వసూలు చేస్తున్నారని ఈ విషయంపై జైగౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షులు బొర్రా శ్రీనివాసరావు ఖండించారు. గురువారం మండలంలోని పెనుమూడి కృష్ణానది ఒడ్డున ఇసుక త్రవ్వకొని వెళ్తున్న వారిని అడ్డుకొని అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్‌వారు భారతదేశానికి వచ్చి సంపదను ఏవిధంగా తరలించుకుపోయారో అదే రీతిలో నేడు జేపి ప్రతినిధులు తీర ప్రాంతంలోవున్న ఇసుకను త్రవ్వకుంటూ ఇక్కడున్న పేదల పొట్టకొట్టి కోట్లు గడిస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్న స్థానిక అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడాన్ని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మైనింగ్ ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.

# నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్రంలో సాహసయాత్రగా నిలిచిపోతుంది

**మంగళగిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర సాహసయాత్రగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పేర్కొన్నారు.యువగళం పాదయాత్ర 200రోజులు పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి నియోజకవర్గంలో పెద్దఎత్తున సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. మంగళగిరి మండలం నవులూరు గ్రామం నుంచి యర్రబాలెం రామాలయం సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు.నవులూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి పాదయాత్రను ప్రారంభించారు.



డప్పువాయిద్యాలు,తీన్మార్ దరువులు మధ్య పాదయాత్ర కొనసాగింది.మిగిలిన పాదయాత్ర కూడా విజయవంతంగా కొనసాగాలని యర్రబాలెం శ్రీభద్రావతి సమేత భావ రుషి ఆలయం,రామాలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రకు పోలీసులు,ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించినప్పటికీ వాటిన్నంటినీ అధిగమిస్తూ నారా లోకేష్ ముందుకు సాగినట్లు తెలిపారు.200రోజులుగా సాగుతున్న యువగళం పాదయాత్ర 77అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2710కిమీ పూర్తి చేసుకున్నట్లు చెప్పారు.జన ప్రభంజనాన్ని తలపిస్తూ,రాష్ట్ర భవిష్యత్తుకోసం ప్రజా నీరాజనాలతో సాగుతున్న యువగళం పాదయాత్రలో జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం తప్పదన్నారు.ఈ సంఘీభావ పాదయాత్రలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు,మహిళలు,పార్టీశ్రేణులు,అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# యువగళం మహాపాదయాత్రకు మద్దతుగా తెనాలిలో సంఘీభావ పాదయాత్ర

## మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, ఆగస్టు 31, ప్రభాత వార్త :** సుప్రీం కోర్టు తీర్పును సైతం తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఇసుక దోపిడి చేస్తూ అది ఇసుక కాదు బుసక అని బుకాయించే నాయకుడే లోకల్ అని అది బుసక అని వైకుంఠపురం దేవస్థానంలో ప్రమాణం చేసే దమ్ము నీకుందా లోకల్ అంటూ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే తీరును దుయ్యబట్టారు. యువగళం పాదయాత్ర 200రోజులు పూర్తి చేసుకుని 2,700కిలో మీటర్లు చేరుకున్న సందర్భంగా లోకేష్ తలపెట్టిన యువగళం మహాపాదయాత్రకు మద్దతుగా తెనాలిలో గురువారం సంఘీభావ పాదయాత్రను నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బుర్రిపాలెం రోడ్డులోని యడ్లపాటి వెంకట్రావు సెంటర్ నుండి మార్కెట్ సెంటర్ వరకు గాంధీచౌక్ మీదుగా కొనసాగిన పాదయాత్రలో వందలాది మంది తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని యువగళం పాదయాత్రకు తమ సంఘీభావాన్ని తెలిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో ఈ పాదయాత్రనుద్దేశించి ఆలపాటి సుధర్ఘ ఉపన్యాసం చేశారు. యువగళం మహాపాదయాత్ర లక్ష్యాన్ని వివరించారు. నారా లోకేష్ పాదయాత్రను అడుగు కూడా పెట్టనివ్వమని బింకాలు పలికిన నాయకులకు వారి పందాలోనే లోకేష్‌బాబు జారీ చేసిన హెచ్చరికలను వివరించారు. సక్రమంగా పాదయాత్ర జరుపుకోనిస్తే సరే లేదంటే దండయాత్రే అన్న లోకేష్ మాటలను ఉదహరిస్తూ ఆలపాటి ప్రసంగాన్ని కొనసాగించారు. నాడు జగన్మోహనరెడ్డి పాదయాత్ర వలే పోటీ యాత్రలు కాకుండా ఒక సంకల్పంతో మహాపాదయాత్రలో లోకేష్ తన నాయకత్వ పటిమను చాటుతున్నారని అన్నారు. ప్రజాభిమానం కోల్పోతున్న వైసిపి నాయకులు బింకాలు పలుకుతున్నారని ఎద్దేవ చేశారు. మోసపూరిత వాగ్దానాలు చేసి వాటిని నెరవేర్చే విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్న పాలకుల తీరును, అమ్మఒడి పథకం, రైతులను మోసం చేస్తున్న తీరును వివరించారు. రాష్ట్రంలో 30లక్షల మందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చామని చెప్పుకుంటూ ఆ వంకన గల్లీ నుండి కోటాను కోట్ల రూపాయలు దోచేశారని అందులో మన లోకల్ తక్కువేమి కాదన్నారు. రాజధాని విషయంలో మాట్లాడలేని లోకల్ రాజధాని పోయినా పర్వాలేదనుకునే లోకల్ తనకు తానే తన స్వప్రయోజనాలకే వెంపార్లాడుతున్నాడని స్థానిక ఎమ్మెల్యే నుద్దేశించి అన్నారు. ఇటీవల రాజాకు తెనాలిలో సీటు లేదు, మీ ఓట్లు కూడా నాకే వేయమంటూ తెలుగుదేశం నాయకుల వద్ద ఈ లోకల్ నాయకుడు కొత్త ప్రచారం మొదలు పెట్టాడని ఎద్దేవ చేశారు. మీ నాయకులు ఏమయ్యారు, వారంతా దూరమయ్యారా నీ సంగతి తెలిసిందా వాళ్ళకి మా పార్టీ జోలికి వస్తున్నావంటూ ఆలపాటి ఘాటైన విమర్శలు చేశారు. కోర్టు ఉత్తర్వులను అధిగమించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ అది బుసక అని చెప్పడం లోకల్‌కే చెల్లిందన్నారు. అదే విషయాన్ని వైకుంఠపురం దేవాలయంలో చెప్పి ప్రమాణం చేయగలవా నీకు ఆ దమ్ముందా అంటూ ఆలపాటి సవాలు



విసిరారు. ఉచిత మంచినీటి పథకం అని చెప్పి రూ.7వేలు వసూళ్ళు చేస్తున్నారని ఈ నాలుగేళ్ళ కాలంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, ఇంటి పన్నులు, షాపుల పన్నులు, 15శాతం పెంచారని, గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో ఈ విధానం ఉందా అంటూ ప్రశ్నించారు. చెత్తకు కూడా పన్ను వసూళ్ళు చేస్తున్న చెత్త ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. అక్రమ, అరాచక పాలన చేస్తూ సామాజిక మార్పు తెచ్చామని వీరు చెప్పే మాట 27కార్పొరేషన్లు ఉన్న రాష్ట్రంలో 57కార్పొరేషన్లు ఏర్పాటు చేశామంటారు ఒక్క కార్పొరేషన్ కూడా నిధులు మంజూరు చేసిన పరిస్థితి లేదన్నారు. దశల వారీగా మద్యపాన నిషేదమని చెప్పి ఆ మద్యంపై వచ్చే ఆదాయం కోసం రూ.35వేల కోట్లకు తాకట్టుపెట్టి పేదవాడి ఆరోగ్యంపై దెబ్బకొట్టిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అన్నారు. పోలవరం విషయంలో ప్రజలను మోసం చేశారని త్వరలోనే ప్రజలు ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమంటూ హెచ్చరించారు. లోకల్ శివన్న అంశాన్ని ప్రస్తావిస్తూ 280కోట్లతో మంగళగిరి దాకా రోడ్డును విస్తరిస్తామంటూ డప్పాలు పలికిన లోకల్ ఆ రోడ్డులో ఒక కంకరు రాయి కూడా వేయలేదన్నారు. శిలాఫలకాలు పెట్టి ట్యాంక్ బండ్ అంటూ ఆ విగ్రహాలను, కాల్వల్లో నీటిని చూసుకుని బ్రతకండి అన్నట్లుగా లోకల్ పాలన ఉందన్నారు. దోచుకున్నది, దాచుకున్నది తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడ దోచుకున్నారో, ఎక్కడ దాచుకున్నారో అక్కడే బయటకు తీయడం జరుగుతుందని ఆలపాటి అన్నారు. యువగళం, జనగళం పాదయాత్ర ద్వారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా 400రోజులు ఎన్ని వేల కిలో మీటర్లు తిరగగలిగితే అన్ని వేల కిలో మీటర్లు పాదయాత్ర చేస్తారని లోకేష్ యువగళానికి లభిస్తున్న ఆదరణ అసామాన్యమన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖుద్దూస్, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, జొన్నాదుల మహేష్, కొల్లిపర మండల పార్టీ నాయకులు వంగా సాంబిరెడ్డి, కోటిరెడ్డి, శాఖమూరి చిన్నా, తెనాలి మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటరు సవరణలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

## తహశీల్దార్ నాంచారయ్య

**కొల్లిపర,అగష్టు 31 ప్రభాతవార్త:** ఓటరు సవరణలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తహశీల్దార్ నాంచారయ్య సిబ్బందిని హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని తూములూరు, కొల్లిపర చివలూరు గ్రామాల్లో ఓటరు జాబితా సర్వేను ఆయన పరిశీలించారు.సర్వే నిర్వహణపై ఆరా



తీసారు.బూత్‌లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్ళి ఓటరు వివరాలను పరిశీలిసున్నదీ లేనిది పలువురు ఓటర్లను కలుసుకుని సిబ్బంది పనితీరుపై ఆరాతీసారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీనివాసరావు,విఆర్‌ఓలు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించి ఒక వ్యక్తిపై దాడి

**కొల్లిపర,అగష్టు 31 ప్రభాతవార్త:** కులంపేరుతో దూషించటమే కాకుండా ఒక వ్యక్తిపై దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని దంతలూరులో చోటు చేసుకుంది.పోలీసుల కధనం ప్రకారం దంతలూరు గ్రామానికి చెందిన దర్శి ఏలియా పొలంలో నీళ్ళు పెడుతుండగా అదే గ్రామానికి చెందిన పెదిశెట్టి గంగయ్య..నేను పొలానికి నీళ్ళు పెట్టుకున్న తీర్వాతే నీళ్ళు పెట్టుకోవాలని కులంపేరుతో ధూషించటమే కాకుండా కొట్టి గాయపర్చి అతనిపై దాడి చేసారు.దీంతో ఏలియా పోలీస్‌స్టేషనులో పిర్యాదు చేయగా ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆలయ భూములను అన్యాక్రాంతానికి గురికాకుండా చూడాలి

**పొన్నూరు,అగష్టు 31 ప్రభాతవార్త:** శ్రీసుందరవల్లి రాజ్యలక్ష్మీ సమేత శ్రీసాక్షి భావన్నారాయణ స్వామి వారి దేవస్థానం భూములు ఆటోనగర్,షాపింగ్ కాంప్లెక్స్ పేరుతో కొందరు అన్యాక్రాంతం చేయటానికి చూస్తున్నారని పొన్నూరు పట్టణ భారతీయ జనతాపార్టీ అద్యక్షులు మొగలిపువ్వు సాంబశివరావు ఆరోపించారు. పొన్నూరు పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ భూముల్ని అన్యాక్రాంతం గురికాకుండా చూడాలని.. ఇప్పటికీ ఎన్నో



ఎకరాల భూమి ఇలా బయటకు ఇవ్వటం సరిగిందని..వాటికి తగిన సొమ్ము కూడా దేవస్థానానికి రాలేదన్నారు.దేవస్థానం భూములను అన్యాక్రాంతం చేయవద్దన్నారు.అనంతరం దేవదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ డిప్యూటి కమీషనర్ తెనాలి చంద్రకుమార్‌కు అర్జి నేవేదించటం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపీ జిల్లా కార్యదర్శి కనపాల శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి తనీరు శివరామకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గోవాడ వెంకటకృష్ణారావు,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి తోటా జనార్ధనరావు,పొన్నూరు పట్టణ కార్యదర్శి సురస్వామిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 2న ఏపి ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ 3వ స్నాతకోత్సవం

## --ముఖ్యఅతిధిగా తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళసై

**మంగళగిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త :** అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో కొనసాగుతున్న ఏపి ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం 3వ స్నాతకోత్సవానికి సిద్ధమైంది.ఈనెల 2వ తేదిన ఉదయం 11గంటలకు స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏరాప్టట్లు చేసింది.తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ ముఖ్యఅతిధిగా హాజరవుతున్నారు.ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ప్రెసిడెంట్,మాజీ డిఎస్టీ సెక్రటరీ డాక్టర్ అశుతోష శర్మ గౌరవాతిధిగా హాజరవుతున్నారు.నానో టెక్నాలజీ రంగంలో విశేషమైన సేవలు అందించిన డాక్టర్ అశుతోష శర్మకు యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేయనుంది.2017లో ప్రారంభమైన ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ అనతికాలంలోనే అంతర్జాతీయంగా విశేషమైన గుర్తింపు పొందింది.జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులను దక్కించుకుంది.బోధన,పరిశోధనల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తూ ఐఐటిలతో పోటీ పడుతోంది.

**--883మంది విద్యార్థులకు డిగ్రీలు** ....3వ స్నాతకోత్సవం సందర్భంగా శనివారం 883మంది విద్యార్థులకు ఇంజినీరింగ్ డిగ్రీలు,మెడల్స్ ప్రదానం చేయనున్నారు.తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా వీటి ప్రధానం జరగనుంది.ఉత్తమ ప్రతిభ కనబరిచిన 17మంది విద్యార్థులకు బంగారు పతకాలు,ఆరుగురికి సిల్వర్ మెడల్స్,ఇద్దరికి బ్రాంజ్ మెడల్స్ ప్రచారం చేయనున్నారు.ఈ సందర్భంగా మరో 13పిహెచ్ విద్యార్థులకు డిగ్రీలు అందజేయనున్నారు.ఉదయం 11గంటలకు ప్రారంభం కానున్న స్నాతకోత్సవ కార్యక్రమం మధ్యాహ్నం 1.30గంటలకు ముగియనుంది.కార్యక్రమంలో యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ టి.ఆర్ పారివేందర్,ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్,వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా,జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులు పాల్గొంటున్నారు.

# జాతీయ అధ్యక్షుడిగా పెనుగొండ...రాష్ట్ర సాహితీ లోకానికే గర్వకారణం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షునిగా ప్రముఖ సాహితీవేత్త పెనుగొండ లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికకావడం ఆంధ్రప్రదేశ్ సాహితీ లోకానికే గర్వకారణమని అరసం ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో పాల్గొన్న పలువురు సాహితీవేత్తలు,కవులు,వివిధ రంగాల ప్రముఖులు కొనియాడారు.పెనుగొండకు జరిగిన అభినందన సభకు ఏపి అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ అభ్యుదయ రచయితల సంఘంలో 1972నుంచి కార్యకర్త స్థాయి నుంచి జాతీయ అధ్యక్షుడి స్థాయికి ఎదగడం చాలా గొప్ప విషయం అన్నారు.ప్రముఖ కవి విమర్శకుడు పాపినేని శివశంకర్ మాట్లాడుతూ దాదాపు 5దశాబ్దాలుగా అరసం మే తాసుగా,తానే అరసంగా జీవించిన గొప్ప మనిషి పెనుగొండ అని గుంటూరు ప్రగతిశీల,సంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచారన్నారు.సమావేశంలో జన చైతన్య వేదిక అధ్యక్షుడు లక్ష్మారెడ్డి,ప్రముఖ కవి రావి రంగారావు,కోసూరి వెంకట సుబ్బయ్య,విరసం రుక్మిణి,విశ్లేషకులు గూడవల్లి నాగేశ్వరరావు,హనుమంతరెడ్డి,ఎన్.అరవింద,సిహెచ్ సుశీల తదితరులు పాల్గొని పెనుగొండను ఘనంగా సత్కరించారు.

# కొలకలూరులో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, ఆగస్టు 31, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రజాప్రతినిధి క్షేత్రస్థాయికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ఏ విధంగా అవలవుతున్నాయి, ప్రజలకు అందుతున్న సంక్షేమం తీరు పరిశీలించే విధంగా ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తెనాలి నియోజకవర్గంలో మండలంలోని కొలకలూరు గ్రామంలో ఎమ్మెల్యే శివకుమార్ గురువారం 8వ రోజుగా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆయన వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి కోడూరి స్వప్నరమేష్, ఎంపిటిసి 1 దోసపాటి నాగదేవిక, ఎంపిటిసి 2 కాళిశెట్టి ఫణికుమార్, ఎంపిటిసి చక్కా సీతమ్మ తదితర వైసిపి నాయకులు గ్రామ కార్యదర్శులు



వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరు తెన్నులను ఎమ్మెల్యే శివకుమార్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎంతో దూరదృష్టితో ప్రజలందరికి సంక్షేమ ఫలాలు వారి ఖాతాల్లో నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో, శాసన సభ్యుడిగా తెనాలి నియోజవర్గానికి సేవలు అందించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటుగా గత ప్రభుత్వం చేసిన అప్పులను సైతం ప్రకృతి భీభత్సాలను సైతం తట్టుకుని ప్రజలకు మేలు చేసే విధంగా దూరదృష్టితో ముఖ్యమంత్రి సంక్షేమానికి పెద్ద పీఠ వేశారని శివకుమార్ ఈ సందర్భంగా కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెల్త్ హాస్పటల్ సౌజన్యంతో హమాలీలకు వైద్య సేవలు

**తెనాలి, ఆగస్టు 31, ప్రభాత వార్త :** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని హమాలీలకు హెల్త్ హాస్పటల్ సౌజన్యంతో గురువారం వైద్య సేవలను అందించారు. ఈ హెల్త్ క్యాంపునకు మార్కెట్ యార్డులోని లైసెన్సు ఉన్న హమాలీలతో పాటుగా రాష్ట్ర గిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలోని గిడ్డంగుల్లో పని చేప హమాలీలు, నిమ్మకాయల వర్తకులు వారి హమామలీలు, మార్కెట్ యార్డు సిబ్బంది



150మందికిపైగా వైద్య సేవలు పొందారు. బిపి, షుగర్ పరీక్షలతో పాటుగా కంటి పరీక్షలు నిర్వహించి రిపోర్టులను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శశికుమార్ వైద్య సేవలు అందించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ అవుతు సీతానగేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వంపుగళ్ళ కృష్ణ, సునీల్, కార్యదర్శి జె.వెంకటసుబ్బారావు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దస్తావేజు లేఖరుల పొట్టకొట్టేలా ప్రభుత్వ చర్యలు

**మంగళగిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త :** దశాబ్దాలుగా దస్తావేజు లేఖనంతో ఉపాది పొందుతున్న వేలాది మంది దస్తావేజు లేఖరుల పొట్టకొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని మంగళగిరి నియోజకవర్గ సిపిఎం నాయకులు జె.వి.రాఘవులు అన్నారు.దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్ రెండోరోజులో భాగంగా దస్తావేజు లేఖర్ల సంఘానికి మద్దతు తెలియజేశారు.రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు ప్రభుత్వం నూతనంగా ప్రైమ్ 2.0వర్షన్ ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు.సిపిఐ నియోజకవర్గ



కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ నూతన విధానం వలన దస్తావేజు లేఖరుల వ్యవస్థ కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు.ఆధార్ ఓటిపి సంఖ్యల ఆధారంగా జరిగే లావాదేవీల వలన నిరక్షరాస్యులు ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు.కార్డు ప్రైమ్ విదానం,అమలు జరిగితే తమ బ్రతుకులు దుర్భరమవుతాయని,తమకు ఆత్మహత్యలే శరణ్యమంటూ దస్తావేజు లేఖరులు ఆవేదన వ్యక్తంచేశారు.కార్యక్రమంలో స ర్వగం తిరుపతిరావు,ఉయ్యూరు భవాని,తొలేటి ప్రవీణ్‌కుమార్,మక్కెన ప్రకాష్,షేక్ మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.

# రాయల శ్రీనివాసరావుకు ప్రతిభా పురస్కారం



**నరసరావుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** పట్టణ ప్రముఖులు, వాగ్దేవి విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం సాయంత్రం స్థానిక టౌన్‌హాల్లో జరిగిన కార్యక్రమంలో రాయల శ్రీనివాసరావుకు ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రతిభా పురస్కార అవార్డు గ్రహీత రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వాగ్దేవి విద్యాసంస్థలు, కెవితా అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా విద్యా సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. తమ సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారం అందజేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రాయల శ్రీనివాసరావు తెలియజేశారు. తన అభివృద్ధికి, ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యేందుకు సహకారం అందించిన సంస్థ డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలను రాయల శ్రీనివాసరావు తెలియజేశారు.

# గంధం నాగరాజు సాహితీ పురస్కారాలు



**నరసరావుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** గంధం నాగరాజు సాహితీ పురస్కారాలు – 2023 కార్యక్రమం పట్టణంలోని మైమాన్ మకాన్ నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చరిత్రకారుడు షేక్.నజీర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గంధం యాజ్ఞవల్క్యశర్మ, ఆచార్య కాకాని సుధాకర్, మెర్సీమార్గరేట్, వసుధారాణి హాజరయ్యారు. ప్రముఖ నటులు, మైమాన్ వ్యవస్థాపకులు ఎస్ఎం బాషా సభకు అధ్యక్షత వహించారు. రచయిత్రి వెల్చూరి సుజాత, యువకవి సిద్ధార్థ, రచయిత జి.వెంకటనారాయణ సాహితీ పురస్కారాలను అందుకున్నారు. కార్యక్రమంలో ఎం.డి.ఎస్.సర్దార్ బాషా, పెద్ది రాంబాబు, ఎస్.నారాయణ, హర్షద్‌ఆలీ, షేక్.బాజీమస్తాన్, విజయ్‌కుమార్, బి.చంద్రకళ, హేమ, శేఖర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యార్థులకు బంగారు పతకాలు



**నరసరావుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో బంగారు పతకాలు అందుకున్నారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం తెలియజేశారు. యూనివర్శిటీ వార్షికోత్సవంలో వైస్ ఛాన్సలర్ పి.రాజశేఖర్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందుకోవడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. బిఎస్సీలో అత్యధిక మార్కులు సాధించిన జాజం రమ్యకృష్ణ గోల్డ్‌మెడల్ సాధించారు. అదే విధంగా బికాంలో అత్యధిక మార్కులు సాధించిన దోగిపర్తి సాయికళ్యాణి గోల్డ్‌మెడల్‌ను సాధించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు డైరెక్టర్ నాసరయ్య, అధ్యాపకులు అభినందించారు.

# మదర్‌థెరిస్సా హాస్పటల్ నందు వైద్యసేవలలో రాయితీ



**నరసరావుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మదర్‌థెరిస్సా హాస్పటల్‌లో వైద్యసేవలు, వైద్య పరీక్షలకు సంబంధించి భారీ రాయితీలను అందిస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ తెలియజేశారు. గురువారం ఆయన వైద్యశాలలో విలేకర్లతో మాట్లాడారు. నరసరావుపేట పట్టణ, పరిసర ప్రాంత వాసులతో పాటు పల్నాడు జిల్లా ప్రజలకు పది రోజుల పాటు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ఆగస్టు 26వతేదీ నుండి సెప్టెంబర్ 5వ తేదీ వరకు మదర్‌థెరిస్సా జయంతిని, వర్థంతిని పురస్కరించుకొని ఈ వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. వివిధ వైద్య విభాగాలలో నిపుణులైన, అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్య పరీక్షలు, సేవలు అందిస్తున్నామన్నారు. రూ.2లకే మాస్టర్ హెల్త్ చెకప్ చేస్తున్నామన్నారు. కార్డియాలజీ, సిబిపి, ఎల్‌ఎఫ్‌టి, ఇసిజి, ఆర్‌బిఎస్, చెస్ట్ ఎక్స్‌రే, 2డి ఎకో, ఆర్‌ఎఫ్‌టి తదితర వైద్య పరీక్షలు అందిస్తామన్నారు. అదే విధంగా బిపి, షుగర్ పేషెంట్లకు ఉచిత కన్సల్టేషన్ హెల్త్ కార్డు ఇస్తున్నామన్నారు. తమ వైద్యశాలలో కాకతీయ హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ సహకారంతో రూ.80 వేలకే మోకాళ్ళ చిప్పల మార్పిడి, శస్త్ర చికిత్స సేవలు అందిస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ తెలియజేశారు.

## జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

**నరసరావుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ అన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సెప్టెంబర్ 2న పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జరుగుతాయన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్‌తో పాటు మిఠాయిలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పట్టణంలోని మల్లమ్మసెంటర్, పల్నాడు బస్టాండ్, పెద్దచెరువు, బరంపేట, సత్తెనపల్లిరోడ్డు, కోట సెంటర్, గుంటూరు రోడ్డు మీదుగా పార్టీ కార్యాలయం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ విజ్ఞప్తి చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# జగనన్న పాలవెల్లువతో అద్భుత ఫలితాలు

### అర్హులైన కౌలు రైతులకు జాబ్‌కార్డులు అందించాలి - జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్



**కారంపూడి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** పాడి రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పాలవెల్లువ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, దీంతో జగనన్న పాలవెల్లువకు అద్భుత పలితాలు వస్తున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామంలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన జగనన్న పాల వెల్లువ ప్రతి పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పరిశ్రమ ఏర్పాటు చేసుకున్న ప్రతి ఒక్కరికీ బ్యాంకు నుంచి రుణాలు అందిస్తున్నామన్నారు. కౌలు రైతులకు కార్డులు అందించి బ్యాంకు నుంచి ప్రతియేటా రూ. 13500 రైతు భరోసా కింద అందిస్తున్నామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు కారణంగా రైతులు కంది పంటను సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, ప్రతి రైతు కూడా కంది పంటపై దృష్టి పెట్టాలన్నారు. రైతులకు ఉచితంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా కంది విత్తనాలను అందిస్తున్నామన్నారు. తక్కువ పెట్టుబడితో రైతులు అధిక దిగుబడి పొందవచ్చన్నారు. గ్రామ సర్పంచ్ మారాసు శ్రీనివాసరావు జగనన్న పాల వెల్లువకు సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఈ సందర్భంగా ఆయన్ను సన్మానించారు. ఎక్కువ పాలు అందిస్తున్న గ్రామానికి చెందిన అల్లు సరస్వతి అనే మహిళను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పశువైద్యాధికారి పద్మావతి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ కసిన్యానాయక్, ఏపీఎం శివకుమార్, ఏపీవో ఏడుకొండలు పాల్గొనగా, ఒప్పిచర్ల గ్రామ సచివాలయంలో రైతులను విచారించారు. గ్రామానికి 361 మంది రైతులు ఉండగా, 61 మంది రైతులకు మాత్రమే పీఎం కిసాన్ యోజన పథకం వరిస్తుందని, మిగిలిన రైతులు వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసుకోవాలని, అలా నమోదు చేసుకోని కారణంగా పీఎం కిసాన్ పథకం వర్తించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, వీఆర్వోలు రామారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత హక్కు కప్పించేందుకే రీసర్వే

### జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్



**కారంపూడి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రైతుల భూములకు శాశ్వత హక్కు కల్పించేందుకే రీసర్వే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో రీసర్వపై సమీక్షను నిర్వహించారు. అనంతరం జేసీ విలేకరులతో మాట్లాడుతూ రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. కారంపూడి మండలంలో వీరలక్ష్మీపురం పూర్తి చేశామని, పేటసన్నిగండ్ల, కారంపూడి, ఒప్పిచర్ల గ్రామాల్లో రీసర్వే జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 113 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసినట్లు చెప్పారు. కారంపూడి, దుర్గి, సత్తెనపల్లి మండలాల్లో రీసర్వేను పూర్తిస్థాయిలో చేస్తున్నామని తెలిపారు. జనవరి 30వ తేదీ నాటికి జిల్లా వ్యాప్తంగా రీసర్వే కార్యక్రమం పూర్తవుతుందన్నారు. గ్రామాల్లో రైతులు రెవెన్యూ అధికారులకు సహకరించాలన్నారు. రైతులు గ్రామాల్లో అందుబాటులో ఉండి సర్వేను పూర్తి చేసుకోవాలని తెలిపారు. జగనన్న పాలవెల్లువ జిల్లాలో 273 గ్రామాల్లో ప్రారంభించినట్లు చెప్పారు. ప్రతిరోజూ 13 వేల లీటర్ల పాలు రైతుల నుంచి సేకరిస్తున్నామన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసం రూ. 1.60 లక్షల దాకా 7 శాతం వడ్డీతో రుణాలు అందిస్తున్నామన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, వీఆర్వోలు పాల్గొన్నారు.

# రంగారావుకు నివాళులర్పించిన వెంకట్రామిరెడ్డి

**మాచర్ల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని 20వ వార్డుకు చెందిన రంగారావు అనే హోంగార్డు గురువారం గుండె నొప్పితో మరణించారు. ఈయన దుర్గి పోలీస్‌స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వచ్చారు. ఒంట్లో నలతగా ఉందంటూ కూలబడ్డారు. కుటుంబసభ్యులు పట్టణంలోని వైద్యశాలకు తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు మరణించినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పట్టణంలోని రంగారావు గృహానికి చేరుకొని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. రంగారావు కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.

### యువగళం పాదయాత్రకు సంఘీభావంగా

# నరసరావుపేటలో పాదయాత్ర



**నరసరావుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా నరసరావుపేటలో సంఘీభావ పాదయాత్రను నిర్వహించారు. గురువారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావుతో పాటు వివిధ విభాగాల నాయకులు ర్యాలీలో ముందు భాగాన నిలిచి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. పల్నాడురోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి వారు మాట్లాడారు. సంఘీభావయాత్రలో భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. గుంటూరురోడ్డు, మల్లమ్మసెంటర్, శివునిబొమ్మ సెంటర్, గడియారస్తంభం సెంటర్, పల్నాడు బస్టాండ్, పాలకేంద్రం మీదుగా ర్యాలీ జరిగింది. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడారు. నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో సాహసయాత్రగా నిలిచిపోతుందన్నారు. యువ నాయకులు లోకేష్ 200 రోజులు పాదయాత్ర నిర్వహించారని తెలిపారు. డప్పువాయిద్యాలు, తీన్‌మాన్ డప్పుల నడుమ పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగింది. అదే విధంగా మల్లమ్మసెంటర్‌లో వినాయకస్వామి గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగిందన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు పోలీసులు, ప్రభుత్వం, అధికారపార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని అధిగమించి లోకేష్ ముందుకు సాగారన్నారు. యువగళం పాదయాత్ర 77 అసెంబ్లీ నియోజకవర్గాలలో 2710 కిలో మీటర్లు పూర్తి చేసుకుందన్నారు. జన ప్రభంజనంతో, రెట్టింపు ఉత్సాహంతో పాదయాత్ర సాగుతుందన్నారు. చదువుకునే పిల్లలు ఎంత మంది ఉంటే అంతమందికి ఏడాదికి రూ.15 వేలు తల్లుల ఖాతాలలో టిడిపి ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. 18-59 సంవత్సరాలు ఉన్న మహిళలకు నెలకు రూ.1500లు టిడిపి ప్రభుత్వం అందజేస్తుందని డాక్టర్ అరవింద్‌బాబు ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కడియాల రమేష్, కొట్టా కిరణ్, కుమ్మెత కోటిరెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, షరీఫ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాలలో వెలుగు నింపుతున్న వైకాపా

**దాచేపల్లి, ఆగష్టు 31, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామ గ్రామానికి అభివృద్ధి జరుగుతుందని, రాష్ట్రంలో మత్స్యకార కుటుంబాల జీవనోపాధి మెరుగుపరచి వారి జీవితాలలో వెలుగు నింపే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. గురువారం పొందుగుల రేపు పులిచింతల రిజర్వాయర్ వద్ద కృష్ణ జలాశయంలో మత్యకారుల జీవనోపాధి మెరుగుపరచే దిశగటా మత్స్య సంపద యోజనమిషన్ ఫింగర్లింగ్స్ పథకం ద్వారా 16.85 లక్షల చేప పిల్లలను కృష్ణ జలాశయాల్లో విడుదల చేసి అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నడూ మత్స్యశాఖలో లేని అభివృద్ధి మరియు పథకాలు మా ప్రభుత్వంలో ఉన్నాయని పేర్కొన్నారు. మత్స్య కారుల కుటుంబాలను ఆదుకునేందుకు సియం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దేశవ్యాప్తంగా చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం ,వినియోగంలో చివరి స్థానంలో ఉందని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వినియోగం పెంచే దిశగా మరియు నాణ్యమైన చేపలను ప్రజలకు అందాలని ఫిష్ ఆంధ్ర పథకం ద్వారా చేపల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 50సంవత్సరాలు దాటిన మత్స్యకార కుటుంబాలకు పెన్షన్, ఇచ్చుట, హార్బర్లు ఏర్పాటుచయుట జలాశయాల్లో లైసెన్స్ ఇచ్చుట, ఆక్వాకల్చర్ చేసే రైతులకు లైసెన్స్ ఇచ్చే లాంటి పథకాలు ఉన్నాయని ఈ కార్యాక్రమంలో పేర్కొన్నారు. ఈ కార్యాక్రమానిక జిల్లా కలెక్టర ఆదేవాల మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారి పర్యవేక్షణలో కమిటి ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కమిటిలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.సంజీవరావు అధ్యక్షతన జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి, కలెక్టర్ తరుపున పరిశీలకుడుగా టి.వి.ఏ.శ్రీనివాసరావు, మత్స్యశాఖ సహయ పర్యవేక్షకులు మాచర్ల కాటూరి శివరామకృష్ణ, మత్స్య సహాయకుడు దాచేపల్లి మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి కృష్ణకుమారి, కటకం జయశ్రీబ్రహ్మనాయుడు, కొమ్మినేని నారాయనమ్మ, కోట కృష్ణమండల కన్వీనర్, పొందుగుల సర్పంచ్ తంగా సైదాబిబుదేషా, వైస్ ప్రెసిడెంట్ షేక్ జారీనా ఇమామ్వల్లి, బండి రాజేశ్వరి ఆకువీడివెంకటరెడ ఇడ, గుర్రం సంపూర్ణసైదయ్య, తండా అబ్దుల సత్తార్, తేలు శ్రీణివాసరావు, తదితరులు పాల్గోన్నారు.



# ఆక్రమణలో ఉన్న భూమి ప్రభుత్వం స్వాధీనం



**నూజెండ్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల రెవిన్యూ సర్వే నంబరు 150లో 20.76 సెంట్లు అభినేటి కుంట భూమిని ఆక్రమణలో ఉన్న వాళ్ళని తొలగించి గ్రామానికి ఉపయోగపడే విధంగా చెరువును ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. నూజెండ్ల మండలం సర్వేయరు చండీరాణి వారి సిబ్బంది సర్వే చేసి చుట్టూ హద్దురాళ్ళను ఫిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజెండ్ల మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, గొల్లపాలెం ఎంపిటిసి జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉప్పలపాడు సర్పంచ్ కట్టెంపూడి ఆదిలక్ష్మి, ఎంపిటిసి ధూపాటి వెంకటమ్మ, గ్రామ నాయకులు పార్టీ అధ్యక్షులు ముఖముల రామకృష్ణారెడ్డి సచివాలయం కన్వీనర్ జీనేపల్లి నాగరాజు సీనియర్ సింగం శ్రీనివాస్‌రెడ్డి, మొక్కమల్ల కొండారెడ్డి, గొంగటి శ్రీనివాస్‌రెడ్డి, సంఘం లింగారెడ్డి, లక్కిరెడ్డి వెంకటరెడ్డి, ఈపినగండ్ల లింగయ్య, మొక్కమల్ల శ్రీనివాస్‌రెడ్డి, లక్కిరెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆక్రమణలు తొలగించినందుకు ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో సంక్షేమాభివృద్ధి



**ఈపూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మరాజుపల్లి, ఇనిమెళ్ల గ్రామాల్లో గ్రామ సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ సెంటర్లు, కమ్యూనిటి హాలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా నర్సరావుపేట ఎంపి కృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు హాజరై ప్రారంభించారు. అలాగే ఈపూరు మండల పరిషత్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం , అభివృద్ధి ఏపీలో సీఎం జగన్ నేతృత్వంలో జరుగుతుందన్నారు. ప్రజారోగ్యం కోసం హెల్త్‌సెంటర్లు, రైతుల కోసం ఆర్బికే కేంద్రాలు, సచివాలయ సేవలు వంటివి వైకాపా పాలనలో తీసుకొచ్చిన అభివృద్ధి కార్యక్రమాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వైకాపా నాయకులు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిమయమైన వైకాపాను ప్రజలు తరిమికొడతారు



**బొల్లాపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** జనగళమే యువగళమై 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో మహోజ్వలంగా నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగుతుందని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని మూగచింతలపాలెం గ్రామం నుంచి బొల్లాపల్లి గ్రామం వరకు సంఘీబావ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు జీ.వీకి ఘన స్వాగతం పలికారు. జీ.వీ మాట్లాడుతూ వైకాపా దురాగతాలతో రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలను మోసం చేసి వంచనతో వైకాపా అధికారంలోకి వచ్చిందన్నారు. యువగళం పాదయాత్ర వైకాపాకు అంతిమయాత్ర కాబోతుందన్నారు. రాష్ట్రంలో జగన్, వినుకొండలో బొల్లా ధౌర్జన్యాలకు అడ్డులేకుండా పోయిందన్నారు. వినుకొండను అభివృద్ధి చేస్తా, బొల్లాపల్లికి మేలు చేస్తా అని బొల్లా ఎన్నికల ముందు చిలకపలుకులు పలికి భారీగా భూ దోపిడికి పాల్పడ్డారని విమర్శించారు. వైకాపా పాలన పూర్తిగా అవినీతిమయంగా ఉందని ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పెమ్మసాని నాగేశ్వరరావు, బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పెసల వెంకటనారాయణ, జరపాల గోవిందునాయక్, సాంబశివరావు గుంటూరు, మాదినేని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంకాలమ్మ దేవాలయం పునఃప్రతిష్ట మహోత్సవం

**వినుకొండ, ఆగస్టు 31, ప్రభాతవార్త:** పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులోని అంకాలమ్మ తల్లి దేవాలయం పున: ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి





ప్రత్యేక పూజలు, హోమాలు తదితర కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సరావుపేట ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు తదితరులు హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జీ.వీ......అంకాలమ్మ తల్లి దేవాలయం పున:ప్రతిష్ట మహోత్సవానికి జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.

# రెడ్డి జేఏసి పల్నాడు జిల్లా అధ్యక్షులుగా సి.హెచ్.అనురాధరెడ్డి



**నరసరావుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :** రెడ్డి జేఏసి పల్నాడు జిల్లా నూతన అధ్యక్షులుగా సి.హెచ్.అనురాధరెడ్డి నియమితులయ్యారు. వారితో పాటు జేఏసి రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన పొలిమేర వెంకటరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు విద్య, ఉపాధి అంశాలలో చేయూతను ఇచ్చేందుకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. అదే విధంగా పల్నాడు జిల్లా అభివృద్ధిలో రెడ్డి జేఏసి తనవంతు కృషి చేస్తుందన్నారు. పూర్వం నుండి రెడ్డి సామాజికవర్గం సమాజంలోని అన్నివర్గాలను కలుపుకొనిపోతూ పేద వర్గాలను కనిపెడుతూ వారి అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. త్వరలోనే పల్నాడు జిల్లా రెడ్డి జేఏసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన సి.హెచ్.అనురాధరెడ్డితో పాటు రాష్ట్ర గౌరవాధ్యక్షులు పొలిమేర వెంకటరెడ్డిని ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, వివిధ అసోసియేషన్ల నాయకులు అభినందించారు.

# లక్ష గాజుల అలంకరణతో దర్శనమిచ్చిన అన్నపూర్ణేశ్వరి అమ్మవారు



**మాచర్ల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి గురువారం లక్ష గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహిళా భక్తులు కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు జరిపారు. అలాగే పూజారులు ఆలయంలో శ్రీలక్ష్మి సమేత హయగ్రీవ స్వామి కల్యాణం వైభవంగా జరిపించారు. గాయత్రి మాత అమ్మవారికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

# ఆత్మ విశ్వాసం, శ్రమించగలిగే తత్వంతో..



ఆత్మ విశ్వాసం, శ్రమించగలిగే తత్వం. అదే మనకు అవకాశాల్ని అందిస్తుంది. గెలుపు తీరాలకు చేర్చుతుంది అంటారు గోవాకు చెందిన చెఫ్ సరిత చవాన్. ఇది ఆమెను నిలబెట్టడమే కాదు.. ఉద్దాత్తమైన ఆశయాలతో ముందడుగువేసేలా చేస్తుంది. అలా ఏటా జరిగిన కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమానికి హాజరయే అమరజవానుల కుటుంబాలకు పేస్ట్రీల నుంచి పాన్ పిజ్జా, డాల్గోనా కాఫీ, ఫిర్నీ వరకూ ఎన్నో అద్భుతమైన వంటకాల రుచి చూపిస్తున్నారు సరిత. స్వచ్ఛందంగా ఈ సేవ చేసే అవకాశం ఆమెకు అంత సులువుగా ఏమీ దక్కలేదు. సరితది మహారాష్ట్రలోని కొల్హాపూర్, ధనవంతుల కుటుంబం. తనకంటే పద్దెనిమిదేళ్లు పెద్దవాడైన అజిత్‌తో ఆమెకు ఇరవయ్యో ఏట పెళ్లయ్యింది. గోవాలో కాపురం పెట్టారు. ఆ తర్వాత భర్త ప్రోత్సాహంతో ఇంగ్లిష్ మాట్లాడటం నేర్చుకున్నారు. దేశవిదేశాల వంటకాలెన్నో వండటం అలవాటు చేసుకున్నారు. అయితే ఇదే భవిష్యత్తులో జీవనాధారం అవుతుందని మాత్రం ఎప్పుడూ ఊహించలేదంటారామె. కొన్నాళ్లకు అజిత్ అనారోగ్యంతో మంచం పట్టడంతో కుటుంబాన్ని నడిపే బాధ్యత సరిత తీసుకున్నారు. ఇందుకు భర్త సరదాగా నేర్పిన వంటనే ఉపాధిగా ఎంచుకున్నారు. మసాలా పేస్టులు తయారు చేసి.. గోవాలోని మార్గోవ్, పంజిమ్, వాస్కోలో ఇంటింటికీ తిరిగి విక్రయించేవారు. అది చూసి ఇరువైపుల కుటుంబాల వారూ సాయం చేస్తామన్నా సరిత మాత్రం తన కాళ్లపై తాను నిలబడాలనుకున్నారు. అంతలో దురదృష్టవశాత్తూ ఆమె భర్త మరణించారు. ఆ దుఃఖాన్ని కొన్నాళ్లకు దిగమింగి జీవితాన్ని మళ్లీ మొదలుపెట్టారు. ఓ టిఫిన్ సెంటర్‌ని ఏర్పాటు చేశారు. దానికి మంచి పేరొచ్చింది. కార్పొరేట్ ఆర్డర్లు వరుసకట్టాయి. అది మొదలు ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఫైవ్‌స్టార్ హోటల్లలో వంటలు చేసే స్థాయికి చేరుకున్నారు సరిత. కోట్ల రూపాయల టర్నోవర్‌తో క్యాటరింగ్ కంపెనీ నడుపుతున్నారు.

**అక్కడికి వెళ్లాకే....** జీవితంలో ఎన్ని సాధించినా.. ఇంకా ఏదో చేయాలనే ఉంటుంది. అయితే, ఈ ప్రయాణంలో కొన్ని పనులు మనసుకి సంతోషాన్నిస్తాయి. అలాంటిదే కార్గిల్ విజయోత్సవానికీ, అమరవీరుల శౌర్యాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవడానికి ఏటా నిర్వహించే 'విజయ్ దివస్' కార్యక్రమ అతిథులకు వండి పెట్టడం అంటారామె. 'ఓసారి వ్యక్తిగత పని మీద కార్గిల్‌కి వెళ్లా. అక్కడి యుద్ధ స్మారకాన్ని చూసినప్పుడు నా కళ్లు చెమర్చాయి. వారి గుర్తుగా నిర్వహించే రోజున జవాన్ల కుటుంబాలకు రుచికరంగా వండి పెట్టి వారు సంతోషిస్తే చూడాలనుకున్నా. ఆర్మీ అధికారులను కలిసి వంట చేసే అవకాశం ఇవ్వమని అడిగా. మొదట ఒప్పుకోలేదు. కానీ, నా పనితీరు, ప్రయత్నం చూసి మొదట చిన్న చిన్న ఈవెంట్లకు పిలిచారు. అవి వారిని మెప్పించడంతో గతేడాది ఈ అవకాశం అందుకున్నా. ఇందుకు తగిన పారితోషికం చెల్లిస్తామన్నా. నేను తీసుకోలేదు. మా నాన్న దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. నేను ప్రత్యక్షంగా ఇందులో పాల్గొనలేకపోయినా ఈ కార్యక్రమం ద్వారా సేవలందించడం గౌరవంగా భావిస్తున్నాఅవకాశమున్నంత వరకూ దీన్ని కొనసాగిస్తా' అంటారు సరిత. ❑

ధనవంతుల కుటుంబంలో పుట్టారామె.కోరుకున్న సంతోషాలెన్నో చేశారు. కానీ, అవి శాశ్వితం కాదని చెప్పేందుకు.. కాలం ఆమెకు పాఠాలెన్నో నేర్పింది. తిరిగి జీవితాన్ని సున్నా నుంచి మొదలుపెట్టాల్సి వచ్చినప్పుడు వంటనే ఉపాధిగా మార్చుకున్నారామె. అందులో నైపుణ్యం సాధించి తాజాగా కార్గిల్ 'విజయ్‌దివస్' కార్యక్రమంలో స్వచ్ఛందంగా అతిథులకు అద్భుత రుచులను వండి వడ్డించి వార్తల్లో నిలిచారు. ఆమే గోవాకు చెందిన చెఫ్ సరిత చవాన్..

'విజేత వెనుక ఉండేది అదృష్టమో, మంత్రదండమో కాదు.

# ఉదయాన్నే ఫోన్ చూస్తున్నారా..



ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకూ కూడా అందరి పనులూ ఫోనులతోనే. అయితే, ఈ వాడకం మితిమీరితే ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదంటున్నారు నిపుణులు.

ఒత్తిడి పెంచవచ్చు: ఉదయం పూట తమ ఫోన్‌లో నోటిఫికేషన్‌లు, ఈ-మెయిన్‌లు, సోషల్ మీడియా అప్‌డేట్‌లలో వచ్చే సందేశాల వల్ల అనవసర ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. మీ మనసులో ప్రతికూలతలు పెరిగి రోజంతా ఆ ప్రభావం కనిపించొచ్చు.

2. మానసిక ఆరోగ్యంపై : పొద్దునే లేచింది మొదలు వివిధ సమాచారం కోసం వెతకటం, వాట్సప్‌లో మేసేజ్‌లు ఇలాంటివి శోధిస్తూ ఉంటారు. ఈ ప్రభావం మానసిక స్థితిపైనా ప్రతికూలంగా ఉంటుందని అధ్యనాలు చెప్తున్నాయి. కంటి ఆరోగ్యమూ దెబ్బ తింటుంది.

3. నిద్రేలమి: మంచి ఆరోగ్యానికి చక్కటి నిద్ర అవసరం. రాత్రి పడుకునేటప్పుడు ఫోన్ చూస్తే నిద్ర కరవవుతుంది. మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూలైట్ మెలటోనిన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. ఈ హార్మోన్ నిద్ర రావటంలో సహాయపడుతుంది. కాంతి ఎక్కువసేపు కంటిపై పడటం వల్ల నిద్రలేమి సమస్య ఎదురవుతుంది. ❑

# వాటితో ఆడనివ్వండి..

పిల్లలకు కుక్కపిల్ల లంటే ఇష్టం. దాంతో ఆడు కోవాల నుకుం టారు. సమయం వృధా అని కోప్పడు తుంది తల్లి. కానీ పిల్లలకు చిన్నప్పటి నుంచి వారికి నచ్చిన పెంపుడు జంతువులను సంరక్షించడం నేర్పిస్తే, వారిలో మంచి లక్షణాలు పెరుగుతూయంటున్నారు మానసిక నిపుణులు. అంతేకాదు, ఇతరులకు అవసరమైనప్పుడు చేయూతనందించే గుణం అలవడుతుందని చెబుతున్నారు. చిన్నారుల్లో పెంపుడు జంతువులంటే ఇష్టపడనివారుండరు. వారికి నచ్చినట్లుగా బాల్యం నుంచి వారితోపాటే పెరిగేలా పిల్లల వయసుకు తగినట్లుగా ఏదైనా పెంపుడు జంతువును కానుకగా అందించాలి. దాంతో రోజూ పిల్లలు కలిసి ఆడుకునేలా చూడాలి. దాని బాగోగులను వారికి అప్పగించాలి. ఇవన్నీ వారిలో జంతుప్రేమ పెరిగేలా చేయడంవతోపాటు వాటి పట్ల బాధ్యతగా ఉండటమూ నేర్చుకుంటారు. అదే ప్రేమించే గుణం వారిలో పెరిగి పెద్దదై, ఇతరులను ప్రేమి స్తారు. దాంతో కలిసి ఆడుకున్నప్పుడల్లా మానసిక ఉత్సాహాన్ని పొంది ఒత్తిడికి దూరమవు తారు. ఇవన్నీ వారికి ఒక రకమైన వ్యాయామంగా మారుతాయి.



**జాగ్రత్తలు..** ఎంత వరకు పెంపుడు జంతువుతో కలిసి ఆడుకోవాలనే హద్దులు చిన్నప్పటి నుంచే వారికి నేర్పాలి. మంచం, సోఫాపైకి వాటిని తీసుకోవద్దని ముందే చెప్పాలి. దానివల్ల కలిగే అనారోగ్యాలపై చిన్నారులకు అవగాహన కలిగించాలి. క్రమశిక్షణగా వాటిని పెంచడంలో మెలకువలను నేర్పాలి. వాటికి ప్రత్యేకంగా బెడ్, ఫుడ్ తీసుకునే ప్రాంతం వంటి సౌకర్యాలను చూపించాలి. అలాగే ఆహారం అందించడంతోపాటు వాటి శుభ్రత విషయంలోనూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను చిన్నారులకు చెబితే చాలు. తమకిష్టమైన పెట్‌కు స్నానం చేయించడం, వాకింగ్‌కు తీసుకెళ్లడం వంటివన్నీ నేర్పిస్తే, దాన్నుంచి క్రమశిక్షణను నేర్చుకుంటారు. స్కూల్ నుంచి వచ్చేసరికి తమ కోసం ఒక పెంపుడు జంతువు ఇంట్లో ఎదురు ఊస్తుందనే భావనే వారిలో సంతోషాన్ని నింపుతుంది. హోంవర్క్ పూర్తి చేస్తే దాంతో కలిసి ఆడుకోవచ్చంటే చాలు. ఉత్సాహంగా పూర్తిచేయడానికి సిద్ధపడతారు. ఇలా పిల్లల్లో ఎన్నో మంచి లక్షణాల్ని పెంపొందుతాయి. ❑

# కాజు కులశ్



కావలసినవి : జీడిపప్పు-2 కప్పులు, పంచదార- కప్పు కుంకుమ పువ్వు-కొద్దిగా, నెయ్యి-అరకప్పు. స


తయారీ : జీడిపప్పును గ్రైండ్ చేసి పక్కన ఉంచుకోవాలి. కొన్ని నీళ్లు పోసి పంచదారను తీగ పాకం పట్టాలి. అందులో జీడిపప్పు పొడి వేసికలియతిప్పుతూ సన్న సెగ మీద గట్టిపడేలా చేసి, చివర్లో కుంకుమ పువ్వు వేయాలి. స్టవ్వు కట్టేసి చల్లారాక మిశ్రమం మరింత మృదువుగా అయ్యేట్లు కలపాలి. చిన్న ఉండలుగా చేసి, ఒక్కో దాన్నీ కలశంలా చేయాలి. పిండి ఎండినట్లయితే కొద్దిగా నెయ్యి జోడించవచ్చు.కలశం మధ్యలో బాదం పప్పు, పిస్తాలు ఆలంకరిస్తే రుచితో పాటు అద్వితీయమైన అందం వస్తుంది. పూజలు, వేడుకల్లాంటి సందర్భాల్లో ఈ కలశాకృతి మిఠాయి ప్రత్యేకంగా ఉంటుంది.

# శక్తిని పెంచే విటమిన్ 'డి'



మన సంపూర్ణ ఆరోగ్యానికి, ఇమ్యూనిటీని మెరుగుపరచుకోవడానికి మన తీసుకునే ఆహారం కీలకం అన్న విషయం తెలిసిందే. ప్రత్యేకించి-రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్ 'డి' పాత్ర ఎంత కీలకమైనదో తెలిసిందే. ఈ క్రమంలో విటమిన్ 'డి' లోపం లేకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఏయే ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలి? తెలుసుకుందాం..

**పాలు, పెరుగు...** ఆవు పాలలో విటమిన్ 'డి' అధికంగా ఉంటుంది. రోజుకు ఒక గ్లాసు వెన్నతో కూడిన ఆవుపాలు తాగడం వల్ల రోజులో కావాల్సిన మొత్తంలో 20శాతం దాకా ఈ విటమిన్‌కు శరీరానికి అందించవచ్చు. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం కూడా ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పెరుగులో కూడా ప్రొటీన్లతోపాటు 'డి' విటమిన్ ఎక్కువగా ఉంటుంది. అయితే బయట దొరికే పెరుగులో చాలావరకు ఫ్లేవర్స్ కలుపుతుంటారు కాబట్టి అందులో చక్కెర పెరుగు తోడేసుకొని తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.



**పుట్టగొడుగులు....** పుట్టగొడుగులు ఎండలోనే పెరుగుతాయి కాబట్టి వీటిలో విటమిన్ 'డి' స్థాయులు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. దీంతోపాటు బి1, బా2, బి5, కాపర్. వంటి పోషకాలు కూడా పుట్టగొడుగుల్లో అధికంగా ఉంటాయి. అయితే పుట్టగొడుగుల్లో అధికంగా ఉంటాయి. అయితే పుట్టగొడుగుల్లోనూ బటన్ మష్రూమ్స్, స్ట్రా మష్రూమ్స్.. ఇలా వివిధ రకాలుంటాయి. కాబట్టి ఆయా రకాలను బట్టి విటమిన్ 'డి' స్థాయులు మారుతూ ఉంటాయి.



**పావుగంట ఎండలో...** సూర్యరశ్మి నుంచి మన శరీరానికి అధిక మొత్తంలో విటమిన్ 'డి' అందుతుంది. ఇది శరీరం క్యాల్షియంను గ్రహించడంలో సహకరిస్తుంది. తద్వారా ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే 'డి' విటమిన్ నాడులు, కండరాల ఆరోగ్యానికి అవసరం. అంతేకాదు.. రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ దీనికిదే సాటి! కాబట్టి ప్రత్యేకించి ఈ కాలంలో కనీసం ఎండ వచ్చినప్పుడైనా సరే రోజూ ఉదయాన్నే లేలేత సూర్యకాంతిలో కనీసం పదిహేను నిమిషాలైనా నిలబడమని నిపుణులు సలహా!

**ఇవి కూడా ....** ◗ కమలాఫలంలో విటమిన్ సి, డిలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇమ్యూనిటీని పెంచడానికి దోహదం చేస్తాయి. కాబట్టి ఉదయాన్నే ఓ గ్లాసు కమలాఫలం జ్యూస్‌ని అల్పాహారంగా తీసుకుంటే రోజంతా ఉత్సాహంగా ఉండచ్చు. అయితే అది కూడా ఇంట్లోనే తయారుచేసుకోవాలన్న విషయం మర్చిపోకండి.

◗ విటమిన్ 'డి' అధికంగా లభించే పదార్థాల్లో ఓట్స్ కూడా ఒకటి. అలాగే ఇందులోని అత్యవసర ఖనిజాలు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఆరోగ్యానికి, చక్కటి శరీరాకృతికి చాలా అవసరం.

◗ విటమిన్ 'డి'తో పాటు ప్రొటీన్లు కూడా గుడ్డులోని పచ్చసొనలో పుష్కలంగా ఉంటాయి. అలాగే ఇందులో కొవ్వులు కూడా ఎక్కువగానే ఉంటాయి. అయితే రోజుకు ఒక పచ్చసొన కంటే ఎక్కువ తీసుకోవద్దని సూచిస్తున్నారు నిపుణులు. కావాలంటే ఇందులో రుచి కోసం కొన్ని కాయగూర ముక్కల్ని కలుపుకొని ఆమ్లెట్‌లాగా వేసుకొని లాగించేయచ్చు.

◗ చేపల్లోనూ విటమిన్ 'డి' స్థాయులు ఎక్కువే. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్లు, ఫాస్ఫ రస్.. వంటి పోషకాలు సంపూర్ణ ఆరోగ్యా నికి సహకరిస్తాయి. ❑

# మతిమరపుతో చింతా?



**చాలా విషయాలు మర్చిపోతున్నారా? అయ్యో మతిమరపు వచ్చేసిందని దిగులు పడుతున్నారా? అయితే ఆ సమస్య ముదరకుండా ఈ చిన్న చిన్న సూత్రాలు పాటించండి.**

◆ పత్రికల్లో ఇచ్చే పజిల్స్ నింపడం చాలామంది వృథా ప్రయాస అనుకుంటారు. నిజానికవి మెదడుకు మేత. జ్ఞాపక శక్తిని వృద్ధి చేస్తాయి. గజిబిజి లెక్కల్లాంటివీ చేస్తే ఆలోచనలు పదునెక్కి మతిమరుపు రాదు.

◆ మానసిక ఒత్తిడికి మహత్తర ఔషధం ధ్యానం. రోజూ కనీసం అరగంటయినా చేయండి. ఏరోబిక్ వ్యాయామాలు మెదడును చురుగ్గా ఉంచుతాయని రూఢీగా తేలింది. వేగంగా నడవటం, పరుగెత్తడం, ఈత, నృత్యం లాంటి వాటిలో ఇష్టమైంది ఏదోటి చేయండి.

◆ పంచదార తగ్గించండి. ఇది మెదడు మీద భారం కలిగిస్తాయని అల్జీమర్స్ మీద జరిపిన అధ్యయనాల్లో తేలింది. డార్క్ చాక్లెట్ మెదడు పనితీరును పెంచుతుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. ఒత్తిడిగా అనిపించినప్పుడు కాస్త డార్క్ చాక్లెట్ తినండి. సహజమేలెమ్మనుకోండి. లేదంటే ఒత్తిడి మరింత పెరుగుతుంది.

◆ సరకులు నిండుకున్నా, బంధుమిత్రులను పలకరిద్దామనుకుని మర్చిపోవడం లాంటివి జరిగితే మతిమరపు వచ్చిందంటూ బాధపడకండి. అలాంటి విషయాలు కాగితం మీదరాసి కనిపించేలా ఓ చోట ఉంచితే సరి. పొయ్యి మీద పాలు పెట్టి మర్చిపోవడం లాంటివి పెద్ద విషయాలుగా పరిగణించొద్దు. ❑

# మంచి నాయకురాలవుతారా..



నాయకత్వ హోదాలో ఉండే మహిళల శాతమే తక్కువ. ఎంతో కష్టపడి ఆ స్థాయికి చేరుకున్నా... ఎన్నో సవాళ్లు. ఏం చేసినా ఫిర్యాదులొస్తోంటే.. అమ్మాయిని కాబట్టే ఇలా అని ఊరుకోకండి. ఈ అంశాలనూ చెక్ చేసుకోండి.

◗ ఒక స్థాయికొచ్చాక నిరూపించుకోవాలన్న ఆరాటం సహజమే. అయితే దానిలో పడి మీ కింది వాళ్ల గురించి పట్టించుకోవడం వదిలేస్తున్నారేమో చూసుకోండి. ఏదైనా విజయం సాధిస్తే మీదే అన్నట్టుగా ఉండొద్దు. అందరిదీ అన్న భావన కలిగించండి. తప్పు విషయంలో బాధ్యత వహించండి. ముందుండి నడపాల్సిన వారి లక్షణమది.

◗ కొత్తగా బృందంలోకి చేరిన వారికి ఉత్సాహం, బిడియం రెండూ ఉంటాయి. వాళ్లు నేర్చుకోవాల్సింది ఎంతో ఉంటుంది. నిజమే! అలాగని ఏదైనా సలహానివ్వబోతే 'నీకు తెలియదు, నువ్వు కొత్త' లాంటివి చెప్పకండి. నెగెటివిటీ ఏర్పడుతుంది. ముందు వినండి. తర్వాత సాధ్యాసాధ్యాలను చర్చిస్తే.. విషయం వాళ్లకే అర్థమవుతుంది.

◗ లీడర్ స్థాయిలో ఉన్నంత మాత్రాన పని చేయకూడదన్న నిబంధనేమీ లేదు కదా! వారిలో కలిసి మీరూ పనిచేయండి. ఏం చేద్దాం? ఈ సమయంలోగా పూర్తవ్వాలంటే మనమేం చేయాలి. అంటూ కలిసిపోండి. చుట్టూ ఉన్నవారిలో మన అన్న భావనని నింపగలుగుతారు.

◗ పైవాళ్లు ఏదైనా అంటే మిన్నకుండిపోతారు చాలా మంది. అదే కిందివాళ్లు చిన్న తప్పు ఎత్తిచూపినా తట్టుకోలేరు. మీదీ అదే కోవా?అయితే మీరు సరైనా నాయకురాలు కాదన్నట్టే. వాళ్లు చెప్పినదానిలో నిజం ఎంతవరకూ ఉందో మిగతా వారితో మాట్లాడి రూఢీ చేసుకోండి. తప్పుగా అర్థం చేసుకున్నారనిపిస్తే వివరించే ప్రయత్నం చేయండి. నిజమే అయితే మిమ్మల్ని మీరు మార్చుకోండి. అంతేకానీ వారిని వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురి చేయకండి.

◗ ఆ స్థాయికి చేరడానికి ఎన్నో అడ్డంకుల్ని దాటుకొని ఉంటారు కదా! బోలెడు అనుభవం సంపాదించి ఉంటారు. అది కింది వాళ్లకే పంచండి. మీ తర్వాత కాకుండా మీతో పోటీపడగల నాయకుల్ని తయారు చేయండి. మెంటార్‌గా వ్యవహరిస్తూ వారికి సాయం చేయండి. అసలైన నాయకురాలంటే అర్థమదే.. ఇతరుల్నీ నాయకుల్లా తయారు చేయడం. ❑

## చెలి చిట్కా



పప్పు త్వరగా ఉడకాలంటే అందులో నాలుగైదు చుక్కల ఆవనూనె వేసి చూడండి. వేగంగా ఉడకడంతోపాటు రుచిగానూ ఉంటుంది.

# శ్రీకృష్ణావతారం

ఆధ్యాత్మికం

**శ్రీమహావిష్ణువు అవతారమే శ్రీకృష్ణుడు.**

దేవకీ, వసుదేవుల అష్టమను సంతానంగా జన్మిస్తాడు. దేవకి సోదరుడు అయినటువంటి కంసుడు దేవకికి పుట్టిన వారందరినీ పుట్టగానే చంపేస్తుంటాడు. దానికిగల ముఖ్యకారణం దుష్టుడైన కంశుడు తన తండ్రి, మధురపాలకుడైన ఉగ్రసేన మహారాజుని పదవీచ్యుతుణ్ణి చేసి, చెరసాలపాలు జేశాడు. ఒకరోజు కంసుడు తన సోదరి దేవకిని, ఆమె భర్త వసుదేవుని గృహానికి రథంలో తీసుకెళ్తుండగా హఠాత్తుగా ఒక మెరుపు మెరిసి, ఆకాశవాణి నుండి దేవకికి పుట్టబోయే అష్టమపుత్రుని వల్ల కంశునికి ప్రాణహాని ఉందని హెచ్చరించింది. అది విన్నటువంటి కంశుడు అక్కడే దేవకిని సంహరించబోగా, వసుదేవుడు అడ్డుపడి తమకు పుట్టబోయే ప్రతిబిడ్డనూ కంశుడికి ఇస్తానని హామీ ఇవ్వడంతో కంశుడు దేవకిని చంపకుండా ఆగిపోతాడు. అలా సాగుతుండగా దేవకి వరుసగా ఆరుగురు పుత్రులను జన్మనివ్వడంతో ఆరుగురిని కంశుడికి ఇస్తాడు. వారందరినీ కంశుడు వధిస్తాడు. శ్రీమహావిష్ణువు తన మాయద్వారా వారికి పుట్టబోయే ఏడవ సంతానాన్ని వసుదేవుని ఇంకో భార్య అయినటువంటి రోహిణి గర్భంలోకి ప్రవేశింపజేస్తాడు. ఇలా ఉండగా కొన్ని రోజులకు దేవకి అష్టమ సంతానానికి జన్మనిస్తుంది. ఆయనే శ్రీకృష్ణుడు. అప్పుడు వసుదేవుడు శ్రీకృష్ణుడిని ఒక బుట్టలో పెట్టి తలపై పెట్టుకుని మోసుకుంటూ యమునానదిని దాటి, గోకులగృహంలో ఉన్న నందునికి ఇచ్చి, నందునికి అప్పుడే జన్మించిన ఆడశిశువుని తీసుకొని చెరసాలకు తిరుగు ప్రయాణమయ్యాడు. దేవకికి అష్టమసంతానం కల్గినవార్తను విన్న కంసుడు ఆ బిడ్డను కూడా సంహరించాలని ఆ పసిపాపను ఖడ్గంతో ఖండించేందుకు కత్తి పైకి ఎగురవేస్తాడు. అప్పుడు ఆ పసిపాప నవ్వి నిన్ను సంహరించే వాడు క్షేమంగా గోకులంలో ఉన్నాడని చెప్పి అదృశ్యమవుతుంది. ఆ అష్టమశిశుడే శ్రీమహావిష్ణువు అవతారమయినటు వంటి శ్రీకృష్ణుడు. తాను మేనమామ కంసుడిని హతమార్చి, ఉగ్రసేనుడ్ని సింహాసనాధిష్టుడిని చేసి, తన తల్లిదండ్రులను బంధ విముక్తులను చేసేందుకే కష్ణావతారం ఎత్తాడు. శ్రీకృష్ణుడు ప్రేమా స్వరూపుడు. శ్రీకృష్ణుడంటే గోపికలందరికీ ఎంతో ఇష్టం. అప్పుడప్పుడు చిన్నికృష్ణుడు తన చలిపిచేష్టలతో గోపికలను కాస్త ఇబ్బంది పెట్టినప్పటికీ శ్రీకృష్ణుడు రాకకోసం గోపికలు క్షణక్షణం ఎదురుచూస్తుండే వారు. ఆయన ఆగడాలపై యశోదమ్మకు ఫిర్యాదు చేసినప్పటికీ, తల్లి శ్రీకృష్ణుడిని మందలించబోతే వారే మళ్లీ అడ్డుకునేవారు. అయితే గోపికలంతా అపర సౌభాగ్య శాలినులు. మహా సాధన ఫలస్వరూపంగా భగవంతునికి సేవ చేసేందు కుగాను గోపికల రూపంలో అవతరించారు. ప్రేమరసమయుడైన శ్రీకృష్ణుడు గోపికల ఆనందం కోసం వెన్నను దొంగిలించినా, స్నానాలు ఆచరిస్తుండగా వస్త్రాలు అపహరించుకుపోయినా ఆయన లీలలు దివ్యరాసలీలుగానే చెప్పుకోవచ్చు. అయితే ఇలాంటి గోపికలలో కొంతమంది గత జన్మల్లోని దేవకన్యలున్నారు. మరికొందరు గొప్ప తపస్సు చేసినటువంటి ఋషులు కూడా ఉన్నారు. వీరంతా కూడా భగవంతుని సేవకోసం జన్మించినవారే. ❑



# షార్‌లో నేటి మధ్యాహ్నం పిఎస్ఎల్‌వి సి-57కి కౌంట్‌డౌన్

## - రేపు ఆదిత్య ఎల్1 ప్రయోగం



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 31 ప్రభాతవార్త** సూర్య పరిశోధనల కోసం ఇస్రో ప్రయోగిస్తున్న ఆదిత్య ఎల్1 శనివారం మధ్యాహ్నం 11.50 గంటలకు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల ముందు శుక్రవారం మధ్యాహ్నం 11.50 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీహరికోట నుంచి ఈ ఏడాది జరుగుతున్న 7వ రాకెట్ ప్రయోగం ఇది. గతంలో ఎప్పుడూ కేవలం 8 మాసాల వ్యవధిలో ఏడు రాకెట్లను అంతరిక్షంలోకి పంపిన సంఘటనలు లేవు. అందులోనూ అతి చిన్న రాకెట్ నుంచి అతిపెద్ద రాకెట్ ద్వారా ఈ ఎనిమిది నెలల్లో షార్ నుంచి విజయవంతంగా ప్రయోగించారు. ఇప్పటికి ఆరు ప్రయోగాలు వరుసగా విజయవంతం అయ్యాయి. అందులో చంద్రయాన్-3 కీలకమైనది. దాని ఘన విజయం, ఫలితాలు ప్రపంచ అంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్తలు ఆస్వాదిస్తున్నారు. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు చంద్రునిపై పరిశోధనలు చేస్తుండగానే సూర్యునిపై పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను మళ్లీ శ్రీహరికోట నుంచే ప్రయోగిస్తుండటం విశేషం. నాలుగు నెలల పాటు ఆదిత్య ఎల్1 ఉపగ్రహం భూమి, సూర్యునికి మధ్య పయనించాల్సి ఉంది. 15 లక్షల కిలోమీటర్ల దూరం చేరడానికి భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు దీన్ని నియంత్రించనున్నారు. ఈ కారణంగా ఇస్రో శాస్త్రవేత్తలకు మరికొంతకాలం విరామం లేకుండా విధి నిర్వహణ చేయాల్సిన పరిస్థితి. సూర్యుడు, భూమికి మధ్యలో లాగ్రాంజ్-1 అనే పాయింట్‌లో ఆదిత్య ఎల్1ను ప్రవేశపెట్టేలోపే షార్ నుంచి గగన్‌యాన్‌కు సంబంధించిన ముందస్తు మానవ రహిత ప్రయోగం చేపట్టే అవకాశం ఉంది.

# జోహన్నెస్‌బర్గ్ శరణార్థుల భవనంలో ఘోర అగ్నిప్రమాదం

## 73 మంది మృతి మరో 52 మందికి తీవ్ర గాయాలు



**జొహెన్నెస్‌బర్గ్, ఆగస్టు 31:** దక్షిణాఫ్రికాలోని జోహెన్నెస్‌బర్గ్‌లో చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇక ప్రమాదం జరిగిన భవనంలో ఉన్నవారంతా శరణార్థులేనని తెలిసింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 73 మృతదేహాలను అధికారులు గుర్తించారు. మరో 52 మంది గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించారు. జోహెన్నెస్‌బర్గ్‌లోని ప్రముఖ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్‌లో గల ఓ ఐదంతస్తుల భవనంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. చూస్తుండగానే మంటలుభవనంగా వ్యాపించాయి. సమాచారమందుకున్న అగ్నిప్రమాద సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రస్తుతానికి మంటలు తగ్గినప్పటికీ భవనమంతా దట్టమైన పొగ అలుముకుంది. దీంతో సహాయ చర్యలకు కొంత ఆటంకం కలుగుతోందని ఎమెర్జెన్సీ మెనేజ్‌మెంట్ సర్వీసెస్ అధికారులు తెలిపారు. ఈ ప్రమా దలో ఇప్పటి వరకు 73 మంది ప్రాణాలు కోల్పో యారు. ఘటన సమయంలో భవనంలో దాదాపు 200 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా అనేక మంది చిక్కు కుని ఉం టారని అధి కారులు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు చెబుతున్నారు. సాధారణంగా ఈ నగరంలోని చాలా ప్రాంతాల్లో అనేకభవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఇందులో చాలా వరకు క్రిమినల్ సిండికేట్ల అధీనంలో ఉన్నాయి. వీరంతా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థుల నుంచి అద్దెలు తీసుకుంటే వారిని అక్రమంగా ఈ భవనాల్లో ఉండేందుకు అనుమతిస్తున్నారు. తాజాగా ప్రమాదం జరిగిన భవనంలోనూ అలాంటి శరణార్థులే ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ప్రమాదం జరిగిన భవనంలో ఓ సెక్యూరిటీ గేట్ ఉంది. ఆ గేట్‌కు తాళం వేసి ఉంది. దీంతో మంటలు చెలరేగిన సమయంలో అందులో చిక్కుకున్న వారంతా వెంటనే బయటకు రాలేక పోయారని అధికారులు చెబుతున్నారు. ఈ భవనంలో దాదాపు 80 వరకు చిన్నచిన్న గుడిసెల్లాంటి నిర్మాణాలున్నాయి. వీరిలో దాదాపు 200 మంది వరకు నివసిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. శరణార్థులు ఇలా భవనాల్లో అక్రమంగా నివసిస్తూ ప్రమాదంలో పడకుండా ఉండేందుకు ఇక్కడి మున్సిపాలిటీ నిరుపయోగంగా వదిలేసిన భవనాలకు విద్యుత్, నీటి సరఫరాలను నిలిపివేసింది. అయినప్పటికీ శరణార్థులు అక్కడే జీవనాలు సాగిస్తున్నారు.

కొవ్వొత్తుల వెలుతురులో, చిన్న చిన్న పారాఫిన్ స్టవ్‌లపై వంట చేసుకుంటూ నివాసముంటున్నారు. కొందరైతే కట్టెల పొయ్యిలు కూడా ఉపయోగిస్తున్నారు. అన్ని వైపులా మూసి ఉండే ఇలాంటి భవనాల్లో పొయ్యిలు వినియోగించడం ప్రమాదకరం. తాజా అగ్నిప్రమాదం కూడా దానివల్లే జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాద మృతుల్లో ఎక్కువ మంది టాంజానియా వాసులేనని తెలుస్తోంది.

# ప్రతి ఒక్కరూ సంస్కృతంలో ఒక వాక్యం రాయాలి

## ప్రపంచ సంస్కృత దినోత్సవం రోజు ప్రధానిమోడీ పిలుపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ప్రపంచ సంస్కృత దినోత్సవం సందర్భంగాప్రధానిమోడీ దేశప్రజలకు భాషాభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ ప్రాచీనభాషకు సంబంధించి ఒక్క వాక్యం అయినా సరే సోషల్‌మీడియాలోపోస్టుచేయాలనికోరారు. సంస్కృతభాషతో భారత్‌కు ఎంతో అవినాభావ సంబంధం ఉందని ఈ గొప్ప భాష దినోత్సవాన్ని జరుపు కుంటు న్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. మీరంతా కూడా మీమీ సోషల్ మీడియా ఖాతాల్లో సంస్కృతంలో కనీసం ఒక్క వాక్యం అయినా సరే పోస్టుచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా మోడీ స్వయంగా ఒక వాక్యాన్ని తన సోషల్‌మీడియా హాండిల్‌పై పోస్టుచేసారు. సంస్కృత భాషా ప్రాధాన్యతను చాలిచెప్పేందుకే ప్రపంచ సంస్కృత దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. పండితులు, వేదపారంగతులు ఈ ప్రాచీనభాషను గొప్పగా ఆచరించారని, అంతేకాకుండా మహర్షులంతా ఈ భాషలోనే పురాణాలను రచించారన్నారు. ఆధాత్మికప్రభోదాలు, సిద్ధాంతాలనుసైతం సంస్కృతంలోనే ప్రబోధించారన్నారు. ఈరోజునే మనం విశ్వసంస్కృత దినంగా ఆచరించు కుంటున్నామని, ఈభాషను మరింతవిరివిగాప్రాచుర్యంలోకి తెచ్చేందుకు సంస్కృతభాషను ముందు అలవరుచుకోవాలని ప్రధానిమోడీ కోరారు.

# జి20 సదస్సు వేళ ఢిల్లీలో కొండముచ్చులు రాక

## కోతుల బెడదనుంచి తప్పించేందుకే ప్రత్యేక ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, ఆగస్టు31:** ప్రతిష్టాత్మక జి20 శిఖరాగ్ర సదస్సు నిర్వహణకు ఢిల్లీ ముస్తాబవుతోంది. ఈ సమావేశాలకు సభ్యదేశాల అధినేతలతో పాటు ఇతర దేశాల అగ్రనేతలు హాజరుకానుండడంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారులకు కోతుల బెడద ఓ సవాలుగా మారింది. దీన్ని అధిగమించేందుకు సంప్రదాయ పరిష్కార మార్గంగా కొండముచ్చుల కటౌట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా వాటి మాదిరిగా శబ్దాలు చేసేందుకు ప్రత్యేకంగా కొందరు సుశిక్షితులను నియమించు కోవడం గమనార్హం. సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఢిల్లీలో జి20 సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అందమైన ఫౌంటెన్లు, పూలమొక్కలతో పర్యాటక ప్రదేశాలు, కూడళ్లను తీర్చిదిద్దుతోంది. ఇలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న జి20 సమావేశాల వేళ అక్కడి అధికారులకు కోతుల బెడద ఆందోళన కలిగించింది. ఇటీవల పర్యాటక ప్రదేశాల్లో వాటి సంఖ్యవిపరీతంగా పెరగడం, ఒక్కోసారి ప్రజలపై దాడులు చేస్తున్న ఘటనలు కలవరపెట్టాయి. సదస్సుకు వచ్చే విదేశీ అతిథులకు వాటి వల్ల ఎటువంటి సౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని మార్గాలను అన్వేషించారు. ఇందులో భాగంగానే సదస్సు జరిగే వేదికలు, అతిథులు బస చేసే హోటళ్లతో పాటు అనేక కూడళ్లలో కొండముచ్చుల భారీ సైజు కటౌట్‌లను ఏర్పాటు చేస్తుండటం విశేషం. అంతేకాకుండా వాటి మాదిరిగా శబ్దాలు చేసేందుకు దాదాపు 40 మంది శిక్షణ పొందిన సిబ్బందిని అక్కడ ఉంచడం గమనార్హం. తద్వారా కోతులు భయపడతాయని అంచనావేస్తున్నారు. వీటితో పాటు జనావాసాల్లోకి రాకుండా ఉండేందుకు అవి ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో వాటి పండ్లు, కూరగాయలు ఉంచుతున్నారు. అతిథుల కాన్వాయ్‌లకు అడ్డురాకుండా ఉండటం, కూడళ్లతో ఏర్పాటు చేసిన మొక్కలు, పూలను కోతులు పాడుచేయకుండా అటవీ శాఖ అధికారులతో కలిసి ఇటువంటి చర్యలు చేపట్టినట్లు ఢిల్లీ మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. కొండముచ్చుల కటౌట్‌లను ప్రయోగాత్మకంగానే పెట్టి చూస్తున్నామని అవి ఏ విధమైన ఫలితాలిస్తాయో చూడాల్సి ఉందన్నారు.

# తొలి త్రైమాసికంలో భారత్ జిడిపి వృద్ధి 7.8%

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** భారత్ జిడిపి వృద్ధిరేటు గతత్రైమాసికంలో 7.8శాతానికి పెరిగిందని కేంద్ర అర్థగణాంకశాఖ నివేదికలు విడుదలచేసింది. మరోపక్క ఆసియాలోనే అతిపెద్ద దేశంగా భాసిల్లుతున్న చైనా ఈత్రైమాసికంలో కేవలం 6.3శాతం మాత్రమే వృద్ధిని నమోదుచేస్తే భారత్ చైనాజిడిపి వృద్ధిరేటును అధిగమించింది. అదే గత ఏడాది ఇదే కాలంలో జిడిపి వృద్ధి 13.1శాతంగా ఉంది. ఆర్థికవేత్తలు అంచనాలు వేసినట్లుగా 7.7 నుంచి 8.5శాతం మధ్యలోనే వాస్తవ జిడిపి గణాంకాలున్నట్లు అర్థగణాంకశాఖ ప్రకటించింది. విడుదలయిన గణాంకాలను బట్టిచూస్తుంటే భారత్ శరవేగంగా వృద్ధిచెందుతున్న దేశాల్లో అగ్రభాగాన నిలిచిందిజ. ఎన్ఎస్ఒ గణాంకాలప్రకారం చూస్తే వ్యవసాయరంగంలో 3.5శాతం వృద్ధినమోదయింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 2.4శాతంనుంచి గణనీయంగా వృద్ధినమోదుచేసింది. ఇక ఉత్పత్తిరంగపరంగా మాత్రం కొంత తగ్గింది. గత ఏడాది ఇదేకాలంలో 6.1శాతం వృద్ధి ఉంటే ఈ ఏడాది ఏప్రిల్‌జూన్‌మధ్యకాలంలో కేవలం 4.7శాతంమాత్రమే నమోదయింది. ఇకప్రస్తుత ధరలప్రకారం జిడిపి 2024 తొలిత్రైమాసికంలో 8శాతం వృద్ధిని నమోదుచేసింది. అంతకుముందు ఏడాది తొలి త్రైమాసికంలో అయితే ఏకంగా 27.7శాతం వృద్ధినమోదుచేసినట్లు కేంద్ర అర్థగణాంకశాఖ వివరించింది. రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం, ఎగుమతుల్లో మందగమనం, గనులరంగంలో ఉత్పత్తి నీరసించడం వంటివాటివల్ల రానున్న త్రైమాసికాల్లో కూడా జిడిపి వృద్ధి అంతంతమాత్రంగానే ఉంటుందని అంచనావేసింది. అంతేకాకుండా వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల నిర్వహణపరంగా కూడా అధికారపక్షం ప్రచారం షురూచేస్తుండటంవల్ల కూడా జిడిపి వృద్ధిపై కొంత ప్రభావం పడుతుందని తెలిపింది. త్రైమాసికంలో చివరినెలలో చివరి పనిదినాలరోజున అర్థగణాంకశాఖప్రతి త్రైమాసికంలో జిడిపి వృద్ధి గణాంకాలను విడుదలచేస్తుంది. భారతీయ రిజర్వుబ్యాంకు తొలిత్రైమాసికం జిడిపి వృద్ధిని 6.7శాతంనుంచి 7.2శాతంగా అంచనావేసింది. అదేక్రమంలో జూన్ ఆగస్టు త్రైమాసికం ముగిసేనాటికి ఆర్థికవృద్ధి అంటే జిడిపి వృద్ధి ఎనిమిది శాతంగా నమోదవుతుందని కూడా ప్రకటించింది. ప్రభుత్వరంగంలోని అతిపెద్ద బ్యాంకు అయిన భారతీయ స్టేట్‌బ్యాంకు తన వృద్ధి అంచనాలను 8.3శాతంగా ప్రకటిస్తే ప్రైవేటు దేశీయ రేటింగ్ఏజెన్సీ ఇక్రా జిడిపి వృద్ధిరేటును 8.5శాతంగా అంచనావేసింది. ఇక అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ బార్‌క్లేస్ తొలిత్రైమాసికం జిడిపి వృద్ధిని 7.8శాతంగానే అంచనావేసింది. జి20సదస్సుల్లో భాగంగా జరిగిన బి20 సదస్సులో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌మాట్లాడుతూ జిడిపి వృద్ధి గణాంకాలు కూడా ఆరోగ్యకరంగానే ఉంటాయని సంకేతాలిచ్చారు.

# బ్రిటన్ రక్షణ మంత్రిగా గ్రాంట్‌షాప్

## బెన్‌వాలెస్ స్థానం భర్తీ చేసినప్రధాని రిషిసునాక్



**లండన్, ఆగస్టు 31:** బ్రిటన్‌ప్రధానిరిషి సునక్ రక్షణశాఖ మంత్రిగా గ్రాంట్ షాప్స్‌ను నియ మించారు. కీలక రాజ కీయాలనుంచి నిష్క్ర మించాలన్న నిర్ణయంతో బెన్ వాలెస్ అప్పటి వరకూ తాను కొనసాగిన రక్షణ మంత్రిపదవికి రాజీనామాచేయడంతో ఆస్థానాన్ని గ్రాంట్‌షాప్స్‌తో రిషిసునక్ భర్తీచేసారు. షాప్స్ ప్రస్తుతంరిషిసునక్ కేబినెట్‌లో ఇంధన భద్రత, నెట్‌జీరో విభాగాలకు మంత్రిగా కొనసాగుతున్నారు. కన్సర్వేటివ్‌పార్టీలో రిషిసునక్‌కు ప్రధాన మద్దతుదారుగా నిలిచారు. నాలుగేళ్లపాటు రిషి కేబినెట్‌లో వాలెస్‌రక్షణ మంత్రిగా పనిచేసారు. ఉక్రెయిన్ యుద్ధంలో బ్రిటన్‌మిలిటరీ స్పందనను కూడా ఆయన పర్య వేక్షించారు. అలాగే గ్రాంట్‌షాప్స్ కూడా రిషిసునక్ కన్సర్వేటివ్‌పార్టీపనేతగా ఎన్నికయ్యేం దుకు విశేష మద్దతునిచ్చారు. 2019 నుంచి కూడా సునక్ కేబినెట్ సభ్యునిగా కొనసాగుతున్నారు.

# సేవాపరంగా మోడీ జన్మదిన వేడుకలు

## 17నుంచి 22 వరకూ సేవా పఖ్వారా

## ఎంపిలకు బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతాపార్టీ సేవా పఖ్వారాను (సేవలపక్షం) నిర్వఇహిస్తోంది. దేశవ్యాప్తంగా ప్రధాని 73వ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబరు 17నుంచి పక్షం రోజులపాటు సేవా కార్యక్రమాలునిర్వహించాలని జెపినడ్డా ఒక వర్చువల్ సమావేశంలో ఎంపిలు, ఇతర ప్రజాప్రతినిధులకు ఆదేశాలిచ్చారు. వచ్చేనెల 167వ తేదీనుంచి అక్టోబరు రెండువరకూ ఈ కార్యక్రమం జరుగుతుంది. మహాత్మాగాంధీ శతజయంతి వేడుకల రోజున ఈ సేవా కార్యక్రమాలు ముగుస్తాయి. రక్తదాన శిబిరాలు, స్వచ్ఛత,పరిశుభ్రతా జాతాలు వారి వారి ప్రాంతాల్లో నిర్వహించాలని జెపినడ్డా ఎంపిలకు పిలుపునిచ్చారు. అర్హులైన అందరికీ ఆయుష్మాన్‌భారత్ కార్డులు లభించేటట్లు చూడాలనిసూచించారు. మేరీ మాటి మేరాదేశ్ ప్రచార నినాదంతో గ్రామాలను సందర్శించాలనికూడా ఎంపిలకు దిశానిర్దేశంచేసారు. ప్రధానిమోడీ 1950వ సంవత్సరం సెప్టెంబరు 17వ తేదీ జన్మించారు. గుజరాత్‌లోని వాద్‌నగర్ ఆయన స్వస్థలం.

# భారత్‌లో జి20 శిఖరాగ్ర సదస్సుకు జిన్‌పింగ్ డుమ్మా!



**బీజింగ్, ఆగస్టు 31:** జి అధ్యక్ష బాధ్యతల్లో ఉన్న భారత్ శిఖరాగ్ర సదస్సు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. భారత్ ప్రతిష్టాత్మకంగా భావి స్తోన్న ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కాకపోవచ్చని తెలుస్తోంది. ఆయన స్థానంలో చైనా ప్రీమియర్ లీకియాంగ్ రావొచ్చని ప్రచారం జరుగుతోంది. ఇద్దరు ఉన్నతస్థాయి అధికారులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా సంస్థలు ఈ విషయాన్ని వెల్లడించాయి. సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఢిల్లీలో జి20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. భారత్, చైనా మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సదస్సులో భాగంగా ప్రధాని మోడీ, జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగడానికి అవకాశం ఉండవచ్చని విశ్లేషణలు వెలువడ్డాయి. అయితే ఇప్పుడు ఆయన హాజరు కారన్న వార్తలు వస్తున్నాయి. మరోపక్క ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఈ సదస్సుకు హాజరు కావడంలేదు. తాను రాలేకపోతున్నానని పుతిన్ స్వయంగా మోడీతో చెప్పినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. రష్యా తరపున విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ సదస్సుకు హాజరవుతారని చెప్పినట్లు సమాచారం. 2020 జూన్‌లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికులు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో 20 మంది భారత జవాన్లు అమరులయ్యారు. ఈ ఘటనతో చైనా, భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. వీటిని తగ్గించడంలో భాగంగా రెండు దేశాల మధ్య సైనికి, దౌత్యస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఇది చాలదన్నట్లు భారత్ ఒకవైపు జి20 సదస్సుకు ఏర్పాట్లు చేస్తుంటే చైనా సరికొత్త మ్యాప్‌తో వివాదం మొదలుపెట్టింది. సరిహద్దులోని వివాదాస్పద ప్రాంతాలతోపాటు అరుణాచల్‌ప్రదేశ్, అక్సాయ్‌చిన్, తైవాన్, దక్షిణ చైనా సముద్రాలను తమ దేశంలోని భూభాగాలుగా అందులో పేర్కొంది. దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక ఇటీవల దక్షిణాఫ్రియాలో జరిగిన బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీ, షీ జిన్‌పింగ్ కొద్దిసేపు మాట్లాడుకున్నారు. వాస్తవానికి వీరి మధ్య ద్వైపాక్షిక భేటీ ఉంటుందని వార్తలు వచ్చినా అది జరగలేదు.

# ఇస్రో చీఫ్ సోమ్‌నాథ్‌కు ఇండిగో అపూర్వ స్వాగతం




**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** 140 కోట్ల మంది ఆకాంక్షను నెరవేరుస్తూ ఆగస్టు 23న చంద్రయాన్3 జాబిల్లి దక్షిణ ధృవంపై అడుగిడి చరిత్ర సృష్టించింది. శాస్త్రవేత్తల కృషికి ప్రపంచవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయి. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌ను చంద్రుడితో మీ పేరు కూడా ముడిపడి ఉందంటూ ప్రత్యేకంగా మోడీ పొగిడిన విషయం తెలిసిందే. తాజాగా ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఇండిగో విమానం ఎక్కిన వీడియోను సిబ్బంది పంచుకోగా నెట్టింట వైరల్‌గా మారింది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ గురువారం ఇండిగో విమానంలో ప్రయాణించారు. దీంతో విమానం టేకాఫ్‌కు ముందు ఆయనను గౌరవిస్తూ సిబ్బంది ప్రత్యేక అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ రోజు విమానంలో మనతో పాటు ప్రత్యేక వ్యక్తి కూడా ఉన్నారు. మీరు బోర్డులో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. మీకు సేవలందించే అవకాశం రావడం విశేషంగా భావిస్తున్నాం. దేశం గర్వపడేలా చేసినందుకు ధన్యవాదాలు అంటూ ప్రయాణికులంతా చప్పట్లతో ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్ హోస్టెస్ ఆయనకు ఫుడ్ ట్రేతో పాటు ఒక గ్రీటింగ్ కార్డును అందించింది. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. సోదర, సోదరీమణులకు ప్రత్యేకమైన పండుగంటే రాఖీనే. కానీ బిజీ ప్రపంచంలో ఉద్యోగ రీత్యా దూరంగా ఉన్న ఎంతో మంది తోబుట్టువులు రాఖీ పండుగను జరుపుకోలేకపోతున్నారు. కానీ ఇక్కడ ఒక అక్క, తమ్ముడి జంట రాఖీ పండుగను విమానంలో జరుపుకునే అవకాశం లభించింది. ఇందుకు సంబంధించిన వీడియోను ఇండిగో తమ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది ఎంత ఎత్తులో ఉన్న తోబుట్టువులకు ఈ రోజుప్రత్యేకం అని రాసుకొచ్చింది. వీడియోలో విమానం టేకాఫ్ అయ్యేముందు ఇండిగో సిబ్బంది శుభ ప్రయాణికులకు ప్రత్యేకమైన అనౌన్స్‌మెంట్ చేసింది. ఉద్యోగ రీత్యా దూరంగా ఉండటం వల్ల మేము కొన్ని పండుగలు జరుపుకోలేకపోయాం.

కానీ ఈ రోజు నాకు మా సోదరుడికి ప్రత్యేకమైన రోజు. చాలా ఏళ్ల తరువాత కలిసి రక్షాబంధన్ జరుపుకుంటున్నాం అంటూ తన సోదరుడు కెప్టెన్ గౌరవ్‌కు రాఖీ కట్టింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# జమ్ముకాశ్మీర్ రాష్ట్రహోదాకు ఖచ్చితమైన తేదీ చెప్పలేం

## సుప్రీంకు స్పష్టంచేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీకి ఎన్నికలు నిర్వ హించడానికి ఇప్పటికిప్పుడు మేం సిద్ధమేనని కేంద్రం సుప్రీంకోర్టుకు స్పష్టంచేసింది. అయితే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇస్తా మనేది ఇప్పట్లో స్పష్టంచేయలేమని, ఖచ్చిత మైన తేదీని కూడా చెప్పలేమని వివరించింది. సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ ఎన్నికల నిర్వహణకు ఏసమయంలో అయినా సరే మేం సిద్ధంగా ఉన్నామని అన్నారు. జమ్ముకాశ్మీర్ రాష్ట్రహోదా పునరుద్ధరణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అయితేక్రమేపీ అమలుపరుస్తామని అయితే ఖచ్చితమైన తేదీనే రాష్ట్రహోదా ఇస్తామని చెప్పలేమని మెహతా తన వాదనలు వినిపించారు. ముందురోజు విచారణలో సుప్రీం ధర్మాసనం జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇచ్చేందుకు నిర్దిష్టమైన కాలమానం ఏదయినా ఉందా అని ప్రశ్నించారు. కేంద్ర పాలితప్రాంత హోదా అనేది తాత్కాలికమేనని, అయితే రాష్ట్రహోదాపట్ల ఖచ్చితమైన తేదీ చెప్పలేమని, రాష్ట్రహోదాకు అవసరమైన ప్రక్రియను ప్రారంభించినట్లు కేంద్రం తరపున తుషార్ మెహతా వాదనలు వినిపించారు. చీఫ్‌జస్టిస్ డివై చంద్ర చూడ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురు సభ్యుల దర్మాసనం 370వ అధికరణం రద్దుకు సంబంధించి దాఖలయిన అన్ని పిటిషన్లను విచారణచేస్తోంది. ఈ సందర్భంగానే కేంద్రాన్ని వివరణకోరిన ధర్మాసనానికి ఎన్నికలపరంగా ఎప్పుడైనా నిర్వహించేందుకు సిద్ధమేనని కేంద్రం చెప్పింది. పంచాయత్, మున్సిపల్ ఎన్నికల అనంతరం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని అయితే రాష్ట్రన టెన్నికల సంఘం కేంద్ర ఎన్నికల సంఘాలు ఏ ఎన్నికలు ముందునిర్వహించాలన్నది నిర్ణయిస్తాయని సొలిసిటర్ జనరల్ చెప్పారు. ఇక అధ్యాపకుడు జడ్ఎ భట్ సస్పెన్షన్‌కు సంబంధించి సొలిసిటర్‌జనరల్‌మాట్లాడుతూ ఇందుకు సంబంధించి జమ్ము కాశ్మీర్ పాలనా యంత్రాంగానికి కొన్ని సూచనలు అందాయని, తాజా పరిణామాలపై సమాచారం అందాల్సి ఉందని చెప్పారు.

# ఢిల్లీ పిసిసి చీఫ్‌గా అరవింద్ సింగ్ లవ్లీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ఢిల్లీప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా అరవిందర్‌సింగ్ లవ్లీని నియమిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలు జారీచేసింది. అనేక నెలలపాటు అన్నివర్గాలతోను సంప్రదింపులు జరిపిన తర్వాత లవ్లీని పిసిసి అధ్యక్షుడుగా ఎంపికచేసినట్లు కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల శాఖ కార్యదర్శి కెసివేణుగోపాల్ ప్రకటించారు. గురువారం ఉదయమే ఆయన ప్రకటన జారీచేసారు. ఈ చర్య కాంగ్రెస్‌పార్టీ, ఆమ్ ఆద్మీపార్టీలమధ్య ఒప్పందానికి దారితీస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పంపకంలో కూడా ఇరుపాఈర్టీలమధ్య అవగాహన ఏర్పడుతుందని పార్టీ సన్నిహితులు పేర్కొంటున్నారు. పిసిసిచీఫ్‌గా రెండోసాకరి లవ్లీ నియమితులయ్యారు. 2015లో ఒకపర్యాయం ఢిల్లీ యూనిట్ అధ్యక్షుడుగా పనిచేసారు. అయితే ఆయన్ను హైకమాండ్ పదవినుంచి దిగిపోవాలని కోరడంతో ఆయన దిగిపోయారు. ఆ తర్వాత ఆయన బిజెపిలో చేరారు. అయితే కేవలం తొమ్మిదినెలలు మాత్రమే ఆపార్టీలో కొనసాగి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీ రాజకీయాల్లో మంచి సిక్కునేతగా మంచి పలుకుబడి కలిగిననేత. షీలాదీక్షిత్ ప్రభుత్వంలో రవాణా, విద్యాశాఖ, రెవెన్యూ, పట్టణాభివృద్ధి వంటి శాఖలు నిర్వహించారు.

# మణిపూర్‌లో మళ్లీ కాల్పులు

## నలుగురు మృతి.. మరో ఏడుగురికి గాయాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** మణిపూర్‌లో రెండు జిల్లాలు చుర్‌చాంద్ పూర్, విష్ణుపూర్ సరిహద్దు ప్రాంతాల్లో వరుసగా మూడో రోజు కూడా రెండు గ్రూపుల మధ్య పరస్పరం కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ కారణంగా ఒకరోజు క్రితం గాయపడిన ఇద్దరు వ్యక్తులు గురువారం మృతి చెందారని పోలీసులు తెలిపారు. కుకీలు, మెయిటీ మధ్య ఈ నెల 29న వేకువజాము నుంచి కొనసాగుతున్న కాల్పుల ప్రాంతానికి వెళ్లబోతున్న అదనపు భద్రతా బలగాలను విష్ణుపూర్‌లోని మెయిటీ తెగకు చెందిన మహిళల బృందాలను నిలిపివేస్తున్నాయని రక్షణ వర్గాలు తెలిపాయి. కాగా, తీవ్రంగా గాయపడి గురువారం మృత్యువాత పడిన ఇద్దరిలో ఒకరు సంగీత స్వరకర్త ఎల్ఎస్ మాంగ్‌బోయి (42), ఒరొకరిని రిచర్డ్ హెమ్ ఖోలన్ (31) గుర్తించారని వీరిద్దరు చురాచంద్‌పూర్ నివాసులు. తమ లోయ ప్రాంతంలో అక్కడి గ్రామస్థులు మోర్టార్ షెల్స్ కారణంగా గాయ పడ్డారని, తద్వారా అనేకమంది గ్రామరక్షకులు గాయ పడటమో, మృతువ్యాత పడడటతో జరిగిందని కుకీ తెగకు చెందిన గ్రూపులు చెబుతున్నాయి. దీనికి నిరసనగా కుకీ-జో సంస్థ, ఐటిఎల్ఎఫ్ ఫోరం నేతలు చురాచంద్‌పూర్‌లో అత్యవసర బంద్‌కు పిలుపునిచ్చారు. ఖౌసబంగ్, కాంగ్‌వాయి, సుగ్ను ప్రాంతాలు దాడులకు ఆలవాలంగా మారిన దృష్ట్యా దీనికి నిరసనగా అత్యవసర బంద్‌కు పిలుపునిచ్చారు. కాగా, బాధితుల్లో ఒకరైన సంగీత స్వరకర్త మాంగ్‌బోయి కుకీ-జోమి ప్రజల ఉద్యమం సందర్భంగా ఐ గామ్ హిలౌ అనే గీతాన్ని స్వరపరిచాడు. రాష్ట్రంలో గత మే 3న జాతుల మధ్య హింస చెలరేగిన తర్వాత గిరిజన జాతుల్లో ఉద్యమం సందర్భంగా ఆయన ఆ గీతాన్ని స్వర పరిచాడు. ఇదిలా ఉండగా బుధవారం గ్రామ రక్షణలో భాగంగా మాంగ్‌బోయి కాపలా కాస్తుండగా అక్కడ చోటుచేసుకున్న కాల్పుల సందర్భంగా షెల్ అవశేషాలు దూసుకురాగా అతడి తలకు తీవ్రంగా గాయమైంది. అతడిని చికిత్స నిమిత్తం వెంటనే పొరుగు రాష్ట్రమైన మిజోరామ్‌లోని ఐజ్వాల్‌కు తరలించారు. అయితే చకిత్స పొందుతూ మరణించాడని స్థానికుడొకరు తెలిపారు. అంతకు ముందు అక్కడ చెలరేగుతున్న హింస నుంచి రక్షణ కోసం తన ఇద్దరు కూతుళ్లను వారి చదువుల నిమిత్తం ఐజ్వాల్‌కు పంపారు. ఇదిలా ఉండగా.. అదే ప్రాంతంలోని ఖోయిరెంటాక్ వద్ద చోటుచేసుకున్న హింస కారణంగా మంగళవారం ఇద్దరు మృతి చెందగా, మరో 8 మంది గాయపడ్డారు. బుధవారం కూడా కొనసాగిన రెండు జాతుల మధ్య హింసలో భాగంగా జరిగిన కాల్పుల ఘటనలో ఇద్దరు ఇండియన్ రిజర్వు బెటాలియన్ జవాన్లుసహా ఏడుగురు గాయపడ్డారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 50

## మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,167కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,717మంది కోలుకోగా 1522మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,930కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,712కి చేరగా, 80,21,960 మంది వరకు కోలుకున్నారు.1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,214కి చేరింది.అందులో 68,34,254మంది కోలుకున్నారు.71,949మంది మరణించారు.



విదేశీ విద్యకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులతో సీఎం జగన్, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున

# విదేశీ విద్యకు గురుకుల పాఠశాల విద్యార్థులుఎంపిక

## స్వయంగా అభినందించిన సీఎం జగన్

## విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.లక్షనగదు, సామ్‌సంగ్ ట్యాబ్ అందించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,ఆగస్టు31, ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలో ఉన్న విద్యాభ్యాసానికి దేశం వ్యాప్తంగా 30మంది గురుకులాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు.వారిలో ఐదుగురు ఏపీ విద్యార్థులకు చోటు లభించింది.ఎంపికైన అయిదుగురు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలకు చెందిన విద్యార్థులు కావడం విశేషం,ఆ అయిదుగురు విద్యార్థులతో పాటు ఇప్పటికే విదేశాలు చదువులు పూర్తి చేసుకుని వచ్చిన విద్యార్థులు డి,నవీన, ఎస్,జ్ఞానేశ్వరరావు,రోడా ఇవాంజిల్, బి.హసిని, సీహెచ్ ఆకాంక్ష,కె.ఆకాంక్ష, కె.అక్ష, సి.తేజగురువారం సీఎం జగన్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు.వారిని సీఎం జగన్ అభినందించారు.ఒక్కో విద్యార్థిని,విద్యార్థికి ప్రోత్సహ ంగా రూ.లక్ష ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం జగన్ వారికి శాంసర్ ట్యాబ్‌ను అందజేసారు.ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్యూటషన్స్ సొసైటీకి చెందిన విద్యార్థులు కావడం విశేషం.వారిని విదేశీ విద్యకు అనుగుణమై ఆహార్యంలో తనను కలుసుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేసారు.ప్రతి పేద కుటుంబానికి చెందిన విద్యార్థి,.విద్యార్థిని అంతర్జాతీయ నైపుణ్యతను,విద్యను అభ్యసించాలని ఆయన వ్యాఖ్యానించారు.విద్యార్థుల కుటుంబ నేపథ్యం, విద్యా వివరాలను ఒక్కొక్కరిని సీఎం జగన్ అడిగి తెలుసుకున్నారు. యుఎస్ ఏలో చదువులు పూర్తయి వచ్చిన తరువాత కుడా వారి చదువుల కొనసాగించేలా వారిని పర్యవేక్షించాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి జి.జయలక్ష్మి, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి ఆర్.పావనమూర్తి., ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ పశ్చిమగోదావరి డీసీవో ఎన్ సంజీవరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎస్వీమ్యూజియంకు ఎన్ఆర్ఐ భక్తురాలు పురాతన వస్తువులు విరాళం

**తిరుమల,ఆగస్టు31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అధునాతనంగా అభివృద్ధి చేస్తున్న ఎస్వీ మ్యూజియంలో పురాతన వస్తువులు ప్రద ర్శనకు వీలుగా ఎన్ఆర్ఐ భక్తురాలు వింజమూరి సంధ్య లక్షల రూపాయలు విలువచేసే పురాతన వస్తువులు విరాళంగా అందజేశారు. గురువారం ఉదయం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి అందించారు. డాక్టర్ వింజమూరి వరదరాజ అయ్యంగార్ కర్నాటక సంగీత విద్వాంసుడు. టిటిడి ఉత్సవాల్లో పలు ప్రదర్శనలిచ్చారు. అన్నమాచార్య ఉత్సవాలు ప్రారంభించినప్పటి నుండి ప్రముఖ సంగీత విద్వాంసులుగా ఉన్నారు. ఎంఎస్ సుబ్బులక్ష్మి, వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మతో కలసి పనిచేశారు వీరు ఉపయోగించిన సేకరించిన వాటిలో తంబూరాలు, వేణువులు సంగీత పరికరాలతో ,వారు పూజించిన పంచలోహ నమ్మాళ్వార్ విగ్రహం, చిన్నభగవద్గీత, వెండితో చేసిన వేంకటేశ్వరస్వామి, అమ్మవార్ల పటాలు. దంతపు నగిషీలు చెక్కిన కలాఖండాలు ఆయన కుమాన్తు వింజమూరి సంధ్య ఎస్వీ మ్యూజియానికి అందజేశారు.

# ఐ.టిడిపి కో-ఆర్డినేటర్ అర్థరాత్రి వేళ అరెస్టు

## పోలీసులు సివిల్ డ్రెస్సులో వచ్చి కిడ్నాపర్లుగా ప్రవర్తించారంటూ కుటుంబసభ్యుల ఆరోపణ

దాచేపల్లి (పల్నాడుజిల్లా), ఆగస్టు 30, ప్రభాతవార్త: ఐ.టిడిపి కో-ఆర్డినేటర్ కొప్పుల నాగేశ్వరరావును అర్థరాత్రి సమయంలో పోలీసులు మఫ్టీలో వచ్చి తీసుకెళ్ళడం దాచేపల్లి మండలంలో చర్చనీయంగా మారింది. వివరాల ప్రకారం ఐ టిడిపి కో-ఆర్డినేటర్ కొప్పుల నాగేశ్వరరావు సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ అధికార పార్టీ అవినీతి అక్రమాలను సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతుండటంతో అధికార పార్టీ ఆయన్ని కంట్రోలు చేసే ఒదుకు అర్థరాత్రి అరెస్టు చేశారు. గత అర్థరాత్రి సమయంలో ఇక్కడి నారాయణపురంలోని కొప్పుల నాగేశ్వరావు నివాసం ఉంటున్న అపార్ట్‌మెంటులోకి వెళ్లటానికి గోడ దూకి వాచ్‌మెన్‌ను నాగేశ్వరరావు ఇల్లు చూపించాలని మఫ్టీలో ఉన్న పోలీసులు హెచ్చరించారు. 1వ ఫ్లోర్‌లో వెళ్ళి చూడగా ఇతను కాకపోవటంతో 3వ ఫ్లోర్‌లో కొప్పుల నాగేశ్వరరావు ఇంటిని చూపగా బెల్ కొట్టగానే నాగేశ్వరరావు డోర్ తీసి రాగా ఒక్కసారిగా నలుగురు సివిల్ డ్రెస్‌లో అతనిని చుట్టుముట్టి బలవంతంగా కిందకు తీసుకెళ్ళి ప్లాన్ ప్రకారం తెచ్చుకున్న కారులో ఎక్కించుకుపోయారు. దీంతో నాగేశ్వరరావు భార్య, తల్లిదండ్రులు హుటాహుటిన 100కు కాల్ చేయగా 2గంటల ప్రాంతంలో మీ భర్త పిడుగురాళ్ళ పోలీస్ స్టేషన్ లో ఉన్నారని సమాచారం ఇచ్చారు.ఇదిలా ఉండగా, కొప్పుల నాగేశ్వరావు భార్య మీడియాతో మాట్లాడుతూ తన భర్తలపై కేసులు ఉంటే తెలియజేయాలని,కానీ ఇలా అర్థరాత్రి యూనిఫామ్ లేకుండా దొంగల్లా పోలీసులు వ్యవహరించడం భయాందోళనకు గురయ్యామన్నారు. పోలీసులు తీరు కిడ్నాపర్లుగా వ్యవహరించారన్నారు. దాచేపల్లి పట్టణంలో ఐటిడిపి కో-ఆర్డినేటర్ కొప్పుల నాగేశ్వరావు కిడ్నాప్ చేశారనటంతో వాస్తవం లేదని పిడుగురాళ్ళ పట్టణ సిఐ పి.వి.ఆంజనేయులు అన్నారు. పిడుగురాళ్ళలో 2021-22వ సంవత్సరంలో తెదేపా తరుపున జరిగిన ర్యాలీలో కొప్పుల నాగేశ్వరరావు కూడా నిందితుడని, ఎన్నిసార్లు సమాచారం పంపినా స్పందించకపోవటంతో దాచేపల్లిలో తన నివాసంలో ఉన్నాడని, సమాచారంతో అరెస్టు చేయడం జరిగిందని, 41ఏ నోటీసులు జారీ చేసి నాగేశ్వరరావును విడుదల చేయడం జరుగుతుందని కొందరు కావాలని దీనిని పక్కదోవ పట్టించి షోషల్ మీడియాలో రౌడీలు,కిడ్నాప్ అని తప్పుడు సమాచారం పంపారన్నారు.

# భక్తులకు సేవచేసే భాగ్యం పూర్వజన్మసుకృతం - టిటిడి బోర్డు సభ్యుడు వెంకటసుబ్బరాజు

**తిరుమల,ఆగస్టు31ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామి భక్తులకు సేవచేసే భాగ్యం కలగడం పూర్వజన్మసుకృతమని టిటిడి బోర్డు సభ్యుడు గోకరాజు వెంకటసుబ్బరాజు తెలిపారు. 53వ టిటిడి ధర్మకర్తలమండలిలో సభ్యుడుగా నియమితులైన ఆయన గురువారం ఉదయం దేవుని చెంత ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనాంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాథ్, లోకనాథం, గోవిందరాజన్ శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటాన్ని అందించారు.

# ఈ నెలాఖరు వరకు గుంతకల్లు-మంత్రాలయం ప్రత్యేక పాసింజర్ రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 31 ప్రభాతవార్త** కర్నూలు జిల్లా మంత్రాలయంలో వెలసిన శ్రీ గురు రాఘవేంద్ర స్వాముల వారిని దర్శించాలనుకునే యాత్రికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ప్రస్తుతం నడుపుతున్న గుంతకల్లు- మంత్రాలయం- గుంతకల్లు ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెలాఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07411 ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 30 వరకు పొడిగించగా, మంత్రాలయం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్07412 ప్రత్యేక పాసింజర్‌ను అక్టోబర్ 01 వరకు పొడిగించారు.



# సంతృప్తికరంగా టిటిడి సౌకర్యాలు - రాష్టమంత్రి శ్రీనివాసవేణుగోపాలకృష్ణ

**తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు టిటిడి మంచి సౌకర్యాలు కల్పిస్తోందని, సామాన్యభక్తులకు సంతృప్తికర దర్శనం చేయిస్తోందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లోనూ సామాన్య భక్తులకుయ పెద్దపీటవేస్తున్నారని అన్నారు. గురువారం ఉద యం కుటుంబంతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌దర్శనంలో ఆలయం లోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పౌర్ణమి గిరి ప్రదక్షిణల్లో కాలబైరవుడు

**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 31, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలను గురువారం గిరి ప్రదక్షణలో భాగంగా లోక కళ్యాణార్థం నగర వీక్షణకు ఘాట్‌రోడ్డు కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రచార రధములో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్లకు వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం కొబ్బరికాయలు కొట్టి, పూలు, పండ్లు సమర్పణ అనంతరం రధయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా భక్తుల అడుగడుగు కర్పూర హారతి నీరాజనాలు, ఫల సమర్పణలతో మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుంది. ఇందులో విశేషంగా చెప్పుకోవలసిన విషయం కాలబైరవుని ప్రతిరూపమైన శునకము మొదటి నుండి చివరి వరకు ప్రతిసారి గిరి ప్రదక్షిణలో పాల్గొనడం విశేషము. గిరి ప్రదక్షిణలో అడుగడుగున భక్తులు విరివిగా పాల్గొని స్వామి అమ్మవార్ల విశేష ఆశీర్వచనాలు అందుకున్నారు.

**- పవిత్రోత్సవాలు :**

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు నిర్వహించిన పవిత్రోత్సవాల్లో మొదటి రోజు శ్రావణ పౌర్ణమి గురువారం ఉదయం 8 నుండి 11గంటల వరకు మండపారాధన, సర్వప్రాయశ్చిత్త విధి తత్తత్ దేవతారాధన నిర్వహించారు. శుక్రవారం ఉదయం 8 నుండి 10 గంటల పవిత్రోత్సవాల సందర్భంగా సర్వ ప్రాయశ్చిత్త విధి తత్తత్ శాంతిక పౌషిక హోమాలు, కూష్మాడ బలి, ఉదయం 10.30లకు పూర్ణాహుతి, కలశోద్వాసన మార్చన, మహదాశీర్వచనంతో పవిత్రోత్సవాలు సంపూర్ణమవుతాయి.



గిరి ప్రదక్షిణలో ఆలయ వివిధ విభాగాల అధికారులు, వైదిక సిబ్బంది

**- శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంలో ప్రముఖులు :**

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మరియు సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కుటుంబ సభ్యులతోను, రాష్ట్ర దేవదాయ కమీషనర్ ఎస్ సత్యనారాయణ'లు రాగా వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# సీమ మీదుగా వేళాంగిణి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 31 ప్రభాతవార్త** తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నంలో వెలసిన వేలాంగిణి మాత వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని రైల్వే శాఖ, ర ఆయలసీమ జిల్లాల మీదుగా ముంబై ఎల్‌టిటి- వేళాంగిణి- ముంబై ఎల్‌టిటిల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై ఎల్‌టిటి-వేళాంగిని ప్రత్యేక రైలు : ముంబై ఎల్‌టిటి నుంచి వేళాంగిణి వెళ్లే నెంబర్ 01163 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సెప్టెంబర్ 06 బుధవారం మధ్యాహ్నం 01:40 గంటలకు బయల్దేరి, థానే 02:00/03, కళ్యాణ్ 2:30/33, లోనవాల 03:55/58, పూణె 04:55/7:00, డోన్డ్ 06:30/35, షోలాపూర్ 09:50/55, గుల్బర్గా అర్థరాత్రి 12:47/50, వాడి 02:40/45, రాయచూరు తెల్లవారు జామున 05:18/20, మంత్రాలయం 05:39/40, గుంతకల్లు ఉదయం 07:25/30, తాడిపత్రి 09:00/02, కడప 10:18/20, రేణిగుంట మధ్యాహ్నం 12:35/40, కాట్పాడి 03:10/15, వెల్లూరు కంటోన్‌మెంట్ 03:23/25, తిరుణ్ణామలై సాయంత్రం 05:10 /12, విల్లుపురం 07:00/15, కడలూరు పోర్ట్ రాత్రి 8:18/20, చిదంబరం 8:40/50, సర్కాజీ 09:08/10, మైలథుత్రాయి 09:30/32, తిరువారూర్ 10:25/11:00, నాగపట్నం 11:40/12:00, వేళాంగిణికి గురువారం అర్థరాత్రి (తెల్లవారితే శుక్రవారం) 12:30 గంటలకు చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో వేళాంగిణి నుంచి ముంబై ఎల్‌టిటికు బయల్దేరే నెంబర్ 01164 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు వేళాంగిణి నుంచి సెప్టెంబర్ 08న, శుక్రవారం రాత్రి 11:50 గంటలకు బయల్దేరి, నాగపత్నం అర్థరాత్రి 12: 15/35, తిరువారూర్ 01:10/40, మైల థుత్రాయి తెల్లవారుజామున 02:58/3:00, సర్కజీ 3:23/24, చిదంబరం 03:42/44, కడలూరు పోర్ట్ 04:18/20, విల్లూపురం 05:40/50, తిరువణ్ణామలై ఉదయం 06:50/52, వెల్లూరు కంటోన్‌మెంట్ 09:20/22, కాట్పాడి 09:50/55, రేణిగుంట 11:35/40, కడప మధ్యాహ్నం 01:23/24, తాడిపత్రి 02:59/03:00, గుంతకల్లు సాయంత్రం 04:15/25, మంత్రాలయం 05:28/29, రాయచూరు 05:58/6:00, వాడి రాత్రి 08:30/35, గుల్బర్గా 09:05/10, షోలాపూర్ 11:05/10, డోన్డు తెల్లవారుజామున 02:00/03, పూణె 03:15/20, లోనవాల 04:30/35, కళ్యాణ్ 06:27/30, థానే 06:47/50, ముంబై ఎల్‌టిటికు సెప్టెంబర్ 10న ఆదివారం ఉదయం 7:00 గంటలకు చేరుకుంటుంది.

# వైఎస్సార్సీకి దుప్పలపూడి సర్పంచ్ సావిత్రి రాజీనామా

## - ఆమెతో పాటు 5గురు వార్డు సభ్యులు రాజీనామా

## - ఎమ్మెలే వేధింపులు తట్టుకోలేక రాజీనామాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు31, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం దుప్పలపూడి సర్పంచ్ నల్లమిల్లి సావిత్రి వైసిపి పార్టీకి రాజీనామా చేశారు. ఆమెతో పాటు మరో 5గురు వార్డు సభ్యులు రాజీనామా చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి రాజకీయ వేధింపులు భరించలేక పార్టీకి రాజీనామా చేస్తున్నామని విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. ఉపసర్పంచ్ ఒక వార్డు సభ్యుడు రాజీనామా చేయడంతో గ్రామంలో ఇటీవల ఉప ఎన్నికలు నిర్వహించారు. టిడిపి నుంచి వైసిపిలో చేరిన వల్లభ శెట్టి సతీష్ ఎన్నికల్లో ఎమ్మెల్యే మద్దతుతో ఇద్దరు వార్డు సభ్యులను నిలబెట్టి గెలిపించుకున్నారు. వారిలో ఒకరికి ఉప సర్పంచ్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించగా తాము సూచించిన వారికే పదవి ఇవ్వాలని సర్పంచ్ వర్గీయులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సర్పంచ్‌తో పాటు ఆమె వర్గానికి చెందిన 5గురు వార్డు సభ్యులు వైసిపికీ రాజీనామా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సావిత్రి ఆమె భర్త నల్లమిల్లి అబ్బన్న రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2013 నుంచి సర్పంచ్‌గా పనిచేస్తున్నానని గతంలో టిడిపి ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధికి సహకరించారని ప్రస్తుతం సొంత పార్టీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి తన బంధువులకు దుప్పలపూడి పంచాయతీపై పెత్తనం అప్పగించి తమను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ పదవి కోసం తాను అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు సృష్టించి చెక్ పవర్ రద్దు చేయించి సస్పెండ్ చేయించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. సొంత పార్టీ వారే తమను కాటు వేస్తారని అనుకోలేదని అబ్బన్న రెడ్డి ఆగ్రహంతో పాటు ఆవేదనతో తెలిపారు.

# 470 కేజీల వెండితో జనసేనాని పవన్ చిత్రపటం ఏర్పాటు



**నెల్లూరు,ఆగస్టు31 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినత్సోవాన్ని పురస్కరించుకుని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగర జనసేన పార్టీ అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు 470 కేజీల వెండి ఆభరణాలతో పవన్ చిత్రపటాన్ని ఏర్పాటుచేయించారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు తమ అధినేత మీద ఉన్న ప్రేమతో ఈ ఆలోచన కార్యరూపం దాల్చిందన్నారు. ఇందుకోసం కేరళ నుండి సురేష్ అనే కళాకారుడిని, అతని 4 అనుచరులతో ప్రత్యేకంగా పిలిపించటం జరిగిందని, ఈ ఐదు కళాకారులు సుమారు 20 గంటలు కష్టడి ఈ చిత్రానికి ప్రాణం పోయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పవన్‌కు ఆయన ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ అధినేతను ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలి

## అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ కౌన్సిలర్ మనోహర్



**జగ్గయ్యపేట, ఆగస్ట్ 31, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో అక్రమ లేఅవుట్లు పెరిగిపోయాయని, అధికారులు సరైన చర్యలు తీసుకోకపోతుండటంతో కార్యాలయానికి రావల్సిన ఆదాయానికి గండి పడుతోందని అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఐదవ వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్ ప్రభుత్వ సిబ్బంది పనితీరులను నిశితంగా విమర్శించారు. తహసీల్దార్ మన్నే సూర్యారావుకు ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. గురువారం మనోహర్ విలేకరులతో మాట్లాడుతూ పట్టణ ప్రణాళికశాఖ సిబ్బంది పనితీరులు సంతృప్తిగా లేవన్నారు. అక్రమ లేఅవుట్లపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో కూడా తాను ప్రశ్నించానని, అయినా ఇంత వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు కన్పించటం లేదని అన్నారు. పట్టణంలోని కోదాడ రోడ్‌లో ఆర్ఎస్ నెం.102, 103, 104, 105, 106 నెంబర్లలో దాదాపు ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని గ్రావెల్ తోలించి అనుమతుల్లేకుండా ల్యాండ్ కన్వర్షన్ ఫీజులు చెల్లించకుండా ప్లాట్లు వేసి వ్యాపారాలకు పాల్పడుతున్నారని వివరించారు. అసలు పట్టాదారులు ఎవరు, మున్సిపల్ అనుమతుల కోసం ఖజానాకు ఏమైనా చెల్లించారా లేదా విచరణ జరిపించాలని కోరారు. ప్రభుత్వానికి 10 శాతం అంటే 50 సెంట్లకు సుమారు రూ.2.50 కోట్ల విలువగల భూమిని కాపాడేవారు ఎవరు అంటూ ప్రశ్నించారు. తహసీల్దార్ అయినా ఈఅవినీతిపై విచారణ జరుపాలని లేఖ ద్వారా లిఃతపూర్వకంగా ఫిర్యాదు అందజేసినట్లు పేర్కొన్నారు. కాగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ సిబ్బందిలో 41 మంది ఎక్కడ పనులు చేస్తున్నారు, మస్తరు (హాజరు) నమోదు ఏవిధంగా చేస్తున్నారు, చాలా మంది నాయకుల ఇండ్ల వద్ద పనులు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి వీటిపై విచారణ చెయ్యాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కూడా మనోహర్ ప్రశ్నించిన విషయం తెలిసిందే ! కాగా పట్టణ ప్రణాళికశాఖ ద్వారా అనధికార లేఅవుట్లను గుర్తిస్తూ వాటిపై తగిన చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ మల్లేశ్వరరావు తెలిపారు.

# రైల్వే చరిత్రలో తొలిసారిగా మహిళను వరించిన రైల్వే బోర్డు చైర్మన్ /సిఇఒ పదవి

## జయ వర్మ సిన్హా నియామకాన్ని ఆమోదించిన కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 31 ప్రభాతవార్త** భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖలో తొలి ఉద్యోగ, అత్యున్నత అధికారి అయిన రైల్వే బోర్డు చైర్మన్/ముఖ్య కార్యనిర్వహణాధికార పదవి దాదాపు 105 సంవత్సరాల రైల్వే బోర్డు సుధీర్ఘ చరిత్రలో తొలి సారిగా మహిళలకు వరించింది. రక్షాబంధన్ నాడే రైల్వే మంత్రిత్వ శాఖలో మహిళలకు అత్యున్నత పదవి లభించడం విశేషం. ఇంల్వే బోర్డు చైర్మన్‌గా పని చేసిన అనిల్‌కుమార్ లహోటి గురువారం ఉద్యోగ విరమణ గావించారు.

దీతో ఆయన స్థానంలో ప్రస్తుతం రైల్వే బోర్డులో, ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీసులో నిర్వహణ, వ్యాపారాబి .వృద్ధి విభాగంలో మెంబర్‌గా పని చేస్తున్న, యుపిఎస్‌సి 1986వ బ్యాచ్ ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీసు (ఐఆర్‌టిఎస్) అధి కారిణి జయ వర్మ సిన్హా నియామకా న్ని, కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం నియామకాల క్యాబి నెట్ కమిటీ ఆమో దించినట్లు అపాయింట్‌మెంట్ క్యాబి నెట్ కమిటీ కార్యదర్శి దీప్తి ఉమాశంకర్ ఆదేశాలు జారీ చేశారు. జయవర్మ సిన్హా నేటి నుంచి (ఈ ఏడాది సెప్టెంబర్ 01 నుంచి) 2024 ఆగస్టు 31 వరకు రైల్వే బోర్డు చైర్మన్/సిఇఒగా కొనసాగుతారని దీప్తి ఉమాశంకర్ తమ ఆదేశాల్లో పేర్కొన్నారు. 19 88లో తన శిక్షణ కాలం అనంతరం జయ వర్మ సిన్హా ఆపరేటింగ్, కమర్షియల్ విభాగాలలో వివిధ జోన్లు డివిజన్‌లలో, ప్రాంతాలలో వివిధ హోదా ల్లో సామర్థ్యాలను కనబర్చి అంచెలంచెలుగా ఎదుగుతూ రైల్వే శాఖలో శిఖరాగ్ర పదవి ఆయన రైల్వే బోర్డు చైర్మన్/సిఇఒ స్థానానికి చేరుకున్నారు.

# బెజవాడ బస్టాండ్‌లో ఒకరి నుండి డ్రగ్ స్వాధీనం

## బెజవాడకు సంబంధం లేదన్న పోలీసు అధికారులు

**విజయవాడ క్రైం,ఆగస్టు 31,ప్రభాతవార్త** సాధారణ తనిఖీలలో భాగంగా బుధవారం కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి లోని పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో తూర్పుగోదావరి జిల్లా,రాజవోలు,అభ్యుదయ కాలనీకి చెందిన నడింపల్లి అభిషేక్ వర్మ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించి అతని వద్ద నుండి 3.42 గ్రాముల కవర్‌లో ఉన్నఎండిఎంఎ డ్రగ్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.అభిషేక్ వర్మ 2020లో బిటెక్ వరకు చదువుకొన్నాడు. చదువుకొనే సమయంలో గంజాయి తాగే అలవాటు అయ్యింది. గత ఆరు నెలలుగా అతను తన స్నేహితులతో కిలసి గంజాయి,ఎండిఎంఎ డ్రగ్‌ను త్రాగుతున్నాడు. సదరు గంజాయిని రాజమండ్రి చుట్టు పక్కల ప్రాంతాల్లో గంజాయి అమ్మే వ్యక్తుల వద్ద నుండి కొనుగోలు చేసి తాగేవాడు. గత కొంతకాలంగా తన చిన్న నాటి మిత్రుడు ఎండిఎంఎ డ్రగ్‌ను విక్రయిస్తున్నట్లు తెలుసుకొని, అతని వద్ద కొనుగోలు చేసేవాడు. ఆ డ్రగ్‌ను అతను బెంగుళూర్‌లో అతనికి తెలిసిన వ్యక్తి నుండి కొనుగోలు చేసి రాజమండ్రిలో వీళ్ళకు ఇచ్చేవాడు. అతను కూడ రాజమండ్రిలో నివసించేవాడు. అతను ఎండిఎంఎ డ్రగ్ తీసుకురాడానికి బెంగుళూరు వెళ్ళి వస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో సదరు అభిషేక్ వర్మ తనకి తన స్నేహితులు త్రాగడినికి ఎండిఎంఎ డ్రగ్ లేకపోవడంతో దానిని కొనుగోలు చేయాలని ఈ నెల 27న తన చిన్ననాటి స్నేహితుడుకి ఫోన్ చేసి ఎండిఎంఎ డ్రగ్ కావాలని అడిగ్గా,అతను బెంగుళూరులో ఉన్నానని, బెంగుళూరు వస్తే ఇస్తానని చెప్పాడు. అదే రోజు రాజమండ్రి నుండి బస్సులో బయలుదేరి బెంగుళూరు చేరుకొని అక్కడ తన చిన్ననాడి స్నేహితునికి రూ.10వేలు ఇచ్చి సుమారు 3.42 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్‌ను కొనుగోలు చేసి తిరిగి రాజమండ్రికి తీసుకెళ్ళే క్రమంలో విజయవాడ బస్టాండ్‌లో పోలీసు వారిని చూసి పారిపోతుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. ఈ డ్రగ్స్‌కు విజయవాడకు ఏ విధమైన సంబంధం లేదని, ఇది కేవలం రాజమండ్రికి చెందిన వ్యక్తి డ్రగ్స్ కోసం బెంగుళూరు వెళ్ళి అక్కడ కొనుగోలు చేసి తిరిగి విజయవాడ మీదుగా రాజమండ్రి వెళ్ళుతున్న విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారని తెలిపారు.

# ఎపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం నిరసనకు మరో తేది తెలపాలి :హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం శుక్రవారం(సెప్టెంబర్ 1) తలపెట్టిన నిరసనను మరో రోజున జరుపుకునేందుకు తేది చెప్పాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది.తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.తమ సమస్యలను పరిష్కరించేంచాలని కోరుతూ సెప్టెంబరు1న ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం చలో విజయవాడకు పిలుపునిచ్చింది.అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం భావించిన ఆందోళనకు పోలీసులు అనుమతిని నిరాకరించారు.దీంతో ఆందోళనకు అనుమతిని ఇవ్వాలని కోరుతూ ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం ఏపీ హైకోర్టును ఆశ్రయించింది.ఉద్యోగులు తమ ఆందోళనకు తొలుత పోలీసులు అనుమతిచ్చారని, ఆ తరువాత నిరాకరించారని ఉద్యోగుల తరపు న్యాయవాది ఇంద్రనీల్ వాదనలు వినిపించారు. నిబంధనల ప్రకారమే నిరసన తెలుపుతామని చెప్పినా పోలీసులు పట్టించుకోకుండా అనుమతి రద్దు చేసారని కోర్టు దృష్టికి తెచ్చారు.గతంలో చలో విజయవాడ పేరుతో ఆందోళన నిర్వహించినప్పుడు నగరంలో జనజీవనం స్తంబించిందని,ఉద్యోగుల ఆందోళనకు అనుమతి ఇవ్వొద్దని ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టును కోరారు.ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం పరిమితులకు లోబడి అనుమతులు ఇస్తామని తెలిపింది.ఆందోళనలో పాల్గొనే ఉద్యోగుల ఐడీ కార్డులు చూపాలని, పరిమిత సంఖ్యను సూచించింది.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తాజా చిత్రం 'మ్యాడ్'

సూర్యదేవర నాగవంశీ తెలుగు చిత్రసీమలో అగ్రనిర్మాతల్లో ఒకరిగా ఎదిగారు. సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుటుంబ నుంచి వచ్చిన ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, గొప్పపేరు సంపాదించుకున్నారు. వరుస సినిమాలతో దూసుకు పోతున్న సితార సంస్థ వైవిధ్యమైన చిత్రాలను అందిస్తోంది.. అలాగే, సూర్యదేవర నాగవంశీ తన నిర్మాణ సంస్థ ద్వారా ప్రతిభావంతులైన దర్శకులకుఅవకాశాలు ఇవ్వటంపై దృష్టి సారించారు. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సతీమణి సాయి సౌజన్య సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ తెలుగులోఒ నాణ్యమైన సినిమాకు పర్యాయ పదాలుగా మారాయి. ఈ సంస్థలు ఇతర భాషలతోపాటు పాన్‌ఇండియా మార్కెట్‌లోకి ప్రవేశం



చాయి.. తాజాగా సూర్యదేవర నాగవంశీ రక్షాబంధన్ సందర్భంగా తమ సంస్థ నుంచి ఒక ప్రత్యేక చిత్రాన్ని ప్రకటించారు. చినబాబు కుమార్తె, నాగవంశీ సోదరి హారిక సూర్యదేవర ఈకొత్త చిత్రం ప్రొడక్షన్ నెం18లో నిర్మాతగా పరిచయం అవనుండటం విశేషం. నాగవంశీ సమర్పిస్తున్న ఈచిత్రాన్ని సాయిసౌజన్య, హారిక సూర్యదేవర నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి మ్యాడ్ అనే టైటిల్‌ను ఖరారుచేశారు.నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ శ్రీ గౌరి ప్రియారెడ్డి, అననతిక సునీల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఈచిత్రంలో నటిస్తున్నారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.




# అశోక్ గల్లాకు జోడీగా మిస్ ఇండియా మానస వారణాసి

హీరో చిత్రంతో గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చిన సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన రెండో సినిమా అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు. అశోక్ గల్లా 2 చిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు. లలితాంబిక ప్రొడక్షన్స్ నంబర్1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్)' సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. కె.సాగర్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ఈచిత్రం లో అశోక్ గల్లాకు జోడీగా మిస్ ఇండియా 2020 మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది.. గురువారం ఫస్ట్‌లుక్ పోస్టర్ ద్వారా ఆమెను సత్యభామగా పరిచయం చేశారు. ట్రెడిషినల్ గెటప్‌లో హాఫ్ శారీలో ఆమె అందంగా కన్పిస్తోం ది.. ఫ్లజెంట్ స్టైల్ ఆమె పాత్రకు మరింత ఎలిగెన్స్‌ని జోడిస్తోంది. అశోక్ గల్లా పుట్టిన రోజు సందర్భంగా ఆయన పాత్రను పరిచయంచేస్తూ గతంలో మేకర్స్ ఒక గ్లింప్స్‌ను విడుదల చేశారు. అశోక్ గల్లాని యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది.. ఈచిత్రంలో అశోక్‌గల్లా రగ్గడ్, మాస్ లుక్‌లో కన్పించ నున్నారు. బీమ్స్ సిసి రోలియో సంగీతం అందిస్తు న్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ జరుగుతోంది.



# 'మన్ను బాయ్' రిలీజ్ డేట్



అద్భుతమైన ప్రాజెక్టులను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అభిషేక్ పిక్చర్స్ అభిషేక్ నామా, వెరీ టాలెంటెడ్ ఆదిత్య గంగసానిని హీరోగా పరిచయం చేస్తూ కొత్త చిత్రాన్ని ప్రకటిం చారు. ప్రణయ్ మైకల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుంది. దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు ఈచిత్రానికి మన్ను బాయ్ అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. గురువారం సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. మాస్ అవతార్‌లో ఆదిత్య గంగసాని కన్పించారు. ఆదిత్య డ్రమ్స్ కొడుతూ కన్పించారు. ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంటోంది. ఈచిత్రానికి యంగ్ టాలెంట్ టీం పనిచేస్తోంది.అబే సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 8న ఈచిత్రం రాబోతోంది.

# కేథరిన్ థెరిసా, సందీప్ మాధవ్ జంటగా



జార్జిరెడ్డి, వంగవీటి వంటి వరుస విజయాలతో దూసుకెళ్తున్న వెర్సటైల్ యాక్టర్ సందీప్ మాధవ్ మరొక డిఫరెంట్ చిత్రంతో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు.. ఇద్దరమ్మాయి లతో, సరైనోడు, రీసెంట్‌గా వాల్తేరు వీరయ్య వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన గ్లామరస్ బ్యూటీ కేథరిన్ థెరిసా ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీ మహా విష్ణువు మూవీస్ , పల్లి పైడ య్య ఫిలిమ్స్ పతాకాలపై సోమ విజయ్ ప్రకాష్ నిర్మాణంలో టాలెంటెడ్ దర్శకుడు అశోక్ తేజ దర్శకత్వంలో దావులూరి జగదీష్, పల్లి కేశవరావు సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 చిత్రం ఫస్ట్‌షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. నిర్మాతల్లో ఒకరైన దావులూరి జగదీష్ మాట్లాడుతూ, కేథరిన్, సందీప్ మాధవ్ కాంబినేషన్‌లో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రాబోతోందన్నారు. పవర్‌ఫుల్ పోలీసు క్యారెక్టర్‌లో సందీప్ మాధవ్ నటిస్తున్నాడని అన్నారు. చివరి షెడ్యూల్‌ను సెప్టెంబర్ 4 నుంచి ప్రారంభించి కంటిన్యూగా జరపాలని ప్లాన్ చేశామన్నారు. టైటిల్‌ను సెప్టెంబర్ 6న ప్రకటించనున్నామని అన్నారు. అద్భుతమైన క్వాలిటీతో ప్రేక్షకులు థ్రిల్ ఫీలయ్యేలా రూపొందిస్తున్నామని తెలిపారు.

# సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్



ఎట్టకేలకు ఎన్నో రోజులుగా అభిమానులు,ప్రేక్షకులు ఎదురుచూసిన సమయం వచ్చేసింది.. వారి నిరీక్షణకు తెర పడింది.గురువారం షారూఖ్‌ఖాన్ హీరోగా నటించిన భారీ బడ్జెట్ మూవీ జవాన్ ట్రైలర్ విడుదలైంది.. బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూఖ్ నటిం చిన చిత్రం జవాన్.. అట్లీ దర్శకుడు.. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటించింది. విజయ్ సేతుపతి ప్రతినాయ కుడిగా కన్పించనున్నారు. గురువారం నయనతార ఇన్‌స్టాగ్రామ్‌లోకి అడుగుపెట్టారు. ఇది ఆమె అభిమా నులకు ఎంతో ఆనందకరమైన విషయం. అయితే ఆమె ముందుగా అందులో జవాన్ ట్రైలర్‌ను పోస్ట్‌చేయటం అందరికి రెట్టింపుసంతోషాన్ని ఇచ్చింది.శుక్రవారం నుంచి ఈసినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 7న ఈచిత్రం హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో ఈచిత్రాన్ని గౌరీఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.


# విశ్వక్‌సేన్ యాంకర్‌గా..



ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' సరికొత్త కంటెంట్‌తో రాబోతున్నామని పేర్కొంది.. రియాలిటీ షో ఫ్యామిలీ ధమాకా..ను ప్రేక్షకులకు అందించనుంది.. సెప్టెంబర్ 8నుంచి ఈ షో స్ట్రీమింగ్ కానుంది..ప్రేక్షకుల్లో ఉత్తేజాన్ని పెంచేలా భావోద్వేగాలు, సవాళ్ల కలయికతో ఉండ బోతోందని పేర్కొన్నారు. కుటుంబాల మధ్య అనుబంధాలను తెలియజేసేలా ఉండేఈ షోకు ప్రముఖ యువ హీరో విశ్వక్‌సేన్ హోస్ట్‌గా కన్పించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఫ్రిమాంటిల్ ఇండియా నిర్మిస్తోంది. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఆహా ఫ్యామిలీ ధమాకాతో నేను హోస్ట్‌గా మారటం మర్చిపోలేని అనుభూతి అన్నారు. ఎంతోథ్రిల్లింగ్‌గా ఉందన్నారు. ఈ షో ద్వారా ఎన్నో కుటుంబాలను కలిశానని, చాలా ఆనందంగా ఉందనానరు. కార్యక్రమంలో సీనియర్ వైస్‌ప్రెసిడెంట్, నాన్‌సబ్‌స్క్రిప్షన్ రెవెన్యూ బిజినెస్, కంటెండ్ హెడ్ వాసుదేవ్ కొప్పినేని, ఫ్రిమాంటల్ ఇండియా ఎండి ఆరాధనా బోలా తదితరులు మాట్లాడారు.




## జీబ్రా.. డబ్బింగ్ పనులు



టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జీబ్రా... పద్మజ ఫిలింస్ ప్రై.లి , ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్‌ఎస్‌రెడ్డి బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రియా భవానీశంకర్, జెన్నిఫర్ పిసినాటో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలకపాత్రలో నటిస్తున్నారు. తాజాగా హీరో సత్యదేవ్ జీబ్రా డబ్బింగ్ స్టార్ట్‌చేశారు. ఈసందర్భంగా స్టూడియో నుంచి డబ్బింగ్ చెబుతున్న ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ఇదివరక ఎన్నడూ చూడని ఆర్థిక నేరాల నేపథ్యంలో యదార్థ సంఘటన స్ఫూర్తితో ఈచిత్రం రూపొందుతోంది.. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానుంది.

## గడ్డమే అవకాశాలు తెచ్చిపెట్టింది...



బుల్లితెరపై, బిగ్‌స్క్రీన్‌పై నవ్వుల జల్లు కురిపిస్తూనే ఉన్న నటుడు జబర్దస్త్ నవీన్.. గడ్డ నవీన్, నవీన్ ఇటి, జూనియర్ రాఘవేంద్రరావు, ఇలా ఎన్నో పేర్లతో పాపులర్ అయ్యారు. వరుస సినిమాలతో, విభిన్న పాత్రలతో బిజీగా ఉన్నారు. 25 ఇయర్స్ ఇండస్ట్రీ జబర్దస్త్ గడ్డం నవీన్ పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో మాట్లా డారు. ఇది 47వ పుట్టినరోజు.. సినీ ఇండస్ట్రీకి 1995లో ఎంట్రీ ఇచ్చాను. అప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులు చూశాను..ఈ ఏడాది చాలా సంతృప్తికరమైన జర్నీ సాగుతోంది.. మళ్లీ జబర్దస్త్‌లోకి వచ్చే అవకాశం వచ్చింది.. అమెరికా వెళ్లా లనే చిరకాల కోరిక. వెంకట్ దుగ్గిరెడ్డి, దర్గా నాగిరెడ్డి సహకారంతో అమెరికా వెళ్లాను. రామ్‌చరణ్, శంకర్, దిల్‌రాజు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న గేమ్ చేంజర్ చిత్రంలో మంచి అవకాశం దక్కింది.. దీంతోపాటు 10 సినిమాలు పూర్తి అయినవి ఉన్నాయి. వాటిలో విక్టరీ వెంకటేష్ సైంధవ్ సినిమా.. సందీప్ కిషన్ సినిమా చేస్తున్నారు. మా పెద్దబాబుకి డిగ్రీలో గోల్డ్‌మెడల్ సాధించటం ఆనందంగా ఉంది.. అందుకే ఈ ఏడాది పుట్టినరోజుని సంతృప్తికరంగా జరుపుకుంటున్నాను. నన్ను ఎవరికి వచ్చినట్టు వాళ్లు పిలుస్తారు. మొదట్లో నవీన్ అని, జబర్దస్త్ కి వచ్చాక జబర్దస్త్ నవీన్ అని గడ్డం ఉన్నపుడు గడ్డం నవీన్ అని పిలిచేశారు. నాకు జబర్దస్త్ లైఫ్ ఇచ్చింది కాబట్టి జబర్దస్త్ గడ్డం నవీన్ అని పిలిస్తే చాలా హ్యాపీగా ఫీల్ అవుతాను. గడ్డం నాకు డబుల్ ప్లస్ అయ్యింది.పరిస్థితులు బాగాలేనపుడు అనుకోకుండా పెంచాను. కానీ అదే అవకాశాలు తెచ్చిపెట్టింది.. గడ్డం నవీన్ అంటేనే గుర్తుపడుతున్నారు. విదేశాల్లో కూడ మన తెలుగువారు ఆదరిస్తున్నారు. మరిన్ని అవకాశాలు ,నటుడిగా మంచి పేరు రావాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. మా తల్లిదండ్రులు కృష్ణ, సక్కుబాయి.. మాది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశారు. అయినా ఆర్థిక కష్టాలు మా కుటుబాన్ని వెంటాడేవి.. చదువు కుంటూనే మెకానిక్ షాపు, బట్టల షాపు, చిరు వ్యాపారాలు చేశాను. ఒకానొక సమయంలో ఆఫీస్ బాయ్‌గా కూడ పనిచేశాను. ఆక్రమంలో 1995 నుంచి సినీ అవకాశాలు కోసం ప్రయత్నం చేశాను. అపుడే పెళ్లిచేసుకున్నాను. నా భార్య పేరు బాబితా.. ఇద్దరు కొడుకులు పవన్ దినేష్, అక్షయ్ కుమార్, ఫ్యామిలీతో హ్యాపీగా ఉన్నాను. నా తల్లిదండ్రులు నటుడుగా నేను ఎదగాలని కోరుకున్నారు. కానీ వాళ్ల లేరు. అదే నాకు పెద్ద బాధ కలుగుతుంది. తమ్ముడు కిషోర్ చెల్లి రాణి ఉన్నారు. పుట్టింది పెరిగింది సికింద్రాబాద్ బాలంరాయ్‌లోనే..

# 'ఖుషి'తో హిట్ కొట్టబోతున్నాం



తన కొత్త సినిమా ఖుషి ప్రచారంలో భాగంగా నేషనల్ వైడ్ అభిమానులతో క్యూ అండ్ ఏ నిర్వహించారు స్టార్ హీరో విజయ్ దేవరకొండ,, యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ క్యూ అండన ఏ లైవ్ స్ట్రీమ్ అయ్యింది.. ఫ్యాన్స్‌తో ఈ ఇంటరాక్షన్‌లో ఖుషి హైలెట్స్‌తో పాటు పర్సనల్ లైఫ్‌లో తన అభిప్రాయాలు , జీవితాన్ని తాను చూసే పర్సెప్షన్ గురించి వివరించారు. ఈ లైవ్ ఇంటర్వ్యూలో ఖుషి హీరోయిన్ సమంత, డైరెక్టర్ శివ నిర్వాణ, ప్రొడ్యూసర్ రవిశంకర్, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహాబ్ ఖుషి జర్నీ గురించి మాట్లాడారు. ఈసినిమాలో నటించటాన్ని ఎంజాయ్ చేశామని, ఈసిని మాకు సమంత, శివ నిర్వాణ వంటి మంచి టీం దొరికిందన్నారు. వీళ్లంతా ఎవరి పనివాళ్లు కరెక్టుగా చేస్తారన్నారు. ఇందులో ఫస్టహాఫ్‌లో లవర్‌బాయ్‌గా నటించానని, ఆ తర్వాత మ్యారీడ్ బాయ్‌గా కన్పిస్తానని అన్నారు. నేను ఇప్పటి వరకు హజ్బెండ్ క్యారెక్టర్ చేయలేదన్నారు. ఫుల్ ఫన్ అండ్ డ్రామాతో సాగే సినిమా అన్నారు. ఎమోషన్, రొమాన్స్, యాక్షన్ కంటే ఫన్‌ను ఎక్కువగా ఎంజాయ్ చేశానని అన్నారు. టైటిల్ సాంగ్ వినగానే బాగా నచ్చిందని, ఆ పాట ముందు మోషన్ పోస్టర్‌కు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అనుకున్నామని ఇంప్రెసివ్‌గా ఉండ టంతో సామ్, శివ నేను కలిసి హేషమ్‌తో మాట్లాడి దాన్ని ఫుల్‌సాంగ్ చేశామన్నారు. సమంత తెలివైన అమ్మాయి అని, శివ,నేను మూవీ గురించి డిస్కస్ చేసేటపుడు ఆమె మంచి ఐడియాస్ చెప్పేదన ఇఅన్నారు. నాకు మంచి ఫ్యాన్స్ ఉన్నారని, లైగర్ ఫ్లాప్ అయినపుడు నెక్ట్స్ మూవీ హిట్ కొట్టాలి అన్నా... అంటూ అనేవారని అన్నారు. వాళ్ల ముఖాల్లో సంతోషం చూసేందుకు ఖుషితో హిట్ కొట్టబోతున్నామని అన్నారు. డ్రీమ్ క్యారెక్టర్లు అంటూ ప్రత్యేకంగా ఏమీ లేవని, ఇపుడు చేసిన ఖుషి, తర్వాత చేస్తున్న వీడీ12, వీడీ 13 సినిమాలకు సూపర్బ్ స్క్రిప్టులు ఉన్నాయన్నారు. అలాంటి స్క్రిప్టుల్లో నటిస్తానని ఊహించలేదన్నారు

# 'సగిలేటి కథ'



రవి మహాధాస్యం, విషిక లక్ష్మణ్ జంటగా నటిస్తున్న చిత్రం 'సగిలేటి కథ',. రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈచిత్రానికి రాజశేఖర్ సుద్మూన్ దర్శకత్వం వహించారు. హీరో నవదీప్ సి-స్పేస్ సమర్పణలో షేడ్ ఎంటర్‌టైన్‌మెంట్, అశోక్ ఆర్ట్స్ బ్యానర్‌లో దేవీ ప్రసాద్ బలివాడ, అశోక్ మిట్లపల్లి సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ ప్రేక్షకుల నుంచి అశేషమైన ఆదరణ పొందటంతో విడుదలైన సాంగ్స్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. ఈసినిమాలోని అట్టా ఎట్టాగా రెండో లిరికల్ సాంగ్‌ను మ్యూజిక్ డైరెక్టర్ రధన్ డిజిటల్ లాంచ్ చేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# 'ది ఫ్రీలాన్సర్'



ఎక్స్‌ట్రాక్షన్ మిషన్‌లో ఓ వ్యక్తి , యుద్ధచాయలతో ఉన్న సిరియాలో బందీగా ఓ యువతి, మృత్యు లోకం నుంచి ఆమెఎలా తప్పించుకుంది? ఈ ఏడాది అతి పెద్ద ఎక్స్‌ట్రాక్షన్ సిరీస్ ' ది ఫ్రీలాన్సర్' ను విడు దల చేసేందుకు డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సిద్ధమైంది.. ఈసిరీస్ శిరీష్ తొరట్ రచించిన ఎ టికెట్ టు సిరియా పుస్తకం ఆధారంగా బాప్ దులియా దర్శకత్వంలో రూపుదిద్దుకుంది.. ఫ్రైడే స్టోరీ టెల్లర్స్ దీన్ని నిర్మించింది. క్రియేటర్, షో రన్నర్నీ రజ్ పాండే. 2023 సెప్టెంబర్ 1న డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానున్న ' ది ఫ్రీలాన్సర్'లో ప్రముఖ నటుడ మోహిత్ రైనా, పాతతరం నటుడు అనుపమ్‌ఖేర్‌తోపాటు కశ్మీరా పర్దేశి నటించారు..

# కృత్రిమ మేధతో ఐటి పరిష్కారాలు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** చాలా మంది పన్ను చెల్లింపు దారులు ఐటిఆర్ ఫైలింగ్ తర్వాత అనేక కారణాలతో ఆదాయపు పన్ను అధికారుల నుంచి నోటీసులు అందుతుంటాయి. అయితే దీంతో చాలా మంది ఆందోళన చెందుతుంటారు. రిటర్న్లు ఫైల్ చేయడంలో ఏవైనా లోపాలు లేదా తప్పుడు క్లెయిమ్స్ వంటి కారణాలతో సాధారణంగా ఐటి నోటీసులు వస్తుంటాయి.




అయితే ఈ సమస్యకు ఏఐ పరిష్కారం వచ్చే సింది. క్రిప్టో ట్రాన్సేషన్ ప్లాట్‌ఫారమ్ డిస్క్రిప్ట్ నోటీసు మిత్ర అనే ప్రత్యేక మైన సేవను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేకమైన సర్వీసు పన్ను చెల్లింపు దారుల డేటాను పరిశీలించడానికి బలమైన అల్గారిథమ్‌ను ప్రభావితం చేస్తుంది. ఈ ఏఐ ప్లాట్ ఫారమ్ ఆటో మేషన్‌తో మాన్యువల్ నైపుణ్యాన్ని కలపడం ద్వారా, ఐటి విభాగం నుంచి నోటీసు రావడానికి దారితీసే వ్యత్యా సాలున్న ప్రాంతాలను గుర్తించడంలో సహాయ పడుతుంది. అధునాతన ఏఐ టూల్‌కిట్‌ని ఉపయోగించి ఐటిడి నోటీసుల సంభావ్య ట్రిగ్గర్‌లను గుర్తించడం ద్వారా పన్ను చెల్లింపుదారుల భారాన్ని తగ్గించడానికి ప్లాట్‌ఫారమ్ రూపొందించబడింది. పైగా ఇందులో ప్రత్యేకంగా నిపుణులైన చార్టర్డ్ అకౌంటెంట్‌లతో కన్సల్టింగ్ ద్వారా పన్ను చెల్లింపుదారులు తమ సమస్యల పరిష్కారాలు పొందవచ్చు. ఇందుకోసం రూ.2,500 ప్లస్ జిఎస్‌టి రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అంతర్జాతీయ పెట్టుబడులు, రియల్ ఎస్టేట్, పెరుగుతున్న క్రిప్టో లావాదేవీలతో సహా ఆర్థిక రంగంలో పెరుగుతున్న సంక్లిష్టత కారణంగా తరచుగా పన్ను చెల్లింపుదారులకు నోటీసులు అందుతున్నాయి. వీటి నుంచి బయటకు వచ్చే క్రమంలో నోటీసు మిత్రా పన్ను చెల్లింపుదారులకు మార్గదర్శకత్వం వహిస్తుంది. నోటీసును సమర్థవంతంగా పరిష్కరించేందుకు కూడా ప్లాట్‌ఫారమ్ సహాయం చేయనుంది.

# తక్కువ వడ్డీకే తనఖా రుణాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** అత్యవసరంగా డబ్బు అవసరమైనప్పుడు ప్రజలు తమ అవసరాలను తీర్చుకోవడానికి పర్సనల్ లోన్ తీసుకునే అవకాశాన్ని పరిశీలిస్తుంటారు. అయితే వీటిని పొందడానికి మంచి క్రెడిట్ హిస్టరీ తప్పనిసరి. లేనివారు అధిక వడ్డీ రేట్లతో ఈ రుణాలను పొందాల్సి ఉంటుంది. అలాగే ప్రాపర్టీ ఉండే వ్యక్తులు దానిని బ్యాంకులో తనఖా పెట్టి రుణాలను పొందవచ్చు. పైగా ఇందులో పర్సనల్ లోన్ కంటే తక్కువ వడ్డీ రేట్లకు రుణాన్ని తీసు కోవచ్చు. అలాగే బంగారు ఆభరణాలను బ్యాంకుల్లో తనఖా పెట్టి కూడా రుణాన్ని పొందవచ్చు. గోల్డ్ లోన్ పర్సనల్ లోన్ కంటే తక్కువ వడ్డీకి రుణాలను పొందుతారు.



బంగారు ఆభరణాలపై ఉన్న అప్పును యేడాది చివరిలో తీరుస్తే సరిపోతుంది. నెలవారీ వడ్డీ వసూలు చేస్తే చెల్లించాల్సిన మొత్తం తగ్గుతుంది. అంటే 12 నెలల తర్వాత గడువు తేదీలో మీరు మొత్తం కటినట్ల యితే మీరు మరింత చెల్లించాలి. ఆస్తులపై రుణం తీసుకోవడం కొంచెం కష్టం. దీని కోసం లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుంది. డాక్యుమెంట్స్ వెరిఫికేషన్, క్లియర్ టైటిల్స్ వంటి అంశాలను పరిశీలించిన తర్వాత బ్యాంకులు తనఖా రుణాన్ని అందిస్తుంటాయి. అందువల్ల ప్రాపర్టీరుణం పొందడం కంటే ఆభరణాలపై రుణం తీసుకునే ప్రక్రియ చాలా సులభమైనది. కానీ ఆస్తులపైరుణం తీసుకోవడంలోసంక్లిష్టమైన విధానాల కారణంగా, కోరుకున్నసమయంలో బ్యాంకులనుంచి రుణం పొందడంసాధ్యంకాదు. అత్యవసరంగా నిధులు అవసరం ఉండే సమయాల్లో ఎక్కువ కాలం వేచి ఉండడం కుదరదు కాబట్టి ఇది సరైన రుణ ఎంపికకాదని చెప్పుకోవచ్చు. ఇవికాకుండా ప్రైవేట్ వ్యక్తుల నుంచి కూడా రుణాన్ని పొందవచ్చు. అయితే ఇందులో వడ్డీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి గిట్టుబాటు కాదు. ఆర్థికంగా ఇది ఎక్కువభారాన్ని కలిగిస్తుంది. పెద్దమొత్తంలో రుణం పొందాలనుకున్నప్పుడు అంతస్థాయిలో బంగారం ఉండదు, కాబట్టి అలాంటప్పుడు ఆస్తిని ఉంచుకుని మనకు అవసరమైన డబ్బును బ్యాంకుల నుంచి అప్పుగా తీసుకోవచ్చు. అందువల్ల మీకు ఉన్న డబ్బు అవసరం, అత్యవసర పరిస్థితి, రుణ మొత్తం వంటి వివరాలను పరిగణలోకి తీసుకుని రెండింటిలో ఏది అనుకూలంగా ఉంటే దానిని ఎంపిక చేసుకోవడం ఉత్తమం.

# వాణిజ్యం

## రెండు బ్యాంకులకు ఆర్‌బిఐ పెనాల్టీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రెండు బ్యాంకులకు ఝులక్‌ఇచ్చింది. కఠినఆంక్షలు విధించింది. అందువల్ల ఈ బ్యాంకుల్లో అకౌంట్ కలిగిన వారు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవడం ఉత్తమం. లేదంటే తర్వాత ఇబ్బంది పడాల్సి రావొచ్చు. ఆర్‌బిఐ తాజాగా రెండు కోఆపరేటివ్ బ్యాంకులపై కొరడా ఝుళిపించింది. బ్యాంకుల పనితీరు పేలవలంగా ఉండడంతో ఆర్‌బిఐ ఈ మేరకు నిర్ణయం తీసుకుందని చెప్పుకోవచ్చు. అజంతా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు, పూర్వాంచల్ కోఆపరేటివ్ బ్యాంకు అనే రెండు బ్యాంకులపై ఆర్‌బిఐ కఠిన ఆంక్షలు తీసుకువచ్చింది. ఈ ఆంక్షలు వచ్చే ఆరు నెలల కాలం వరకు




అమల్లో ఉంటాయని తెలిపింది. ఆంక్షల నేపథ్యంలో బ్యాంకులు వాటి పనులు అవి పూర్తి స్వేచ్ఛతో చేసుకునే అవకాశం ఉండదు. ముఖ్యమైన పనులకు కచ్చితంగా ఆర్‌బిఐ నుంచి అనుమతి తీసుకురావాల్సి ఉందే. బ్యాంకులుకస్టమర్లకు సంబంధించిన ఏ రుణాలను కానీ, అడ్వాన్స్‌లను కానీ రెన్యూవల్ చేయకూడదు. అలాగే కొత్తగా రుణాలు జారీచేయకూడదు. ఇంకా కొత్తగా కస్టమర్ల నుంచి డిపాజిట్లు స్వీకరించవద్దు. అలాగే కస్టమర్లకు ఎలాంటి పేమెంట్లు చేయకూడదు. అంతేకాకుండా బ్యాంకులు వాటి ప్రాపర్టీలను విక్రయించడం లేదా ట్రాన్స్ ఫర్ చేయడం వంటివి కూడా చేయకూడదని ఆర్‌బిఐ ఆదేశాలు జారీచేసింది. ఇలాంటి ఏ పనులు చేయాలన్నా కూడా బ్యాంకులు ఆర్‌బిఐ నుంచి ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ రెండు బ్యాంకులు కూడా ఆర్‌బిఐ ఆదేశాలను తమ తమ వెబ్‌సైట్లలో బ్యాంకు బ్రాంచుల్లో ప్రజలకు కనిపించేలా ఉంచాలని ఆర్‌బిఐ పేర్కొంటోంది. బ్యాంకుల ప్రస్తుత ఆర్థిక స్థితిగతులను గమనిస్తే, లిక్విడిటీ స్థితిని పరిగణనలోకి తీసుకుంటే, అన్ని సేవింగ్స్ బ్యాంకు లేదా కరెంట్ ఖాతాలు లేదా డిపాజిటర్ ఏదైనా ఇతర ఖాతాలోని మొత్తం బ్యాలెన్స్ నుంచి ఎటువంటి మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవడానికి అనుమతి ఉండదని, అయితే డిపాజిట్లకు సంబంధించిన రుణాలను సెటప్ చేయడానికి అనుమతి ఉంటుందని ఆర్‌బిఐ తెలిపింది.

# ఐపిఓకు ఆర్ఆర్ కాబెల్

**ముంబై, ఆగస్టు 31:** తాజాగా కేబుల్స్ తయారీ సంస్థ ఆర్ఆర్ కాబెల్ లిమిటెడ్ తన ఐపిఓను లాంచ్‌చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఐపిఓ ద్వారా మార్కెట్లనుంచి నిధులను సేకరించడానికి సెబి నుంచి ఆమోదాన్ని పొందింది. ఈ కంపెనీ టిపిజి కేపిటల్ మద్దతుతో ముంబై ప్రధాఇన కార్యాలయంగా పనిచేస్తోంది. తాజాగా పబ్లిక్ ఆఫరింగ్ కోసం మే నెలలో ముసాయిదా పత్రాలను దాఖలు చేయగా ఆమోదాన్ని పొందింది. కంపెనీ డిఆర్‌హెచ్‌పి ప్రకారం ఐపిఓ ద్వారా రూ.225 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించాలని చూస్తోంది. అయితే ఇందులో తాజా ఇష్యూతో పాటు ప్రమోటర్ల ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంటుందనివెల్లడైంది. ముసాయిదా పత్రాల ప్రకారం, మహేంద్ర కుమార్ రామేశ్వర్‌లాల్ కబ్రా, హేమంత్ మహేంద్రకుమార్ కబ్రా, సుమీత్ మహేంద్రకుమార్ కబ్రా, కాబెల్ బిల్డ్‌కాన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, రామ్ రత్న వైర్స్ లిమిటెడ్‌లు ఒఎఫ్ఎస్‌లో వాటాలను విక్రయిస్తున్నాయి. ఇదే సమయంలో ఆర్ఆర్ కాబెల్‌లో 21శాతం వాటాను కలిగిఉన్న అమెరికా ఆధారిత ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టిపిజి కేపిటల్, ఒఎఫ్ఎస్‌లలో భాగంగా కంపెనీలో తనవాటాలను పాక్షికంగా విక్రయించాలని చూస్తోంది. ఆర్ఆర్ కాబెల్ తాజా ఇష్యూల ద్వారా వచ్చిన రూ.170 కోట్ల నికర ఆదాయాన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి పొందిన రుణాలచెల్లింపులకు ఉపయోగించాలని ప్రతిపాదించింది.




# డెబిట్ కార్డులతో ఎన్నో ఉపయోగాలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** టెక్నాలజీ పెరిగినా కొద్దీ బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా నగదు డిపాజిట్, ఉపసంహరణ విషయంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. నగదు ఉపసంహరణకు సంబంధించి ఎటిఎంల వినియోగం గణనీయంగా పెరిగింది. బ్యాంకులు కూడా నగదు ఉపసంహారణకు ఉపయోగపడేలా డెబిట్ కార్డులను కస్టమర్లకు అందించాయి. ఈ కార్డుల ద్వారా కస్టమర్లు కొనుగోళ్లు చేయడా నికి, బిల్లులు చెల్లించడానికి, వివిధ రకాల లావాదేవీలను నిర్వహించడానికి వారి బ్యాంకు ఖాతాల నుంచి నేరుగా నిధులను యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది. వ్యక్తులు తమ ఆర్థిక వ్యవహారాలను నిర్వహించడానికి, విస్తృత ఆర్థికవ్యవస్థలో వివిధ రకాల లావాదేవీలలో పాల్గొనడానికి వారు సురక్షితమైన, అనుకూలమైన, సమర్థవంతమైన మార్గాన్ని అందుకున్నట్లు అవుతుంది. డెబిట్ కార్డులు అందించే నిర్దిష్ట ప్రయోజనాలు బ్యాంకులతోపాటు మనం వాడుతున్న కార్డు రకాన్ని బట్టి మారవచ్చని గమనించడం ముఖ్యం. మీ డెబిట్ కార్డుతో వచ్చే అదనపు ప్రయోజనాల గురించి ఖాతా ఉన్న బ్యాంకును సంప్రదించడం ద్వారా మరిన్ని విషయాలు తెలుసుకోవచ్చు. డెబిట్ కార్డుని ఉపయోగించినప్పుడు లింక్ చేసిన బ్యాంకు ఖాతా నుంచి ఖర్చు చేసిన మొత్తం వెంటనే తీసివేస్తారు. వినియోగదారులు నిర్దిష్ట క్రెడిట్ పరిమితి వరకు డబ్బు తీసుకునేలా అనుమతించే క్రెడిట్ కార్డుల మాదిరిగా కాకుండా డెబిట్ కార్డులు మీ ఖాతాలో ఇప్పటికే ఉన్న నిధులను మాత్రమే ఖర్చు చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తారు. లావాదేవీల కోసం కస్టమర్‌లు తమ డెబిట్ కార్డులను ఉపయోగించమని ప్రోత్స హించడానికి బ్యాంకులు తరచుగా రివార్డు ప్రోగ్రామ్‌లు, క్యాష్‌బ్యాక్ ప్రోత్సాహకాలు, ఇతర ప్రయోజనాలను అందిస్తాయి.

# నేటి నుంచే అమల్లోకి కొత్త నిబంధనలు!

**ముంబై, ఆగస్టు 31:** కొత్త నెల ప్రారంభం కాగానే కొత్త రూల్స్ అమల్లోకి వస్తుంటాయి. వీటిలో డబ్బుకు సంబంధించిన అంశాలే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ప్రజలు తప్పనిసరిగా ఈ నియమ నిబంధనలు తెలుసుకోవాలి. లేకపోతే చిక్కుల్లోపడే అవకాశం ఉంటుంది. రూ.2వేల కరెన్సీ నోట్లు, రేషన్‌కార్డు, ఎల్ఐసిపాలసీ, సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ ఇలా అనేక అంశాలకు సంబంధించి కొత్త రూల్స్, మార్పులు ఉండబోతున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.2వేల కరెన్సీనోట్ల సర్క్యులేషన్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. ఈ కరెన్సీ నోట్లను బ్యాంకులో మార్చుకోవడానికి సెప్టెంబరు 30లోగా తమ కరెన్సీ నోట్లను మార్చుకొనే అవకాశం కూడా ఇచ్చింది. రేషన్‌కార్డు ఉన్న వారు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో లింక్ చేయాలి. రేషన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయడానికి గతంలో జూన్ 30 వరకే గడువు ఉండేది. కానీ కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరు 30వరకు గడువు పొడిగించింది. అంత్యోదయ అన్న యోజన, ప్రాధాన్యత గృహ పథకాల ప్రయోజనాలు పొందాలంటే రేషన్‌కార్డు ఉన్నవారు తప్పనిసరిగా తమ ఆధార్ నంబర్‌ను లింక్ చేయాలి. ఎల్ఐసి కొన్ని రోజుల క్రితం ఎల్ఐసి ధన్‌వృద్ధి పేరుతో సింగిల్ ప్రీమియం పాలసీని ప్రారంభించింది. ఈ పాలసీలో ఒక్కసారి ప్రీమియం చెల్లిస్తే 10రెట్లు లాభవస్తుంది. ఈ ఎల్ఐసిపాలసీ తీసుకోవడానికి సెప్టెం బరు 30వరకే అవకాశం ఉంటుంది. సుకన్య సమృద్ధి యోజన పథకంలో డబ్బులు దాచు కుంటున్నవారు తమ ఆధాం కార్డు, పాన్‌కార్డు వివరాలను సమర్పించాలి. గతంలో సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ప్రారంభించనప్పుడు ఈవివరాలు ఇచ్చిన వారు మళ్లీ ఆధార్,పాన్ సబ్మిట్‌చేయాల్సిన అవసరంలేదు. సుకన్య సమృద్ధి యోజన మాత్రమే కాదు ఇతర చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఉన్న వారంతా 2023 సెప్టెంబరు30లోగా తమ ఆధార్ నంబర్ సబ్మిట్ చేయాలి. రూ.లక్షకు మించి డబ్బులు జమ చేస్తే పాన్ నంబర్ సబ్మిట్ చేయాలి. ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ధరలు ప్రతీ నెలా ఒకటో తేదీన మారే అవకాశం ఉంటుంది. ఆదాయపు పన్ను చెల్లించేవారు రెండో అడ్వాన్స్ టాక్స్ ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లించ



డానికి సెప్టెంబరు 15 చివరి తేదీ. ఎక్కువ ఆదాయం ఉన్నవారు ముందుగానే ప్రభుత్వానికి టాక్స్ చెల్లిస్తుంటారు. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ సెప్టెంబరు 15లోగా చెల్లించాలి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉన్న కార్మికులకు కూడా ఆధార్ కార్డు కీలకం కానుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కార్మికులు పొందాలంటే ఆధార్ లింక్ తప్పనిసరి. సెప్టెంబరు 1 నుంచి ఆధార్ ఆధారిత చెల్లింపుల ద్వారానే పేమెంట్స్ వస్తాయి.

## తొలిమ్యాచ్‌లోనే కెప్టెన్సీ దూకుడు చూపిన మిచెల్‌మార్ష్

**డర్బన్:** ఆస్ట్రేలియా కెప్టెన్‌గా మిచెల్‌మార్ష్ తొలిమ్యాచ్‌లోనే అద్భుత ప్రదర్శనచేసాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న ఆసీస్‌జట్టు మూడు టి20లు ఐదు వన్డేలు ఆడుతుంది. టి20లకు కెప్టెన్‌గా స్టార్ ఆల్‌రౌండర్‌మిచెల్‌మార్ష్‌ను ఆసీస్‌మేనేజ్‌మెంట్ ఎంపికచేసింది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ జరగనునండటంతో కొత్తకెప్టెన్‌కోసం అన్వేషిస్తున్న ఆసీస్ దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కోసం మార్ష్‌కు కెప్టెన్సీ కట్టబెట్టింది. తొలి టి20లో మార్ష్ సారథ్యంలోని ఆసీస్‌జట్టు అదరగొట్టేప్రదర్శనచేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన పర్యాటక



జట్టు 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి ఏకంగా 226 పరుగులుచేసింది. తొలి ఓవర్‌లో మూడో బంతికే ట్రావిస్‌హెడ్ ఔట్ అయినా ఆసీస్ దూకుడు చూపించింది. మూడోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన మిచెల్ 49 బంతుల్లో 92 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఫినిషర్ టిమ్ డేవిడ్ 28 బంతుల్లోనే 64 పరుగులు బాదేసాడు. మాథ్యూషార్ట్ 11 బంతుల్లో 20, ఆరోన్ హార్డీ 14 బంతుల్లో 23 పరుగులుచేయడంతో ఆసీస్ భారీస్కోరు సాధించింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 15.3 ఓవర్లలో 115 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్ రీజా హెండ్రిక్స్ 43 బంతుల్లో 56 పరుగులతో అర్ధసెంచరీచేస్తే డస్సెన్ 11 బంతుల్లో 21, మాక్రోజాన్సెన్ 14 బంతుల్లో 20 పరుగులుచేసి వీరు మాత్రమే రెండంకెల స్కోరు దాటారు. కెరీర్‌లో తొలి అంతర్జాతీయ టి20 మ్యాచ్ ఆడుతున్న భారత సంతతి స్పిన్నర్ తన్వీర్ సంగా నాలుగు వికెట్లు తీసాడు. స్టొయినిస్ మూడు వికెట్లు, జాన్సన్ రెండు వికెట్లుతీసారు. 11 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై ఆసీస్ గెలిచింది. బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్క్రాచర్స్ కెప్టెన్‌గా ఉన్న మార్ష్ తన ఆటను మెరుగుపరుచుకోడంకోసం కెప్టెన్సీ వదిలేసాడు. 12 నెలలక్రితమే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కెప్టెన్సీని మార్స్‌కు అప్పగించేందుకు క్రికెట్‌ఆస్ట్రేలియా బోర్డు నిర్ణయించింది. అయితే మిచెల్ సుముఖత వ్యక్తంచేయలేదు. కానీ దక్షిణాఫ్రికా సిరీస్‌కు మాత్రం కెప్టెన్సీకి ముందుకువచ్చాడు.




## దాయాదుల పోరుకు 'వరుణుడు' బ్రేక్!

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌లో భారత్ ప్యాక్ జట్లమధ్య మ్యాచ్ జరుగుతుందా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి.సెప్టెంబరు 2న శ్రీలంకలోని క్యాండీ మైదానం వేదికగా భారత్ పాకిస్థాన్ జట్లమధ్య మ్యాచ్ ఉంది. అయితే ఆరోజు వర్షం కురిసే అవకాశం ఎక్కువ ఉందని వాతావరణశాఖ నివేదిక ఇచ్చింది. 90శాతం వర్షం పడే సూచనలున్నట్లు ప్రకటించింది. షెడ్యూలుప్రకారం మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావాలి. అయితే ఉదయంనుంచి సాయంత్రం వరకూ వర్షం కురిసే అవకాశం ఉందని అక్కడి వాతావరణశాఖ హెచ్చరించింది. అలాగే సెప్టెంబరు 4న భారత్‌నేపాల్ జట్ల మ్యాచ్‌కుసైతం వర్షం పడే అవకాశాలున్నాయి. ఇప్పటికే భారత్ పాక్ మ్యాచ్ టికెట్లు అమ్ముడుపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ఫ్యాన్స్ భారీస్థాయిలో టికెట్లు కొనుగోలుచేసారు. క్యాండీలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు ఆందోళన మరింతపెంచుతున్నాయి. బంగ్లా, శ్రీలంక జట్లమ్యాచ్‌కుసైతం వర్షం అంతరాయం కలిగిస్తోంది. అయినప్పటికీ కూడా టీమిండియా కొలంబోకు చేరి ప్రాక్టీస్ ముమ్మరంచేసింది. క్యాండీలో వాతావరణంపై వార్తలు విన్న ఫ్యాన్స్ 'వరుణ్‌బ్రో' ఈ ఒక్కరోజు డిస్టర్బ్ చేయబోకుప్లీజ్..' అంటూ సోషల్‌మీడియా పోస్టులు వెల్లువెత్తిస్తున్నారు. కాగా ఆసియాకప్‌కు భారత్ జట్టులో కెప్టెన్ రోహిత్‌శర్మ,వైస్‌కెప్టెన్ హార్దిక్ పాండ్య, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్,సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, రవీంద్రజడేజా, ఇషాన్‌కిషన్, జస్‌ప్రీత్‌బుమ్రా, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్‌సిరాజ్,మహ్మద్‌షమీ, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, ప్రసిద్ కృష్ణ, రిజర్వు ఆటగాడిగా సంజూశాంసన్‌లు ఎంపికయిన సంగతి తెలిసిందే.

## అంతర్జాతీయ టి20లో ట్రాన్స్‌జెండర్‌క్రికెటర్!




**సిడ్నీ:** అంతర్జాతీయ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్ రంగప్రవేశానికి అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసిసి ఒకే చెప్పింది. ఆస్ట్రేలియాలో జన్మించిన డేనియల్ మెక్‌గాహె అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఆడుతున్న తొలిట్రాన్స్ జెండర్‌గా చరిత్రసృష్టించనున్నది. మెక్‌గాహె అంతర్జాతీయ మహిళల టి20 మ్యాచ్ ఆడేందుకు ఐసిసి నిర్దేశించిన అన్ని అర్హత ప్రమాణాలను క్లియర్‌చేసుకుంది. 2024 మహిళల టి20 వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్‌పోటీలకోసం ఎంపికచేసిన కెనడా జట్టులో మెక్‌గాహె ఎంపికయింది. మూడేళ్లక్రితం ఆస్ట్రేలియానుంచి కెనడాకు వలసవెళ్లిన మెక్‌గాహె అదే ఏడాది లింగమార్పిడిచేయించుకునిమహిళగా మారి త్వరలో అదే దేశానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. ఐసిసి నుంచి క్లియరెన్స్ లభించాక మెక్‌గాహె స్పందిస్తూ ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకిప్రాతినిధ్యం వహించనున్న మొట్టమొదటి వ్యక్తిని అయినందుకు గర్వంగా ఉందని తెలిపింది. పురుషుడినుంచి మహిళగా మారి అంతర్జాతీయ క్రికెట్ ఆడాలంటే అనేక మెడికల్ టెస్టులు క్లియర్‌చేయాలి. అలాగే లిఃతపూర్వక హామీలు కూడా ఇవ్వాల్సి ఉంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14